# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

శనివారం 7, అక్టోబర్ 2023 | 16 పేజీలు


## విద్యార్థులకు అల్పాహారం అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ

- మొగ్దుంపూర్ జడ్పీహెచ్ఎస్‌లో సీఎం బ్రేక్ ఫాస్ట్ పథకం ప్రారంభించిన మంత్రి



2లో...

# గూడు గోడు తీరేనా




2 లో..

**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :** కొట్లాడి తెచ్చుకున్న బంగారు తెలంగాణలో ఎప్పటికైనా ప్రభుత్వం సొంత ఇల్లు మంజూరు చేయకపోతుందా మా కల నిజం కాకపోతుందా అని దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న నిరుపేద ప్రజల కళ్ళల్లో నిరాశే ఎదురైంది. గత నెలలో సొంత ఇంటి స్థలం ఉన్నవారికి మూడు విడతల వారీగా రూ.3లక్షల ఆర్థిక సహాయం చేస్తుందన్న ప్రకటనతో అప్పులు చేసుకుని, పనులు మానేసుకుని మీ సేవా కేంద్రాలు, ఇంటర్నెట్ సెంటర్‌ల వద్ద పొద్దంతా లైన్‌లో నిలవడి దరఖాస్తులు చేసుకున్నా అభ్యర్థులకు కేసిఆర్ ప్రభుత్వంలో పేదలకు ఖచ్చితంగా గృహాలు వస్తాయన్న ఆశతో ఎదురుచూసిన వారికి ఫలితం లేదు.

- పేదోడికి అందని ద్రాక్షలా ప్రభుత్వ పథకాలు
- ప్రభుత్వ పథకాలకు లబ్ధిదారుల ఎంపికలో లోపించిన పారదర్శకత
- రాజకీయ క్రీడలో బలవుతున్న పేదోడు
- గృహలక్ష్మి పథకం లబ్ధిదారుల ఎంపికపై సర్వత్రా విమర్శలు

# వైద్య రంగానికి పెద్దపీట




- కోరుట్ల ప్రభుత్వ ఆసుపత్రిలో సిటీ స్కాన్ ఏర్పాటు కృషి
- డయాలసిస్ సెంటర్‌లో మరో 3 బెడ్లు ఏర్పాటు
- మరో రూ. 2కోట్ల 50లక్షల నిధుల మంజూరు
- రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీష్‌రావు

2 లో..

**కోరుట్ల, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైనప్పటీ నుండి కేసీఆర్ ప్రభుత్వం వైద్య రంగానికి పెద్దపీట వేసింది. నేను రాను బిడ్డ సర్కార్ దవాఖాన నుండి పోదాం పద సర్కార్ దవాఖానకు అనే విధంగా వైద్యం చేసుకునే స్థాయికి కేసీఆర్ తీసుకువచ్చారని వైద్య, ఆరోగ్య, ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు అన్నారు.

# మల్కపేట రిజర్వాయర్ ప్రారంభానికి సిద్ధం చేయాలి

జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి



2లో...

**కోనరావుపేట,ప్రభాతవార్త:** కాళేశ్వరం ప్రాజెక్ట్ ప్యాకేజీ-9లో భాగంగా నిర్మిస్తున్న మల్కపేట రిజర్వాయర్‌ను ప్రారంభానికి సర్వం సిద్ధం చేయాలని రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అధికారులను ఆదేశించారు. శుక్రవారం కోనరావుపేట మండలం మల్కపేట గ్రామంలో ఈ నెల 9న సీఎం కేసీఆర్ చేతులమీదుగా ప్రారంభించనున్న నేపథ్యంలో ఆయన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్‌తో కలిసి క్షేత్రస్థాయిలో సందర్శించారు.

# జిల్లాలో 549 ప్రభుత్వ పాఠశాలల్లో సీఎం అల్పాహార పథకం ప్రారంభం

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** జిల్లాలో ఉన్న 549 ప్రభుత్వ పాఠశాలలో ముఖ్యమంత్రి అల్పాహార పథకాన్ని ప్రారంభిస్తున్నామని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.



2 లో..

# వైద్య రంగానికి పెద్దపీట

మొదటి పేజీ తురువాయి..

ముందుగా హరీష్‌రావు హెలికాప్టర్‌లో రాగా ఆయనకు ఎమె ్మల్యే విద్యాసాగర్‌రావు, నాయకులు సంజయ్‌కుమార్‌లు ఘన స్వాగతం పలికారు. పట్టణంలో రూ. 16కోట్ల 80లక్షలతో నూతనంగా నిర్మించిన వంద పడకల ఆస ్పత్రిని, కోరుట్ల పట్టణంలో జర్నలిస్టుల కోసం ఏర్పాటు చేసిన కాలనీని మంత్రి హరీష్‌రావు శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రజల ఆరోగ్యమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. కోరుట్లలో వంద పడకల ఆస ్పత్రిని ప్రారంభించుకున్నామని, త్వరలోనే మెట్‌పల్లిలో సైతం వంద పడకల ఆస ్పత్రిని ప్రారంభిస్తామన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలో మెడికల్ కళాశాల, పట్టణాల్లో బస్తీ దవాఖాన, పల్లెలో పల్లె దవాఖానలు ఏర్పాటు చేసిన ప్రజలకు ఎక్కడికక్కడ నాణ్యమైన వైద్య సేవలందిస్తూ ఆర్థిక బారం తగ్గిస్తున్నామన్నారు. కోరుట్లలోని ప్రభుత్వ ఆస ్పత్రిలో ఇప్పటికే డయాలసిస్ సెంటర్‌ను ప్రారంభించుకున్నామని, అందులో 5బెడ్లలో





రోగులకు చికిత్సనందించడం జరుగుతుందని, ఎమె ్మల్యే కోరిక మేరకు ఈ సెంటర్‌లోనే మరో 3బెడ్లు మంజూరి చేస్తామని, మొత్తం 8మందికి ఒకేసారి డయాలసిస్ చేయించే అవకాశం ఉంటుందన్నారు. బీఆర్ఎస్ కోరుట్ల అభ్యర్థి డాక్టర్ సంజయ్‌కుమార్ ప్రభుత్వ ఆస్పత్రిల సిటీ సా ్కన్ ఏర్పాటు చేయాలని కోరగా, ప్రభుత్వ ఆస ్పత్రిలో సిటీ స్కాన్ మంజూరీ చేయిస్తానన్నారు. ప్రభుత్వ ఆస ్పత్రిలో మరోక అంతస్తు, పలు రకాల వసతులు కల్పించడానికై మరో రూ. 2కోట్ల 50లక్షలు మంజూరీ చేస్తానన్నారు. జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందని, రాష్ట్రంలో పనిచేస్తున్న అర్హులైన జర్నలిస్టులందరికీ ఇండ్లు అందిస్తామన్నారు. అనంతరం ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో మంత్రి హరీష్‌రావు, ఎమె ్మల్యే విద్యాసాగర్‌రావులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ యాస్మిన్ బాషా, ఎస్పీ ఏ.భాస్కర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దివాకర, జడ్పీ చైర్మెన్ దావ వసంత సురేష్, ఎమె ్మల్యే విద్యాసాగర్‌రావు, బీఆర్ఎస్ కోరుట్ల నియోజకవర్గ అభ్యర్థి సంజయ్‌కుమార్, మున్సిపల్ చైర్మెన్ అన్నం లావణ్యఅనీల్, జడ్పీటీసీ దారిశెట్టి లావణ్యరాజేష్, ఎంపీపీ తోట నారాయణ, రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షుడు చీటి వెంకట్రావ్‌లతో పాటూ పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు అల్పాహారం అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ

మొదటి పేజీ తురువాయి..



**కరీంనగర్ ప్రభాతవార్త** ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలనే లక్ష్యంతో దేశంలోనే తొలిసారిగా ప్రభుత్వ పాఠశాలల్లో 1వ తరగతి నుండి 10వ తరగతి వరకు చదివే విద్యార్థులకు సీఎం బ్రేక్ ఫాస్ట్ పథకం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిందని రాష్ట్ర బీసీ సంక్షేమ, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. శుక్రవారం కరీంనగర్ జిల్లా రూరల్ మండలంలోని మొగ్దూంపూర్ గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ ప్రభుత్వ పాఠశాలలో జిల్లా కలెక్టర్, జిల్లా పరిషత్ చైర్పర్సన్‌లతో కలిసి సీఎం బ్రేక్ ఫాస్ట్ పథకాన్ని మంత్రి గంగుల ప్రారంభించారు. కార్యక్రమంలో మొదటగా పిల్లలతో ముచ్చటించిన మంత్రి అనంతరం వారికి ఇడ్లి, వడ, ఉప్మా, బోండా, రెండు రకాల చట్నీలను అందించి వారితో సహపంక్తి అల్పాహారాన్ని స్వీకరించారు. పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమాన్ని ఉద్దేశించి మంత్రి మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యనందించడానికి ఇంగ్లీష్ మీడియం ప్రవేశపెట్టడం జరిగిందని, అదేవిధంగా దేశంలో ఎక్కడా లేనివిధంగా 1 నుంచి 10వ తరగతి విద్యార్థులకు ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం సన్న బియ్యంతో భోజనాన్ని అందించడం జరుగుతుందని తెలిపారు. కేవలం చదువు మాత్రమే కాకుండా పిల్లలు శారీరకంగా ఆరోగ్యంగా ఉండేలా క్రీడా ప్రాంగణాలను ఏర్పాటు చేసి, వారికి స్పోర్ట్స్ కిట్‌లను కూడా అందజేస్తున్నామని తెలిపారు. గతంలో బురదమయంగా ఉండే గ్రామంలో పక్కారోడ్లను వేయడం జరిగిందని, అదేవిధంగా గ్రామానికి పల్లెదవఖానాను మంజూరు చేయనున్నట్లు మంత్రి పేర్కొన్నారు. అనంతరం కార్యక్రమానికి హాజరైన మహిళలకు సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు తెలియజేసి, 798 మహిళలకు బతుకమ్మ చీరలను, యువతకు కేసీఆర్ స్పోర్ట్స్ కిట్‌లను అందజేశారు. మొగ్దూంపూర్ గ్రామం నుండి కానిస్టేబుల్‌గా ఎంపికైనా 9 మందిని మంత్రి శాలువాతో సత్కరించి వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.గోపి, జిల్లా పరిషత్ చైర్మన్ కనుమల్ల విజయ, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, కరీంనగర్ ఆర్డీఓ కే.మహేశ్వర్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పొన్నం అనిల్ కుమార్, జిల్లా విద్యాధికారి జనార్ధన్ రావు, ఎంపీపీ తిప్పర్తి లక్ష్మయ్య, వైస్ ఎంపిపి వేల్పుల నారాయణ, ప్యాక్స్ చైర్మన్ శ్యాంసుందర్ రెడ్డి, తహసల్దార్ నవీన్, ఎంపీడీఓ దివ్యదర్శన్, ఎంపీటీసీ పుష్ప, సర్పంచ్ జక్కని నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# మల్కపేట రిజర్వాయర్ ప్రారంభానికి సిద్ధం చేయాలి

మొదటి పేజీ తురువాయి..

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో భాగంగా నిర్మిస్తున్న ప్యాకేజీ-9 పూర్తి స్థాయిలో పనులు పూర్తిచేసుకుందన్నారు. ఇదివరకే ట్రయల్ రన్‌లో భాగంగా రెండు పంపులు సక్సెస్ అయ్యాయని అన్నారు. ఈ రిజర్వాయర్ నిర్మాణంతో 60 వేల కొత్త ఆయకట్టుకు సాగునీరు అందడంతో పాటు 26,150 ఎకరా4ల ఆయకట్టుకు స్థిరీకరణ కానుందని, వేములవాడ-సిరిసిల్ల నియోజకవర్గాలలోని రైతాంగం ఎదుర్కొంటున్న సాగునీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందన్నారు. హెలిప్యాడ్ సిద్ధం చేయాలనీ, కంట్రోల్ రూం, పైలాన్‌ను ప్రారంభానికి సిద్ధంగా ఉంచాలన్నారు. ప్రాజెక్ట్ వరకు రోడ్డు నిర్మాణానికి పనులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఆయన వెంట ఎంపీపీ చంద్రయ్యగౌడ్, ఈఈ శ్రీనివాస్‌రెడ్డి, వేములవాడ ఆర్డీవో మధుసూధన్, ఏఎస్పీ చంద్రయ్య, వేములవాడ డీఎస్పీ నాగేంద్రచారీ,డీఈలు, ఆయాశాఖల అధికారులు ఉన్నారు.



# పత్తి రైతులకు ఎటువంటి నష్టంవాటిల్లకుండా పటిష్టచర్యలు తీసుకోవాలి

- జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.గోపి



కరీంనగర్ ప్రభాతవార్త: జిల్లాలో పత్తిని సాగుచేసే రైతులకు ఎటువంటి నష్టం వాటిల్లకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.గోపి అధికారులకు సూచించారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లాస్థాయి కాటన్ ప్రోక్యూర్ మెంట్‌పై జిన్నింగ్ మిల్లర్లు, మార్కెట్ కమిటీ సెక్రటరీలు, ట్రాన్స్ కో శాఖ అధికారులు, డీఏఓలు, లీగల్ మెట్రాలజి అధికారులతో జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.గోపి సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. కాటన్ కొనుగోలు వలన రైతులకు ఏటువంటి నష్టం వాటిల్లకుండా మార్కెటింగ్ సిబ్బంది తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పత్తిని పండించే రైతులు ఆదార్ అథెంటికేషన్, ఆదార్ బ్యాంకు లింకేజీ చేసుకునేలా చూడాలని అన్నారు. చిన్నరైతులకు ఎటువంటి నష్టం వాటిల్లకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. రైతులు వారికి కేటాయించిన మిల్లులకే పత్తిని పంపించాలని, ఎవైన సమస్యలు ఎదురైతే వెంటనే పరిష్కరించడానికి అధికారులు సిద్ధంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లక్ష్మి కిరణ్, మార్కెటింగ్ అధికారి పద్మావతి, వ్యవసాయ అధికారి శ్రీధర్, జిన్నింగ్ మిల్లర్లు, మార్కెట్ కమిటీ సెక్రటరీలు, ట్రాన్స్ కో శాఖ అధికారులు, లీగల్ మెట్రాలజి అధికారులు, మిల్లర్ల అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.



# జిల్లాలో 549 ప్రభుత్వ పాఠశాలల్లో ముఖ్యమంత్రి అల్పాహార పథకం ప్రారంభం

మొదటి పేజీ తురువాయి..

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** జిల్లాలో ఉన్న 549 ప్రభుత్వ పాఠశాలలో ముఖ్యమంత్రి అల్పాహార పథకాన్ని ప్రారంభిస్తున్నామని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. శుక్రవారం పెద్దపల్లి పట్టణంలోని అమర్‌నగర్‌లోని ప్రభుత్వ అప్పర్ ప్రైమరీ పాఠశాలలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డితో కలిసి ముఖ్యమంత్రి అల్పాహార పథకాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అప్పర్ ప్రైమరీ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు స్వయంగా జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే టిఫిన్ వడ్డించి, వారితో కలిసి టిఫిన్ చేశారు. టిఫిన్ నాణ్యత, రుచిపై కలెక్టర్ విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి అల్పాహార పథకాన్ని ప్రారంభించడం సంతోషంగా ఉందని అన్నారు. ముఖ్యమంత్రి అల్పాహార పథకాన్ని జిల్లాలో ఉన్న 549 ప్రభుత్వ పాఠశాలల్లో ప్రారంభిస్తున్నామని తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన అల్పాహారం అందించేందుకు ప్రభుత్వం మెనూ రూపొందించిందని, దాని ప్రకారం నాణ్యతతో విద్యార్థులకు అల్పాహారం అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ మమతా రెడ్డి, జిల్లా విద్యా శాఖ అధికారి డి.మాధవి, అకాడమిక్ కో ఆర్డినేటర్ పిఎం షేక్, ప్రధానోపాధ్యాయులు, టీచర్లు, సంబంధిత అధికారులు, తదితరులున్నారు.

# గూడు గోడు తీరేనా

మొదటి పేజీ తురువాయి..

అయితే ఈ ప్రక్రియ జిల్లా కలెక్టర్ పర్యవేక్షణలో సంబంధిత మండల అధికారులు క్షుణ్ణంగా సర్వే చేసి నిరుపేదలను గుర్తించి వారి నుండి సేకరించిన పూర్తి ఆధారాలను జిల్లా కలెక్టర్‌కు అందించాల్సి ఉంటుంది. అయితే కొందరు రాజకీయ నాయకులు స్వంత పార్టీ కార్యకర్తలకే మంజూరు గుర్తించారు. ఇందులో అన్ని కులను పరిగణలోకి తీసుకుని వారిలో వ్యవసాయ భూమి, ఇప్పటి వరకు ప్రభుత్వ పథకాలు పొందని వారు, ఇల్లు లేని వారికి మంజూరు చేయాల్సింది. కానీ నిరుపేదలకు మంజూరు చేయకుండా బీఆర్ఎస్ పార్టీ వాళ్ళకే మంజూరు చేపించారని గ్రామాల్లో విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఏటూరునాగారం మండలంలో రామన్నగూడెం గ్రామంలో పూర్వం నుండి నిరుపేదలుగా ఉండిపోయిన వారు చాలా మంది ఉన్నారు. గ్రామంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఓసీ, మైనార్టీ కులాల వారిలో ఇప్పటికే ఇల్లు లేని వారు ఉన్నారు. మరి వీరి సంగతి ఏమిటి వారికి ఎందుకు ఇల్లు మంజూరు చెయ్యలేదు. ఇప్పుడు పెట్టిన లిస్టులో ఎవరు పేద వాళ్ళు, ఎవరు ధనికులు అనేది స్పష్టంగా కనిపిస్తుంది.

# ప్రమాదంలో గాయపడ్డ తన పిఆర్ఓను పరామర్శించిన మంత్రి గంగుల

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** కరీంనగర్ ప్రజల్ని తన సొంత కుటుంబ సభ్యుల్లా చూసుకునే మంత్రి గంగుల కమలాకర్ మరోసారి తన ప్రేమ గుణాన్ని చాటుకున్నారు. కరీంనగర్‌లో తన వ్యక్తిగత కార్యాలయ ప్రజా సంబంధాల అధికారి అనంతుల రమేష్ గాయపడగా బిజీ షెడ్యూల్‌లో సైతం తన ఇంటికి వెళ్లి పరామర్శించి యోగక్షేమాలు కనుక్కున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించి, పూర్తిగా అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా పీఆర్ఓ రమేష్ మాట్లాడుతూ.. మంత్రికి ప్రజలపై ఉండే ప్రేమను ఆయన వెనకాల ఉండి ప్రతిరోజు చూస్తానని, ఈరోజు స్వయంగా అనుభూతి చెందానన్నారు. గాయం నుండి త్వరగా కోలుకోవడానికి ఆయన ఓదార్పు ఎంతో స్వాంతన ఇస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పీఆర్వో కుటుంబ సభ్యులతో పాటు నగర మేయర్ సునీల్‌రావు, భారాస నగర అధ్యక్షులు చల్లా హరిశంకర్, కార్పొరేటర్లు కుర్ర తిరుపతి, ఎడ్ల సరిత, అశోక్ తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణలో బిసి చైతన్యం తీసుకొచ్చిన ఘనత బిఎస్‌పిదే

**- బిఎస్‌పి పెద్దపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి దాసరి ఉష**

ముత్తారం, ప్రభాతవార్త.



తెలంగాణలో బిసిలకు 70సీట్లు ఇచ్చే పార్టీ బహుజన సమాజ్ పార్టీ అని, తెలంగాణలో బిసి చైతన్యం తీసుకొచ్చిన ఘనత బిఎస్‌పిదేనని బిఎస్‌పి పెద్దపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి దాసరి ఉష అన్నారు. ముత్తారం మండలం ఖమ్మంపల్లి గ్రామంలో శుక్రవారం బిఎస్‌పి జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మంథని నియోజక వర్గ ఇన్‌ఛార్జి జనగామ రవి కుమార్ గౌడ్, ప్రధాన కార్యదర్శి ఏటా సంపత్, ముత్తారం మండల అధ్యక్షుడు మంథని రాజుతో కలిసి ఆమె జెండానను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన మహా పురుషులు మహాత్మ జ్యోతి రావు పూలే, ఛత్రపతి సాహు మహారాజ్, డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్, మాన్యవార్ కాన్షిరాం, బెల్లి లలిత, పండుగ సాయన్న, సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్, చాకలి అయిలమ్మ స్ఫూర్తితో ముందుకు పోవాలని ఆమె పిలుపునిచ్చారు. బిసిలకు రాజ్యాధికారం రావాలంటే బిఎస్‌పిని గెలిపించాలని అన్నారు. కార్యక్రమంలో మంథని మండల అధ్యక్షులు కాసిపేట రాజ్‌కుమార్, కాటారం మండల అధ్యక్షులు బొడ్డు రాజు, మల్హర్ మండలం అధ్యక్షులు గుగ్గిళ్ల రాజ్ కుమార్, రామగిరి మండల అధ్యక్షులు రేణిగుంట్ల మల్లేష్, రొంపికుంట సెక్టార్ అధ్యక్షులు గజ్జల సురేష్, ఉప్పట్ల బూత్ అధ్యక్షులు లక్ష్మణ్, నియోజక వర్గ బివిఎఫ్ కన్వీనర్ కొమ్ము రాజేష్, నియోజక వర్గ సోషల్ మీడియా ఇన్‌ఛార్జి బొంకూరి అజయ్, కల్వచర్ల బూత్ అధ్యక్షులు ఆసం బానయ్య, నాయకులు నక్క మహేష్, ఆరెపల్లి మొండయ్య తదితరులున్నారు.

# సీఎం బ్రేక్‌ఫాస్ట్ పథకాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

మానకొండూర్, ప్రభాతవార్త :

ముఖ్యమంత్రి కేసీఆర్ బ్రేక్‌ఫాస్ట్ పథకాన్ని సుడాచైర్మన్ జివి.రామకృష్ణారావుతో కలిసి మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్ శుక్రవారం మానకొండూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలకల పాఠశాలలో ఒకటి నుంచి 10వ తరగతి వరకు చదువుతున్న పేద విద్యార్థుల పౌష్టికాహార లోపాన్ని నిర్మూలించడం కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ బ్రేక్‌ఫాస్ట్ పథకాన్ని ప్రతిష్టాత్మకంగా ప్రారంభించారని తెలిపారు. కార్పొరేట్ పాఠశాలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య క్రమశిక్షణను అందించడం జరుగుతుందన్నారు. మన ఊరు మనబడి కార్యక్రమంలో భాగంగా తెలంగాణ ప్రభుత్వం వచ్చాక పాఠశాల రూపురేఖలే మారిపోయాయని తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చదివించాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్న విద్యార్థుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం లక్షలాది రూపాయలను ఖర్చు చేస్తుందన్నారు. ప్రభుత్వం జారీ చేసిన మెనూ ప్రకారమే విద్యార్థులకు బ్రేక్‌ఫాస్ట్ అందించాలని సూచించారు. ముఖ్యమంత్రి బ్రేక్‌ఫాస్ట్ పథకం ద్వారా బడిపిల్లల హాజరును, పిల్లల సామార్థ్యాన్ని మెరుగుపరచడం జరుగుతుందన్నారు. దీంతో పిల్లలకు చదువులో ఏకగ్రత పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ శేఖర్‌గౌడ్, సర్పంచ్



పృథ్వీరాజ్, ముద్దసాని సులోచనశ్రీనివాస్‌రెడ్డి, పిట్టల మధు, శ్యాంసోన్, సిడిపిఓ సబిత, ఐసిడిఎస్ అధికారులు, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# కుక్కలు బాబోయ్... కుక్కలు

**-కుక్కల సంచారంతో భయబ్రాంతులకు గురవుతున్న గ్రామీణ ప్రజలు**

**-గ్రామాల ప్రజలను వీధి కుక్కల నుండి కాపాడాలి**

కొడిమ్యాల,ప్రభాతవార్త :



కుక్కలు బాబోయ్ కుక్కలు అంటూ కొడిమ్యాల మండల ప్రజలు బెంబేలు ఎత్తుతున్నారు.

మండలంలోని చెప్యాల, తిప్పాయపల్లి పలు గ్రామాల్లో కుక్కల సంచారం ఎక్కువ అవడంతో పలు గ్రామాల వాసులు భయాందోళనకు గురవుతున్నారు.మండలంలోని ఏ గ్రామాలకు వెళ్లిన ఊర కుక్కలు దర్శనమిస్తున్నాయి.కుక్కల దాడుల్లో పలువురు గాయాల పాలు అవుతున్న వార్తలు ప్రతినిత్యం రాష్ట్రవ్యాప్తంగా వినిపిస్తున్నాయి.మండలంలోని పలు గ్రామాల్లో గత వారం రోజుల్లో తిప్పాయపల్లి గ్రామంలో పలువరు కుక్కల దాడిలో గాయాలయి ఆసుపత్రిపాలయ్యారు.ఒకరు చికిత్స పొందుతూ మృతి చెందడం జరిగింది.చెప్యాల గ్రామంలో గత రెండు రోజుల్లో మూడు గేదలు,కుక్కలు దాడిలో వెర్రిలేసి పిచ్చిలేచి,మరణించడం జరిగింది.వీధుల్లో రహదారులు పిచ్చికుక్కలు ఊరు కుక్కలు గుంపులు గుంపులుగా తిరగడంతో రాత్రి వేళల్లో,పగలు,తెల్లవారుజామున గ్రామాల ప్రజలు,మహిళలు,చిన్నపిల్లలు,భయబ్రాంతులకు గురవుతున్నారు.ప్రమాదకర సంఘటనలు జరగకుండా కుక్కల బెడద నుండి ప్రజలను ,మహిళలు,చిన్నపిల్లలు,పశువులు,గేదలను కుక్కల బెడదల నుండి రక్షించాలని మండల అధికారులు,గ్రామ పంచాయతీ అధికారులు, మండల,గ్రామాల ప్రజాప్రతినిధులు,వెంటనే స్పందించి గ్రామాల్లో కుక్కలు లేకుండా చర్యలు చేపట్టాలని పలువురు గ్రామాల ప్రజలు అధికారులను కోరుతున్నారు.

# అర్హులైన వారికి దళిత బంధు ఇవ్వాలని జీపి కార్యదర్శికి వినతి

ఓదెల, ప్రభాత వార్త:



ఓదెల మండలంలోని గుంపుల గ్రామంలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన దళిత బంధు పథకం అనర్హులకు దళిత బంధు అందిస్తున్నారని గ్రామపంచాయతీ కార్యాలయం ముందు ఆందోళన చేసి పంచాయతీ కార్యదర్శికి అర్హులైన ప్రతి ఒక్కరికి దళిత బంధు అందించాలని వినతి పత్రం అందజేశారు. గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్ వార్డు మెంబర్లు, బిఆర్ఎస్ కార్యకర్తలకే దళిత బంధు ఇస్తున్నారని వారు ఆరోపించారు. ఈ కార్యక్రమంలో తిప్పారపు సంపత్, బొమ్మక రవి, జూపాక పద్మ, పర్లెల ప్రమీల, సకినాల శ్రీనివాస్, గందం రామచందర్, తిప్పారపు సారయ్య, కోడం సారయ్య, అంబాల రమేష్ తదితర దళిత సభ్యులు పాల్గొన్నారు.

# అంతర్ జిల్లా సరిహద్దు తనిఖీ కేంద్రం ఏర్పాటు

ఓదెల, ప్రభాత వార్త:



రాబోవు అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా పోత్కపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో గల గుంపుల గ్రామం వద్ద అంతర్ జిల్లా సరిహద్దు తనిఖీ కేంద్రాన్ని ఎస్ఐ ఎన్. శ్రీధర్ ఏర్పాటు చేశారు. విధులు నిర్వహించే అక్కడి సిబ్బందికి తనిఖీ నిర్వహించే విధానం పై పెద్దపల్లి ఏసిపి ఏ. మహేష్, సుల్తానాబాద్ సిఐ కె. జగదీష్, పోత్కపల్లి ఎస్ఐ ఎన్. శ్రీధర్ పలు సూచనలు చేశారు.

## నేరాలు-దారుణాలు

# 17 ఏళ్లు.. దుబాయి జైలు

**-నేడు ఇంటికి చేరిన వలస కార్మికుడు**

**-కన్నీరు మున్నీరుగా విలపించిన కుటుంబ సభ్యులు**

కోనరావుపేట,ప్రభాతవార్త



హత్య నేరంలో 17 ఏళ్ల దుబాయిలో జైలు జీవితం అనుభవించి, ఓ వలస కార్మికుడు శుక్రవారం ఇంటికి చేరుకున్నాడు. కోనరావుపేట మండల కేంద్రానికి చెందిన దండుగుల లక్ష్మన్ తన కుటుంబాన్ని పోషించుకునేందుకు దుబాయి వలస వెళ్లాడు. అక్కడ ఓ కంపెనీలో కార్మికుడిగా చేరాడు. కూలీ పనులు చేస్తున్న సమయంలో అనుకోకుండా నేపాల్‌కు చెందిన సెక్యూరిటీ గార్డును హత్య కేసులో జైలు పాలయ్యాడు. ఈ హత్య కేసులో లక్ష్మన్‌తో పాటు మరి కొందరిని అక్కడి పోలీస్‌లు అరెస్ట్ చేశారు. దుబాయి కోర్టుకు హత్యతో సంబంధం ఉన్న వారందరికి యావజీవ శిక్ష విధించింది. అప్పటి నుంచి లక్ష్మన్ కుటుంబ సభ్యులు విడిపించేందుకు ముమ్మర ప్రయత్నాలు చేశారు. ఈక్రమంలో లక్ష్మన్ తండ్రి నర్సయ్య మృతి చెందగా, భార్య ఇల్లు వదిలివెళ్లిపోయింది. లక్ష్మన్ జైలు నుంచి ఇంటికి వస్తాడో లేడోనని తల్లి మంచం పట్టింది. గతంలో మంత్రి కేటీఆర్ దుబాయి దౌత్తవేత్తలో మంతనాలు జరిపి, హత్యకు గురైనా సెక్యూరిటీ కుటుంబానికి పరిహారం చెల్లించినప్పటికి, అక్కడి నిబంధనల ప్రకారం అలస్యం జరిగింది. ఇటీవల దుబాయికి వెళ్లిన సమయంలో కేటీఆర్ తిరిగి అక్కడి అధికారులతో మాట్లాడి లక్ష్మన్ విడుదలకు ప్రయత్నాలు చేయడంతో సానుకులంగా స్పందించిన అక్కడి రాజ చొరవతో విడుదలకు ఏర్పాట్లు చేశారు. దీంతో లక్ష్మన్ దుబాయి నుంచి హైదరాబాద్‌కు రావడంతో అక్కడి కుటుంబ సభ్యులు వెళ్లి,లక్ష్మన్‌ను ఇంటికి తీసుకవచ్చారు. ఈ విషయం తెలుసుకున్న స్థానికులు లక్ష్మన్ చూసేందుకు తరలివచ్చారు. లక్ష్మన్ విడుదలకు కృషి చేసిన కేటీఆర్‌కు బీఆర్ఎస్ నాయకుడు గంగసాని రమణారెడ్డితో పాటు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్‌లో ఐదుగురికి జైలు శిక్ష

వేములవాడ, ప్రభాతవార్త.

మద్యం సేవించి వాహనాలు నడిపిన ఐదుగురు వ్యక్తులపై వేములవాడ పోలీస్ స్టేషన్‌లో శుక్రవారం కేసు నమోదు అయ్యింది. కోర్టు వెయ్యి రూపాయల జరిమానా, ఒక రోజు జైలు శిక్ష విధించింది. మద్యం మత్తులో వాహనాలు నడిపితే ప్రమాదాలు జరుగుతాయని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ చేస్తూ పట్టుబడితే లైసెన్స్ రద్దుకు రవాణా అధికారులకు సిఫారస్సు చేస్తామని అన్నారు.

# ముత్తారం ఎంపిడిఓపై కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తాం

**- ముత్తారం సర్పంచ్ తూటి రజిత రఫీ**

ముత్తారం, ప్రభాతవార్త.

ముత్తారం ఎంపిడిఓపై కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామని ముత్తారం సర్పంచ్ తూటి రజిత రఫీ అన్నారు. ముత్తారం ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. మహిళా సాధికారత కేవలం మాటల్లో ఉంది కానీ చేతల్లో లేదని అన్నారు. బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో భాగంగా మహిళలకు బతుకమ్మ చీరలు పంపిణీ చేయాల్సి ఉండగా, ఎంపిడిఓ ప్రొటోకాల్ పాటించకుండా, మహిళా సర్పంచ్‌నైన తనకు సమాచారం ఇవ్వకుండా అవమానించే విధంగా వ్యవహరించారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎంపిడిఓ అధికార పార్టీ నేతలకు తొత్తుగా వ్యవహరిస్తున్నారని, దీనిపై కలెక్టర్ ఫిర్యాదు చేస్తామని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు, మాజీ జడ్పిటిసి చొప్పరి సదానందం, మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ మాట్లాడుతూ ప్రొటో కాల్ ప్రకారం సర్పంచ్‌కు సమాచారం ఇవ్వకపోవడం సరైంది కాదని, ఎంపిడిఓపై ఫిర్యాదు చేస్తామని, చర్యలు తీసుకోని పక్షంలో ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు బక్కతట్ల కమార్ యాదవ్, గాదం శ్రీనివాస్, గుడి రాములు, బుచ్చం రావు, అనుము గోపాల్, పీక శంకర్, దాసరి చంద్రమౌళి గౌడ్, తీగల సత్యనారాయణ రావు తదితరులున్నారు.

# త్రాగు, సాగు నీటికి శాశ్వత పరిష్కారం

**-ఆర్థిక, వైద్యఆరోగ్యమంత్రి హరీష్‌రావు**
**-కాంగ్రెస్ గ్యారంటీలను నమ్మి ప్రజలు మోసపోవద్దు**
**-ఇల్లంతకకుంటలో పలు అభివృద్ధి పనులు ప్రారంభం**

**ఇల్లంతకుంట, ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్రం వచ్చాక పల్లెల్లో, పట్టణాల్లో కాళేశ్వరం ప్రాజెక్టుతో త్రాగునీరు, సాగునీరు అందిస్తున్నది కేసిఆర్ సర్కార్ అని రాష్ట్ర ఆర్థిక, వైద్యఆరోగ్యమంత్రి హరీష్‌రావు అన్నారు. శుక్రవారం ఇల్లంతకుంట మండల కేంద్రంలో స్థానిక శాసనసభ్యులు డా.రసమయి బాలకిషన్‌తో కలిసి 50పడకల ఆస్పత్రికి భూమిపూజ, మార్కెట్‌కమిటీ భవనం ప్రారంభోత్సవం, వివో భవనం, పల్లె దవఖానాలను ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి హరీష్‌రావు మాట్లాడుతూ యాభై ఏళ్ల కాంగ్రెస్ పాలనలో త్రాగడానికి నీళ్లు లేక మహీళలు బిందెలతో రోడ్డుపై బైఠాయించి ధర్నాలు చేసేవారని,తెలంగా ప్రభుత్వం వచ్చాక మిషన్‌భగీరథ ద్వారా ముఖ్యమంత్రి కేసిఆర్ ఇంటీంటికి నల్లా నీటిని అందించారన్నారు. కాంగ్రెస్ పాలనలో కరెంటు కోతలతో సమయానికి పంటలకు నీరు అందక కళ్ల మెందే ఎండిపోయా యన్నారు.రైతులను రాజుగా చేయాలనే సంకల్పంతోనే ముఖ్యమంత్రి కేసిఆర్ 24 గంటల కరెంటునందించి, కాళేశ్వరం ప్రాజెక్టుతో కాలువల ద్వారా ప్రతి గ్రామంలో కుంటలు, చెరువులు నింపి ఈరోజు పుష్కలంగా పంటలు పండించేలా పెట్టుబడి సాయం ద్వారా ఎకరాకు రూ.పదివేల పెట్టుబడి,రైతు భీమా ద్వారా రూ.5లక్షల సాయం అందిస్తున్నా మన్నారు. చెరువుల్లో చేపలు పెంచి ముదిరాజు కులస్థులకు ఉపాధి కల్పిస్తున్నది కేసిఆర్ సర్కార్.అంగన్‌వాడి కేంద్రాల ద్వారా గర్భిణులకు పౌష్టికాహారంతో పాటు, కోడిగుడ్లు, పాలు అందిస్తూ , ప్రభుత్వ ఆస్ప త్రిలో ప్రసవిస్తే ఆడబిడ్డ పుడితే రూ.13వేలు, మగబిడ్డ పుడితే రూ.12వేలు,పే ఎదింటి ఆడబిడ్డల వివాహా ఖర్చులకు రూ.1.16వేలు, వికలాంగులకు రూ.4016, ఒంటరి మహీళలకు, వితంతువులు, బీడి కార్మీకులు, వృద్దులకు రూ.2016 లు ఇచ్చి ప్రభుత్వం అండగా ఉందన్నారు.కాంగ్రెస్ నాయకులు గ్యారంటీల పేరుతోగ్రామాల్లోకి వస్తూ దోంగ హామిలతో ప్రజలను మోసం చేస్తూన్నారని కాంగ్రెసన, బీజేపి నాయకులను తరిమికోట్టాలని ప్రజలకు సూచించారు.ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ అరుణరాఘవరెడ్డి, సుడా చైర్మన్ జీవీ రామకృష్ణరావు, జడ్పీ వైస్ చైర్మన్ సిద్దం వేణు, సెస్ చైర్మన్ చిక్కాల రామారావు, ఏఎంసీ చైర్మన్ మామిడి సంజీవ్, సర్పంచ్ కూనబోయిన భాగ్యలక్ష్మి బాలరాజు,బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పల్లె నర్సింహారెడ్డి, ఎంపీటీసి వోగ్గు నర్సయ్య, పీఏసిఎస్ చైర్మన్ రోండ్ల తిరుపతిరెడ్డి,చింతపెల్లి వేణురావు, గోడుగు తిరుపతి, చల్ల నారాయణ, గోడిశెల జితేందర్‌గౌడ్, వైస్ ఎంపీపీ శ్రీనాథ్‌గౌడ్,ఎంద్ర చందన్, ర్యాగటి రమేష్, సావనపెల్లి అనిల్‌కుమార్, సాదుల్, సూర్యగౌడ్, ప్రశాంత్‌రెడ్డి, కూనబోయిన రఘు తదితరులు పాల్గొన్నారు.



# బీఆర్ఎస్ ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయి

**-జువ్వాడి**

**కోరుట్ల, ప్రభాతవార్త**



తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయని, అందుకే ఆ పార్టీ నాయకులకు, ఎమె ్మల్యేలకు, మంత్రులకు భయం పుచ్చుకొని అక్రమ అరెస్టులు చేస్తున్నారని కాంగ్రెస్ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వంద పడకల ఆస ్పత్రి నిర్మాణం పూర్తి చేయకుండానే మంత్రి హరీష్‌రావు, ఎమె ్మల్యే విద్యాసాగర్‌రావులు ప్రారంభించడం హాస్యాస్పద మన్నారు. అసలు నిర్మాణమే పూర్తి కాలేదని, కేవలం స్లాబ్ మాత్రమే వేశారని, సిబ్బంది నియామకమే లేదన్నారు. ఎన్నికల నోటిఫికేషన్ వచ్చి రానున్న ఎన్నికల్లో తమ పార్టీ, ప్రభుత్వం పదవులు కోల్పోతామని ఆ శిలాపలకంపై పేర్లు కనబడవని ఇప్పుడే ప్రారంభించారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణాధ్యక్షుడు తిరుమల గంగాధర్‌గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పెరుమాండ్ల సత్యనారాయణ, జిల్లా ఉపాధ్యక్షుడు వసీం, యూత్ నియోజకవర్గ అధ్యక్షుడు ఏలేటి మహిపాల్‌రెడ్డి, నాయకులు నర్సయ్య, భాజన్న, అమరేందర్, రిజ్వాన్, అంజిరెడ్డి, రాజేష్, వెంకటేష్, రసూల్, సుమన్, సతీష్, గణేష్, రాజశేఖర్, రేవంత్, మహేష్, మహేందర్, నిశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# నేటి సకలజనుల ర్యాలీని విజయవంతం చేయండి.

**జెఎసి పిలుపు**

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:**

హుజురాబాద్ కేంద్రంగా పి.వి. నర్సింహారావు జిల్లా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ శనివారం ఉదయం ఏర్పాటు చేసిన సకల జనుల ర్యాలీని విజయవంతం చేయాలని పి.వి. జిల్లా సాధన కమిటీ జెఎసి నాయకుడు వర్ధినేని రవీందర్‌రావు శుక్రవారం సాయంత్రం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ హుజురాబాద్ ప్రాంతాన్ని జిల్లాగా మార్చాడానికి అన్ని విధాల అర్హతలు ఉన్నప్పటికి ఈరోజు వరకు జిల్లా ఏర్పాటు చేయకపోవడం భాదకరమన్నారు. ఇప్పటికైనా ఈ ప్రాంత ప్రజల మనోభావాలను గౌరవించి, జిల్లా ఏర్పాటు కోసం హుజురాబాద్ నియోజకవర్గంలోని అన్ని మండలాల ప్రజలు రాజకీయాలకు, కుల, మతాలకు అతీతంగా తరలిరావాలని పిలుపునిచ్చారు. హుజురాబాద్ జిల్లా సాధన కమిటీ జెఎసి, ప్రజాసంఘాల జెఎసి, కుల సంఘాల జెఎసి, వర్తక జెఎసిలతో పాటు వివిధ సంఘాలను కలుపుకుని, ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానం నుండి అంబేద్కర్ కూడలి వరకు చేపట్టిన సకలజనుల ర్యాలికి తరలిరావాలని జెఎసి విజ్ఞప్తి చేసింది. అక్కడనే మానవహారం నిర్వహించి, జిల్లా ఆకాంక్షను ప్రభుత్వానికి తెలియజేస్తామని విలేకరుల సమావేశంలో రవీందర్‌రావు వెల్లడించారు. ఈ సమావేశంలో జిల్లా సాధన కమిటీ నాయకులు పల్కల ఈశ్వర్‌రెడ్డి, వేల్పుల రత్నం,



వెంకటరాజు, ముజాహిద్ హుస్సేన్, సదానందం, బాక సతీష్, వెంకటరాజం, హన్మంతుగౌడ్, ఆలేటి రవీందర్, వెంకటప్రసాద్, బత్తుల రాజలింగంతో పాటు పలువురు పాల్గొన్నారు.

# పేదింటి ఆడబిడ్డలకు వరం కళ్యాణలక్ష్మీ

**కోరుట్ల, ప్రభాతవార్త**





ముఖ ్యమంత్రి కేసీఆర్ పేదింటి ఆడబిడ్డల పెళ్లికోసం కళ్యాణలక్ష్మీ, షాదీ ముబాకర్ పథకం ఒక వరమని, ఈ పథకం ద్వారా రూ. లక్ష 116అందిస్తున్నారని కోరుట్ల ఎమె ్మల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు అన్నారు. పట్టణంలోని ఎమె ్మ ల్యే క్యాంపు కార్యాలయంలో 135మంది లబ్దిదారులకు కళ్యాణలక్ష్మీ ్మ, షాదీముబాకర్ పథకం రూ. కోటి 35లక్షల 15వేల 660విలువ గల చెక్కులను, మైనార్టీల కోసం 4వందల కుట్టుమిషన్లు శుక్రవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్మెన్ దావ వసంతసురేష్, మున్సిపల్ చైర్మెన్ అన్నం లావణ్యఅనీల్, జడ్పీటీసీ దారిశెట్టి లావణ్యారాజేష్, ఎంపీపీ తోట నారాయణ, వైస్ ఎంపీపీ చీటి స్వరూపవెంకట్రావ్, ఆయా వార్డుల కౌన్సిలర్లు, ఆయా గ్రామాల సర్పంచ్, ఎంపీటీసీలు, వార్డు సభ్యులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కోరుట్ల వార్త

## రైతులకు లక్ష రుపాయల రుణమాఫీని వెంటనే మాఫీ చేయాలి

**కథలాపూర్, ప్రభాతవార్త**



రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటి వరకు పూర్తి స్థాయిలో రైతులకు రుణమాఫీ చేయాలని కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు కొడిపెల్లి గోపాల్‌రెడ్డి అన్నారు. మండలంలోని సిరికొండ గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ 2018ఎలక్షన్లలో రైతులకు ఒకే సారి లక్ష రూపాయల రుణమాఫీ చేయకపోవడంతో వడ్డీల భారంతో రైతులు ఇబ ్బందులు పడుతున్నారన్నారు. ప్రధానిమంత్రి నరేంద్రమోదీ తెలంగాణ ప్రాంత రైతులకు నేషనల్ టర్మరిక్ బోర్డును ఏర్పాటు చేయడం సంతోషదాయమన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండలాధ్యక్షుడు కంటె సత్యనారాయణ, భారతీయ జనతా పార్టీ నాయకులు ఎడ్మాల వినోద్‌రెడ్డి, బద్రి సత్యం, బండ అంజయ్య, పిడుగు ప్రతాప్‌రెడ్డి, దండిక లింగం, జిల్లా సత్యం తదితరులు పాల్గొన్నారు.

## పరీక్షల పట్ల భయం వీడాలి

**- జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి బి.నారాయణ**


**కథలాపూర్, ప్రభాతవార్త**



విద్యార్థులు పరీక్షల పట్ల భయం వీడి, ఏకాగ్రత, పట్టుదలతో చదివితే మంచి లక్ష్యాలను సాధిస్తారని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి బి.నారాయణ అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను శుక్రవారం సందర్శించారు. మత్తు పదార్థాల వినియోగ నిర్మూలన కార్యక్రమంలో భాగంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్ర, ఆర్‌బీఎస్‌కే మెడికల్ ఆఫీసర్స్ సింధూజ, రజిత, సురేందర్‌కుమార్‌లు విద్యార్థులను ఉద్దేశించి, ఆరోగ్య సంబంధిత పలు సలహాలు, సూచనలిచ్చారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ గౌసూర్ రహ్మాన్, విద్యార్థులు పాల్గొన్నారు.

## గృహలక్ష్మి పథకంలో చోటు దక్కని పేద సఫాయి కార్మికురాలు

**చిగురుమామిడి, ప్రభాతవార్త**



చిగురుమామిడి మండలంలోని సుందరగిరి గ్రామానికి చెందిన వంతడ్పుల ఎల్లవ్వ గత కొన్ని సంవత్సరాల నుండి గ్రామపంచాయితీ సఫాయి కార్మికురాలిగా పనిచేస్తుంది. ఉండటానికి ఇల్లు లేదు గుడిసెలో సంవత్సరాల నుండి పిల్లలతో కాలం వెళ్ళదీస్తు వస్తున్నారు. కుటుంబ పెద్ద దిక్కు భర్త మరణించడంతో కుటుంబ పోషణ భారం అంతా ఎల్లవ్వ మీద పడింది. అయితే ఇంటి నిర్మాణం కోసం ఇటీవల గృహలక్ష్మి పథకానికి ధరఖాస్తు చేసుకుంది. కారణం ఏమిటో తెలియదు కానీ గృహలక్ష్మి లబ్దిదారుల ఎంపిక జాబితాలో పేరు రాలేదని ప్రభాతవార్తతో ఆవేదన చెందుతూ తెలిపింది. ఈ విషమంపై సర్పంచ్‌ను ప్రభాతవార్త వివరణ కోరగా తనకు గృహలక్ష్మి జాబితా గురించి తెలియదని, లిస్ట్ కూడా తనకు తెలియకుండా చేశారని అంటున్నారు.

# మహిళలకు పెద్దన్న ముఖ్యమంత్రి కెసిఆర్

**ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్**

గొల్లపల్లి,ప్రభాతవార్త :



మహిళలకు పెద్దన్నగా ముఖ్యమంత్రి కెసిఆర్ బతుకమ్మ చీరలను పంపిణీ చేస్తున్నారని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్ పేర్కొన్నారు.జగిత్యాల పట్టణ దేవిశ్రీ గార్డెన్స్‌లో పట్టణానికి చెందిన ఆడబిడ్డలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బతుకమ్మ పండుగ సందర్భంగా అందజేసే బతుకమ్మ చీరలను అందజేసిన ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్.మాట్లాడుతూ మహిళలు కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నామని అన్నారు.మహిళలు రాష్ట్రంలో అన్ని రంగాల్లో రాణిస్తున్నార న్నారు.రాష్ట్ర ఏర్పాటు తర్వాత దేశంలో ఎక్కడా లేని విధంగా అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు జరుగుతున్నాయని,మహిళలు కోసం కళ్యాణలక్ష్మి, షాదిముబారక్, అమ్మబడి, కెసిఆర్‌కిట్,ఆరోగ్యలక్ష్మి,న్యూట్రిషన్ కిట్,ఆరోగ్య మహిళ,గృహలక్ష్మి పథకం,డబుల్‌బెడ్‌రూం ఇల్లు తదితర కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని అన్నారు.విద్య,వైద్యానికి రాష్ట్రంలో అధిక ప్రధాన్యం ఇస్తున్నామని,కెసిఆర్ సారథ్యంలో ప్రజలు భరోసా ఏర్పడ్డదని అన్నారు.కులమత భేదం లేకుండా అన్ని వర్గాల పండుగలను ప్రభుత్వ పథకాలు నిర్వహిస్తూ శాంతియుత వాతావరణం,బతుకమ్మ చీరలు పంపిణీ పేదమధ్య తరగతి ప్రజలకు చాలా ఉపయోగమన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గోలి శ్రీనివాస్,కమిషనర్ అనిల్‌బాబు, కౌన్సిలర్‌లు క్యాదాసు నవీన్,పంబాల రామ్ కుమార్,కూతురు రాజేష్,పిట్ట ధర్మరాజు,బోడ్ల జగదీష్,కోరే గంగమల్లు,పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి ఆనంద్‌రావు,ఉపాధ్యాక్షులు వొల్లెం మల్లేశం,నాయకులు,క్యాదాసు నాగయ్య,వీరబత్తిని శ్రీనివాస్,ఏఓ శ్రీనివాస్,అధికారులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఆరోగ్యంగా ఉండాలి

**-జెడ్పిచైర్‌పర్సన్ దావ వసంతసురేష్**

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



విద్యార్థులు ఆరోగ్య స్థితిగతులు,విద్యా ప్రమాణాల పెంపులను మానవీయ కోణంలో ఆలోచించి ముఖ్యమంత్రి అల్పాహార పథకాన్ని ప్రవేశపెట్టిన సిఎం కెసిఆర్‌కు ధన్యవాదాలు తెలుపాల్సిన ఆవశ్యకత ఉందని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ దావ వసంతసురేష్ అన్నారు. శుక్రవారం రోజున పట్టణంలోని ధరూర్ క్యాంపు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రారంభించిన ముఖ్యమంత్రి అల్పాహార పథకం కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు రక్తహీనతతో బాధపడకుండా పౌష్టికాహారం అందించాలనే ఉద్దేశ్యంతో రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులకు ఈ పథకం ద్వారా అల్పాహారం అందించడం జరుగు తుందని అన్నారు.ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చి దిద్దే క్రమంలో మధ్యాహ్నం భోజనం కార్యక్రమాన్ని ఇప్పటికే ప్రారంభించి సన్నబియ్యం ద్వారా భోజనాన్ని అందించడం జరుగుతుందన్నారు. జిల్లా కలెక్టర్ షేక్‌యాస్మిన్ భాష మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ముఖ్యమంత్రి అల్పాహార పథకాన్ని పటిష్టంగా అమలు పరచాలని, తెలంగాణ తేజస్సులుగా విద్యార్థులు ఎదగాలని అన్నారు.తెలంగాణ ప్రభుత్వం విద్యారంగానికి అధిక నిధులు వెచ్చిస్తూ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేస్తూ,విద్యార్థులకు ఉచితంగా పాఠ్య,నోట్ పుస్తకాలు,యూనిఫారాలు అందించడం జరుగుతుందని అన్నారు.జిల్లాలో మొదటి దశలో మన ఊరు మన బడి కార్యక్రమం కింద 274 పాఠశాలల్లో పనులు నిర్వహిస్తున్నామని తెలిపారు.రానున్న కాలంలో విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా ఆంగ్ల భోధన అభ్యాసం చేయడం,తొలి మెట్టు కార్యక్రమం ద్వారా విద్యార్థులు భోధన,విద్యాభ్యాసంలను పరిశీలించి ప్రత్యేక చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు.ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ క్లాసులను ఏర్పాటు చేసి విద్యాభోధన అందించడం జరుగుతుందని అల్పాహారం పథకం ద్వారా విద్యార్థుల్లో చురుకుదనం కలిగి నాణ్యమైన విద్య అభ్యసించడం జరుగుతుందని తెలిపారు.ఈ పథకం అమలును పాఠశాల మేనేజ్‌మెంట్ కమిటీలు,సంబంధిత అధికారులు పర్యవేక్షించాలని అన్నారు.జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి గొప్ప ఆలోచన విధానంతో అల్పాహార పథకాన్ని రాష్ట్రవ్యాప్తంగా ఈరోజు నుండి ప్రారంభించుకుం టున్నామని తెలిపారు.ప్రభుత్వ పాఠశాలల మార్పు వలన విద్యార్థుల సంఖ్య పెరగడం జరుగుతుందని అన్నారు.ప్రభుత్వ విద్య సంస్థల్లో 48 లక్షల మంది విద్యార్థుల విద్యానభ్యసి స్తున్నారని ఆయన తెలిపారు.ఉన్నత విద్యా,విదేశి విద్యా ఫీజు రియంబర్స్‌మెంట్ కార్యక్రమాలను విద్యార్థులకు అందించడం తోపాటు వ్యవసాయ కళాశాలను జిల్లాలో ఏర్పాటు చేసుకోవడం జరిగిందని అన్నారు. అనంతరం విద్యార్థులకు అల్పాహారాన్ని జెడ్పి చైర్‌పర్సన్ దావ వసంత,కలెక్టర్,ఎమ్మెల్యే తదితరులు అందించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గోలి శ్రీనివాస్,కౌన్సిలర్ శ్రీలత, మున్సిపల్ కమీషనర్ అనిల్‌బాబు,విద్యా శాఖ అధికారి జగన్మోహన్‌రెడ్డి,వివిధ శాఖల అధికారులు,( పజాప్రతినిధులు,పాఠశాల యాజమాన్యం, ఉపాద్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల్లో మంత్రి కొప్పుల ఈశ్వర్‌కే మా పూర్తి మద్దతు

**లక్ష్మినరసింహుడికి ముడుపు కట్టి**

**మంత్రి కొప్పులను గెలిపించాలని ఏకగ్రీవ తీర్మానం**

వెల్గటూర్,ప్రభాతవార్త :

త్వరలో జరగనున్న 2023-24 అసెంబ్లీ ఎన్నికల్లో మంత్రి కొప్పుల ఈశ్వర్‌కే తెలంగాణ మాదిగ ఐక్యవేదిక పూర్తి మద్దతు ప్రకటిస్తున్నామని తెలంగాణ మాదిగ ఐక్యవేదిక అధ్యక్షులు చుంచు మల్లేశం అన్నారు.జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం కిషన్‌రావుపేట శ్రీనాగవెల్లి లక్ష్మినరసింహాస్వామి ఆలయ ఆవరణలో రాష్ట్ర అధ్యక్షులు చుంచు మల్లేశం ఆధ్వర్యంలో తెలంగాణ మాదిగ ఐక్యవేదిక నియోజకవర్గ స్థాయి ముఖ్య నాయకుల సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి కొప్పుల ఈశ్వర్ గెలవాలని శ్రీనాగవల్లి లక్ష్మినరసింహస్వామికి ముడుపు కట్టి,కొప్పుల ఈశ్వర్ గెలుపునకు అందరం కలిసికట్టుగా పనిచేయా లని ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. సందర్భంగా వారు మాట్లా డుతూ 75 సంవత్సరాల కాలంలో షెడ్యూల్ కులాల ఓట్లను దండుకున్న కాంగ్రెస్, బిజెపి ప్రభుత్వాలు షెడ్యూల్ కులాలను పట్టించుకో లేదని ఆవేదన వ్యక్తం చేశారు.పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కెసిఆర్ అన్ని కులాలకు సమ ప్రాధాన్యతనిస్తూ రాష్ట్ర ప్రజలను కంటికి రెప్పలా కాపాడుతూ అద్భుత పథకాలతో సబ్బండ వర్ణాలను సర్వతోముఖ అభివృద్ధి వైపు నడిపిస్తున్న కెసిఆర్ ప్రభుత్వానికి ప్రజల అండగా నిలుస్తున్నారన్నారు. బిఆర్‌ఎస్ ప్రభుత్వం షెడ్యూల్ కులాలకు వివిధ రకాల అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నందున, త్వరలో జరిగే శాసనసభ ఎన్నికల్లో ధర్మపురి నియోజకవర్గ అభివృద్ధి ప్రధాత కొప్పుల ఈశ్వర్‌ను గెలిపిస్తూ బిఆర్‌ఎస్ ప్రభుత్వానికి పట్టం కడతామని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ మాదిగ ఐక్యవేదిక రాష్ట్ర వర్కింగ్



ప్రెసిడెంట్ రామగిరి మల్లేశం,తెలంగాణ మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుషన్‌పల్లి రవి,తెలంగాణ మాదిగ ఐక్యవేదిక పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు చుంచు మల్లేశం,జిల్లా కో కన్వీనర్లు పెరిక బానేష్,బొల్లి నందయ్య, గాజుల బానేష్,ధర్మపురి నియోజకవర్గ ఇంచార్జి చొప్పదండి మల్లేశం,సింది మాదిగ హక్కుల నాయకులు గడ్డం లక్ష్మణ్,తెలంగాణ మాదిగ ఐక్యవేదిక మండల అధ్యక్షులు దూడ సురేష్,లింగంపెల్లి లక్ష్మణ్,బాబురావు,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# యువకుడికి సన్మానం

చందుర్తి, ప్రభాతవార్త.

గురువారం వెలువడిన కానిస్టేబుల్ ఫలితాల్లో ఉద్యోగం సాధించిన చందుర్తి గ్రామ యువకుడు అక్కనపల్లి హరీష్‌ను చందుర్తి సర్పంచ్ సిరికొండ ప్రేమలత శ్రీనివాస్ ఉప సర్పంచ్ చిర్రం తిరుపతిలు శుక్ర వారం సన్మా నించారు.



# జగిత్యాల వార్త

## నృసింహుడి హుండీ ఆదాయం రూ.39.69 లక్షలు

ధర్మపురి,ప్రభాతవార్త :



ధర్మపురి శ్రీ లక్ష్మి నృసింహస్వామి హుండీ ఆదాయాన్ని శుక్రవారం లెక్కించగా రూ.39.69,104 ఆదాయం సమకూరింది.30 జూన్,2023 నుండి అక్టోబర్ 6 వరకు 98 రోజులకు గాను ఇట్టి ఆదాయం సమకూరింది.అలాగే మిశ్రమ బంగారం 95 గ్రాములు,మిశ్రమ వెండి 5 కిలోల 100 గ్రాములు లభించాయి.ఉదయం నుండి సాయంత్రం వరకు నిర్వహించిన లెక్కింపు కార్యక్రమంలో దేవదాయ శాఖ కరీంనగర్ సహాయక కమిషనర్ చంద్రశేఖర్,దేవస్థానం ఈవో శ్రీనివాస్,దేవస్థానం అభివృద్ధి కమిటీ చైర్మన్ ఇందారపు రామన్న,అభివృద్ధి కమిటీ సభ్యులు,స్వచ్ఛంద సేవకులు,తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ నూతన భవనం నిర్మాణానికి భూమిపూజ

గొల్లపల్లి,ప్రభాతవార్త :

జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రంలో రూ.17 కోట్ల నిధులతో తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ నూతన భవన నిర్మాణానికి భూమి పూజ,కోటి రూపాయల నిధులతో రాపల్లి గ్రామం నుండి గోవింద్‌పల్లి వరకు రోడ్డు నిర్మాణం కోసం భూమి పూజ చేసిన రాష్ట్ర సంక్షేమ శాఖమంత్రి కొప్పుల ఈశ్వర్,పార్లమెంట్ సభ్యులు వెంకటేష్‌నేతలు.ఈ కార్యక్రమంలో ఎంపిపి నక్క శంకర్,వైస్ ఎంపిపి ఆవుల సత్యం,ప్యాక్స్ చైర్మన్ డాక్టర్ సుంకిసాని రాజసుమన్‌రావు,చందోళి ప్యాక్స్ చైర్మన్ వెంకట మాధవరావు,మార్కెట్ కమిటీ చైర్మన్ కాంపెల్లి హనుమండ్లు,వైస్ చైర్మన్ కనుకుంట్ల లింగారెడ్డి,టిఆర్‌ఎస్ మండల అధ్యక్షులు బొల్లం రమేష్,ప్రధాన కార్యదర్శి చౌటపల్లి తిరుపతి,పట్టణ అధ్యక్షులు పడాల జలేంధర్,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ముస్కు లింగారెడ్డి,మాజీ వైస్ చైర్మన్ బోయపోతు గంగాధర్,జిల్లా రైతు సమన్వయ సభ్యులు ఒరుగంటి అశోక్‌రావు,యూత్ అధ్యక్షులు చెవుల రవీంధర్,యూత్ కన్వీనర్ రాంచంద్రారెడ్డి,జిల్లా గ్రంథాలయ డైరెక్టర్ మారంపెల్లి బాబు,సర్పంచ్‌లు,ఎంపిటిసిలు,టిఆర్‌ఎస్ కుటుంబ సభ్యులు ప్రజలు పాల్గొన్నారు.

## చర్లపల్లిలో బిఆర్‌ఎస్‌లోకి భారీ చేరికలు

**కండువా కప్పి ఆహ్వానించిన మంత్రి కొప్పుల ఈశ్వర్**

ఎండపల్లి,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం చర్లపెల్లి గ్రామంలో శుక్రవారం కాంగ్రెస్‌పార్టీ నుంచి సుమారు 200 మంది కార్యకర్తలు బిఆర్‌ఎస్ పార్టీలో చేరగా రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్,పెద్దపల్లి ఎంపి బోర్లకుంట వెంకటేష్‌నేతకానిలు పార్టీ కండువా కప్పి శుక్రవారం పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణలో సిఎం కెసిఆర్ ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బిఆర్‌ఎస్ పార్టీలో చేరుతున్నారని అన్నారు.బిఆర్‌ఎస్ చేపడుతున్న కార్యక్రమాలు దేశానికే ఆదర్శమని పలు సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు.ఈ కార్యక్రమంలో ఎండపల్లి,వెల్గటూర్ మండలాల బిఆర్‌ఎస్ పార్టీ నేతలు,కార్యకర్తలు,అభిమానులు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రికి శిలఫలకాలపై ఉన్న ఉత్సాహం...విషజ్వరాలను ఆరికట్టడంలో లేకపాయే...?

**-కాంగ్రెస్ బిసి మహిళ లీడర్, మాజీ ఎమ్మెల్యే కొమొరెడ్డి జ్యోతక్క**

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :



ఆరోగ్యశాఖ మంత్రి హారీష్‌రావుకు శిలఫలకాలపై ఉన్న ఉత్సాహం...విషజ్వరాలను ఆరికట్టడంలో లేకపోయిందని కాంగ్రెస్ బిసి మహిళ లీడర్, మాజీ ఎమ్మెల్యే కొమొరెడ్డి జ్యోతక్క ధ్వజమెత్తారు. శుక్రవారం ఆమె స్థానిక విలేకరులతో మాట్లాడుతూ సిఎం కెసిఆర్ లేదా మంత్రి కెటిఆర్, ఎమ్మెల్సీ కవిత, మంత్రి హరీష్‌రావులు జగిత్యాల జిల్లాలో పర్యటించిన ప్రతిసారీప్రతిపక్ష నాయకులను ముందస్తు ఆరెస్టులు చేయడం పరిపాటిగా మారిపోయిందని వారికి ఎందుకింత భయమని ప్రశ్నించారు. ఎలాంటి సమాచారం లేకుండా ఈరోజు ఉదయం 6గం.లకు కొమొరెడ్డి విజయ్ ఆజాద్‌తో పాటు కాంగ్రెస్ శ్రేణులను ముందస్తు ఆరెస్ట్ చేసి తమ స్వేచ్ఛ హక్కులకు భంగం కల్గించారాని, ఇది ప్రజాస్వామ్య విరుద్ధమని మండిపడ్డారు. సిఎం కెసిఆర్ ఆసాంతం అవినీతిమయమైందని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు దళిత బంధు, రైతు బంధు, బిసి బంధు మొదలుకుని నేటి గృహలక్ష్మి, రైతు ఋణమాఫీ వరకు అంతామోసమేనని విమర్శించారు. కరోనా కష్టకాలంలో తమ ప్రాణాలను ఫణంగా పెట్టి కుటుంబాలకు దూరంగా ఉండి సేవలందించిన అంగన్‌వాడీ టీచర్లు, ఆశ వర్కర్ల న్యాయమైన డిమాండ్లను పరిశీలించి న్యాయం చేయాల్సిన ప్రభుత్వం వారిని కరివేపాకుల వాడుకోని నేడు వారి బ్రతుకులను రోడ్డున పడవేశారాని ఆవేదన చెందారు. కాంగ్రెస్ ప్రకటించిన 6 గ్యారంటీలతో మైండ్ బ్లాక్ అయిన సిఎం కెసిఆర్ ప్రభుత్వానికి ఇక ఏ హామీలు ఇచ్చినా బిఆర్ఎస్ ప్రభుత్వంను ప్రజలు నమ్మరని స్పష్టం చేశారు. ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాలతో ఖాళీ స్థలాలు మురుగు కుపాలుగా మారి దోమలు దుర్వాసనాలతో ప్రజలు అనారోగ్యం బారిన పడి ప్రభుత్వ ఆసుపత్రులకు వెళ్ళితే అక్కడ సరైన సిబ్బంది లేక ప్రైవేట్ హాస్పిటల్‌కు వెళ్ళడంతో అక్కడ కిక్కిరిసిపోతుందని తెలిపారు. అధికారులను అప్రమత్తం చేసి ఆదేశాలు ఇవ్వాల్సిన ఆరోగ్యశాఖ మంత్రి హరీష్ రావు ప్రారంభోత్సవాల పేరిట ప్రచార యాత్ర చేయడం దురదృష్టకరమని తెలిపారు. పారిశుద్ధ్య సిబ్బందిని అప్రమత్తం చేయడంలో పాలకులు నిర్లక్ష్యం వహించారాని, దానికి తోడు గ్రామ పంచాయితీల్లో సైతం సరిపడా కార్మికులు లేక గ్రామాల్లో పారిశుద్ధ్య పరిస్థితి దయనీయంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. దీని ద్వారా విషజ్వరాల కేసులు పెరుగుతున్నాయని జ్వరము, దగ్గు, జలుబు, నొప్పులతో బాధపడుతూ నిత్యం 100 నుండి 200 మంది ప్రజలు ఔట్ పెషెంట్‌లుగా చికిత్స పొందుతున్నారాని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి మెరుగైన వైద్య సేవలందించి ప్రజలను ఆనారోగ్యం బారి నుండి కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఎలుముల రాంబాబు, గంగాధర్, నర్సయ్య, రావుల గణేష్, వెంకటేష్, సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాలాభివృద్ధికి నిరంతరం కృషి

**-ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు**

ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :

గ్రామాలాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు తెలిపారు. శుక్రవారం మండలంలోని వేములకుర్తి గ్రామంలో నూతన గ్రామ పంచాయితీ భవనంను ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత సిఎం కెసిఆర్ ఆధ్వర్యంలో నూతన గ్రామపంచాయితీ భవనాల నిర్మాణం, సిసి రోడ్ల నిర్మాణం, పల్లె ప్రకృతి వనాలతో గ్రామాల రూపురేఖలు మారాయని తెలిపారు. అనంతరం యువతకు క్రికెట్ కిట్టులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డా.కల్వకుంట్ల సంజయ్, ఎంపిపి జాజాల భీమేశ్వరి, జడ్పిటిసి కంఠం భారతి రమేష్, వైస్ ఎంపిపి నోముల లక్ష్మారెడ్డి, సర్పంచ్ సున్నం



నవ్యశ్రీ సత్యం, ఉపసర్పంచ్ అసతి పెద్దరాజం, ఎంపిటిసి పడాల మమతారాజరెడ్డి, విండో చైర్మెన్ అంకతి రాజన్న, ఎంపిడిఒ కట్కం ప్రభకు, పంచాయితీ కార్యదర్శి గురుడు శ్రీకాంత్, గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మెట్‌పల్లి మున్సిపల్ కమీషనర్‌కు సమ్మె నోటీస్

మెట్‌పల్లి - ప్రభాతవార్త :



మున్సిపల్ శాఖ పరిధిలో పనిచేస్తున్న కార్మికులకు వేతనాలు పెంపు, ఉద్యోగ భద్రత ఇతర అపరిష్కృత సమస్యలను పరిష్కారించాలని కోరుతూ ఏఐటియుసి జిల్లా కార్యదర్శి ఎండి ఉస్మాన్ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికులతో కలిసి మెట్‌పల్లి మున్సిపల్ కమీషనర్‌కు శుక్రవారం సమ్మె నోటీస్ అందజేశారు. ఈమేరకు ఉస్మాన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 9సం.లు గడిచిన మున్సిపల్ కార్మికుల బ్రతుకులు మారలేదని రాష్ట్రం ఏర్పడితే కార్మికులందరిని పర్మినెంట్ చేస్తానని సిఎం కెసిఆర్ ఈరోజు వరకు ఒక్కరిని కూడా పర్మినెంట్ చేయలేదని తెలిపారు. 142 మున్సిపాలిటిలలో సుమారు 70వేల మంది కా ంట్రాక్ట్, ఔట్‌సోర్సి ంగ్, ఎన్ఎంఆర్, ఫిక్స్డ్ పే తదితర పద్దతుల్లో పారిశుద్ధ ్యం, పార్కులు, హారితహరం, ఇంజనీరింగ్, వాటర్ వర్క్స్, స్ట్రీట్ లైటింగ్, డ్రైవర్లు, ఎలక్ట్రీషియన్లు, పంపు ఆపరేటర్లు, బిల్ కలెక్టర్లు, వర్క్ ఇన్స్‌పెక్టర్లు, డేటా ఎంట్రీ ఆపరేటర్లు, సానిటరి జవాన్లు, ఎఫ్ఎస్ఎలుగా వివిధ కేటగిరిలలో సంవత్సరాల నుండి విధులు నిర్వహిస్తున్న వీరికి పని భద్రత లేదని సుప్రీం కోర్టు 2016 తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని తీర్పునిచ్చిందని జీవో నెంబర్ 60 ప్రకారం 1వ పిఆర్సీ సిఫారసు చేసిన రూ.19000,22,900,31040 కేటగిరిల వారీగా జీవో 4 ప్రకారం వేతనాలు పిఎఫ్, ఈఎస్ఐ చెల్లించి పర్మినెంట్ ఉదో ్యగంతో పాటు ప్రమాదంలో మృతి చెందితే కార్మికులకు రూ.25లక్షల ఇన్సూరెన్స్ పథకాన్ని ప్రవేశపెట్టి పేదలైన మున్సిపల్ కార్మికులందరికి డబుల బెడ్ రూం ఇళ్ళు కేటాయించి గృహలక్ష్మి పథకం కింద రూ.3లక్షలు చెల్లాంచాలన్నారు. కార్మికుల సమస్యల పరిష్కారానికై ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకుని వివాదాలు చట్టం 1947సెక్షన్ 22 ప్రకారం సమ్మె నోటీస్ ఇస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్మికులు మధరుమ్మ, లంక శ్రీకాంత్, లక్ష్మణ్, రవి, సురేష్, నర్సయ్య, గంగపోచమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# ఆడపడుచుల ఆత్మగౌరవానికి ప్రతీకగా బతుకమ్మ చీరలు

**-ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు**

ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :

బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమం ఆడపడుచుల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలుస్తుందని ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు తెలిపారు. బతుకమ్మ ఉత్సవాలు ప్రారంభం కానున్న తరుణంలో మండలంలోని వేములకుర్తి గ్రామంలో శుక్రవారం మహిళలకు బతుకమ్మ చీరలు పంపిణీ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ మేరకు ఎమ్మెల్యే మాట్లాడుతూ అన్ని మతాల ముఖ్య పండుగలకు బట్టలను పంపిణీ చేస్తూ అన్ని వర్గాల ప్రజలను గౌరవిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి జాజాల భీమేశ్వరి జగన్‌రావు, జడ్పిటిసి కంఠం భారతి రమేష్, ఎమ్మెల్యే అభ్యర్థి డా.కల్వకుంట్ల సంజయ్, వైస్ ఎంపిపి నోముల లక్ష్మారెడ్డి, ఎంపిడిఒ కట్కం ప్రభు, సర్పంచ్ సున్నం నవ్యశ్రీ సత్యం, ఎంపిటిసి పడాల మమత రాజరెడ్డి, విండో చైర్మెన్ అంకతి రాజన్న, ఉపసర్పంచ్ ఆసతి రాజం, పంచాయితీ కార్యదర్శి గురుడు శ్రీకాంత్, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# మెట్‌పల్లి వార్త



## జగ్గాసాగర్ గ్రామంలో బతుకమ్మ పాట చిత్రీకరణ

మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :

మెట్‌పల్లి మండలంలోని జగ్గాసాగర్ గ్రామంలో బతుకమ్మ పాట చిత్రీకరణ కార్యక్రమం శుక్రవారం చేపట్టారు. వేములవాడకు చెందిన దెబ్బ ప్రశాంత్ దర్శకత్వంలో సింగిడి మ్యూజిక్ యుట్యూబ్ ఛానల్‌కు సంబంధించిన పాటను గ్రామంలోని రామాలయంలో ప్రత్యేక పూజలు చేసి, కెమెరాకు పూజ జరిపి చిత్రీకరణ ప్రారంభించారు. నటీనటులు రాధికా, రజిని, శ్రేయ, దీప్‌లుండగా కొండస్వామి ఆలయ ఆవరణ, చెరువు సమీపంలో పాట చిత్రీకరణ జరిపారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ బద్దం సుగుణ రాజేష్, బిఆర్ఎస్ మాజీ మండల ఆధ్యక్షుడు ముదాం నర్సింలు, బిజెపి బిసి మోర్చా మండలాధ్యక్షుడు బోగ గంగాధర్, చిత్రీకరణ యూనిట్ వెంకటేష్, హరివర్ధన్, ముదం శ్రీనివాస్, కట్కం రాహుల్, శివ, తదితరులు పాల్గొన్నారు.

## శివాజీనగర్ మున్నూరు కాపు మహాదుర్గ కమిటి నూతన కార్యవర్గం ఎన్నిక

మెట్‌పల్లి టౌన్ - ప్రభాతవార్త :



పట్టణంలోని శివాజీనగర్ ఒకటవ వార్డు శివాజీనగర్‌లోని శివాజీనగర్ మున్నూరు కాపు మహాదుర్గ కమిటి సభ్యులు శుక్రవారం నూతన కార్యవర్గంను ఎన్నుకున్నారు. కాగా దసరా పండుగను పురస్కరించుకుని నిర్వహించే దేవి శరన్నవరాత్రోత్సవాల్లో భాగంగా నూతన అధ్యక్షుడిగా ఓంకార్ రవి, ఉపాధ్యక్షుడిగా మార్గం రాము, కోశాధికారులుగా అరిగెల రాకేష్, ఒంకార్ పరమేష్‌లు ఎన్నికయ్యారు.ఈ సమావేశంలో కమిటి సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకుల ముందస్తు ఆరెస్ట్

ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :

కోరుట్లలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొనేందుకు వస్తున్న ఆర్థిక, ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు పర్యటనను అడ్డుకుంటారాన్న సమాచారం మేరకు మెట్‌పల్లికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులను ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్‌కు శుక్రవారం తరలించారు. మంత్రి పర్యటన నేపథ్యంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు మెట్‌పల్లి పట్టణానికి చెందిన కొమొరెడ్డి విజయ్ ఆజాద్‌తో పాటు పలువురు కా ంగ్రెస్ శ్రేణులు ఎర్రోళ్ల హన్మండ్లు యాదవ్, పట్టణ వార్డు కౌన్సిలర్ యామ రాజయ్య, ఎండి రైసోద్దిన్, సురభి ఆశోక్, పెంట ప్రణయ్, బర్ల వంశీ, బిరుకుల విజయ్‌పటేల్, శివ, ఎండి జక్కిలను అక్రమ ఆరెస్ట్ చేసి మెట్‌పల్లి పోలీస్ స్టేషన్‌కు తరలించి అనంతరం అక్కడి నుండి ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

## ఆశా వర్కర్లకు సంఫీుభావం ప్రకటించిన గల్ఫ్ కార్మికుల నాయకుడు ఆశోక్

మల్లాపూర్ - ప్రభాతవార్త :

మల్లాపూర్ మండల కేంద్రంలోని వివిధ గ్రామాల ఆశ వర్కర్లు చేస్తున్న ధర్నాకు గల్ఫ్ కార్మికుల సంఘం నాయకుడు పెనుకుల ఆశోక్ శుక్రవారం మద్దతు తెలిపారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ దీక్ష చేపట్టిన ఆశ వర్కర్ల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కారించాలని వారిని ఆదుకోవాలని ప్రభుత్వంను కోరారు. ఆశ వర్కర్లు గ్రామంలో అనేక సేవలు చేస్తున్నారాని కరోనా సమయంలో కూడా వారి కుటుంబాలకు దూరంగా ఉండి ప్రాణాలను సైతం లెక్క చేయకుండా సేవలు చేస్తున్నారాని గుర్తుకు చేశారు. ఆశ వర్కర్ల సేవలు ప్రతి ఒక్క మహిళకు ఉపయోగపడుతుందని లేని పక్షంలో గల్ఫ్ కార్మికుల కలిసి ఉద్యమాన్ని మరితం ఉధృతం చేస్తామని ఎన్నికల సమయంలో ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతామని తెలిపారు.మంలో ఆశా వర్కర్లు శారద, రాణి, ప్రేమలత, సుజాత, వసంత, రామ, శిరీష, లయ, తదితరులు పాల్గొన్నారు.

# స్వరాష్ట్రంలో ప్రభుత్వ బడులు బలోపేతం

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త ః





స్వరాష్ట్రంలో ప్రభుత్వ బడులు బలోపేతానికి కృషి చేయడం జరుగుతుంది జడ్పి చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ అన్నారు. సిఎం అల్పహారం పథకం జడ్పి చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ, జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి టిపిటిడిసి చైర్మన్ గూడురి ప్రవిణ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జడ్పి చైర్‌పర్సన్ న్యాలకోండ అరుణ మాట్లాడుతూ సమైక్య రాష్ట్రంలో ప్రభుత్వ బడులు అరకొర వసతులతో ఉండేవని కనీస మౌళిక వసతులు ఉండేవి కావని అన్నారు. స్వరాష్ట్రంలో ప్రభుత్వ బడుల దశ దిశ మారిందన్నారు. అన్ని ప్రభత్వ పాఠశాలలు నాణ్యమైన బోధన, మౌళిక వసతులపరంగా బలోపేతం అయ్యాయని తెలిపారు. అంగ్ల మాద్యమంలో బోధనతో అనేక మంది తిరిగి ప్రభుత్వ బడిబాట పట్టారన్నారు. విద్యార్థుల అందరూ ప్రభుత్వ పాఠశాలలో చేరాలన్నారు. సిఎం కేసిఆర్ నాయకత్వంలో సంక్షేమ పథకాలతో పాటు అభివృద్ధి దేశంలో ముందుటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ, గ్రంథాలయ చైర్మన్ అకునూరి శంకరయ్య, సెస్ చైర్మన్ చిక్కల రామారావు, అడిషనల్ కలెక్టర్ గౌతంరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ మంచె శ్రీనివాస్, కమిషనర్ అయాజ్, జిల్లా విద్యాధికారి రమేష్, జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మిరాజం, స్థానిక కౌన్సిలర్ రెడ్యా నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రేస్ గ్యారంటీ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళాలి

**-బ్లాక్ కాంగ్రేస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్**

రామగిరి-ప్రభాతవార్త

కాంగ్రేస్ మేనిఫెస్టోలో ప్రవేశపెట్టిన కాంగ్రేస్ గ్యారంటీ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళాలని బ్లాక్ కాంగ్రేస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్, మండల కాంగ్రేస్ అధ్యక్షుడు తోట చంద్రయ్య పిలుపునిచ్చారు. శుక్రవారం సెంటినరి కాలనీ లోని శ్రీపాధభవన్ లో మండలంలోని ముఖ్య కాంగ్రేస్ కార్యకర్తల అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మేనిఫెస్టో కమిటి చైర్మన్, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు ఆదేశాల మేరకు ఆయా గ్రామాల పార్టీ అధ్యక్షులు, ప్రజాప్రతి నిధులతో కలిసి కట్టుగా నేరుగా ప్రజల్లోకి వెళ్ళి కాంగ్రేస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా తీసుకున్న నిర్ణయంలో బాగంగా 6 గ్యారంటీ పథకాలను వాటి గురించి క్లుప్తంగా వివరించాలని కోరారు. ఈ పది సంవత్సరాలు తెలంగాణ రాష్ట్రం ఎంతో నష్టపోయిందని, ఈ రాష్ట్రానికి మళ్ళీ పూర్వ వైభవం రావాలంటే, రాష్ట్రంలో కాంగ్రేస్ జెండా ఎగురవేయాలని అందుకోసం ప్రతి కార్యకర్త గెలుపే లక్ష్యంగా పనిచేయాలని సూచిం చారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రేస్ ప్రభుత్వం ఏర్పాటు చేసి తెలంగాణ ఇచ్చిన సోనియాగాంధి రుణం తీర్చుకోవాలని తెలియజేశారు. అనంతరం బ్లాక్ కాంగ్రేస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్ తనవంతు సాయంగా వర్షాకాలం, ఎండాకాలం



దృష్ట్యా సెంటినరికాలనీలోని చిరు వ్యాపారులకు కాంగ్రేస్‌పార్టీ గొడుగులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రేస్‌పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# పుట్టింటి కానుకగా బతుకమ్మ చీరలు..

కోనరావుపేట, ప్రభాతవార్త



పుట్టింటి కానుకగా ప్రతి అడపడచు సీఎం కేసీఆర్ పంపిణీ చేసే బతుకమ్మ చీరలను అనుకుంటుందని సర్పంచ్ ఉప్పుల దేవలక్ష్మి, ఎంపీటీసీ కాశవేణి మమత అన్నారు. శుక్రవారం కోనరావుపేట మండలం సుద్దాల గ్రామంలోని పంచాయతీ అవరణలో బతుకమ్మ చీరలను మహిళలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రతి యేటా బతుకమ్మ పండుగాకు సీఎం కేసీఆర్ మహిళలకు చీరల పంపిణీ చేయడం, వారికి పెద్దన్నగా నిలబడం సంతోషంగా ఉందన్నారు. మూడోసారి ముచ్చటగా సీఎంగా కేసీఆర్‌ను చేయడం మన అందరి బాధ్యత అన్నారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు శంకర్, వార్డు సభ్యులు మహేష్, శోభ, చంద్రవ్వ, మరియా, సీఏ వజ్రవ్వ, కారోబార్ దిలీప్, మహిళ సంఘ సభ్యులు ఉన్నారు.

# గ్రామాలకు కేసిఆర్ క్రికెట్ కిట్లు పంపిణీ

రామగిరి-ప్రభాతవార్త



తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న నిర్ణయంలో భాగంగా గ్రామీణ యువతీ యువకుల కోసం తెలంగాణ గ్రామీణ క్రీడా ప్రాంగణాన్ని ప్రతి గ్రామాల్లో ఏర్పాటు చేసిన సందర్భాన్ని పురస్కరించుకోని జెడ్పీచైర్మన్ పుట్ట మధు ఆదేశాల మేరకు నేడు రామగిరి మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి, జెడ్పీటీసి, ఎంపీడీఓ ఆద్వర్యంలో గ్రామీణ యువతీ, యువకుల కోసం కేసిఆర్ క్రికెట్ కిట్, వాలీబాల్, స్కిప్పింగ్, డంబెల్స్, టీషర్ట్స్ ఆయా గ్రామ పంచాయతీలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిఓ, సర్పంచులు, గ్రామశాఖ అద్యక్షులు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆడబిడ్డలకు కానుకగా బతుకమ్మ చీరలు

పెగడపల్లి - ప్రభాతవార్త :



ఆడబిడ్డలకు తెలంగాణ ప్రభుత్వం బతుకమ్మ చీరలను కానుకగా అందిస్తోందని ఎంపీపీ గోలి శోభ సురేంధర్ రెడ్డి, జడ్పీటీసీ కాసుగంటి రాజేంధర్ రావు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో మహిళలకు బతుకమ్మ చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదింటి మహిళలు ఆత్మగౌరవంతో ఉండేందుకు ప్రభుత్వం ఏటా బతుకమ్మ చీరలు పంపిణీ చేస్తుందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మేరుగు శ్రీనివాస్, ఎంపిటీసీ సభ్యులు బొమ్మెన జమున స్వామి, ఉప సర్పంచ్ ఐలేని సాగర్ రావు, బిఆర్ఎస్ మండల కోకన్వీనర్ మాదారపు కర్ణాకర్ రావు, మండల ప్రధాన కార్యదర్శి బండి వెంకన్న, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంభాలకు మంత్రి పరామర్శ

పెగడపల్లి - ప్రభాతవార్త :



మండలంలోని రాజారాం పల్లి, కీచులాటపల్లి గ్రామాలలో వివిధ కారణాలతో మరణించిన, ఆనారోగ్యంతో చికిత్స చేసుకుంటున్న కుటుంబ సభ్యులను శుక్రవారం రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొ ప్పుల ఈశ్వర్, పెద్దపల్లి ఎంపీ వెంకటేశ్ నేతతో కలిసి పరామర్శించారు. మార్కొండ రాజు మూడు సంవ్సరాల కూతురు గత కొన్ని రోజుల క్రితం తెలియక నీరు అనుకొని టిన్నర్ తాగ్రి చికిత్స పొందుతూ హస్పిటల్‌లో మరణిచింది. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాడ సానుభూతి తెలిపారు. ఆనారోగ్య కారణాలతో భాదపడుతున్న కీచులాటపల్లి గ్రామానికి చెందిన తీపిరెడ్డి సత్యనారయణ రెడ్డి, తిరుపతి రెడ్డిలను పరామర్శించారు. బిఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులు సాయి రవి, ఉప సర్పంచ్‌లు నాగుల రాజశేఖర్ గౌడ్, తొట్ల కుమార్, నాయకులు రాచకొండ ఆనంద్, ఇరుగురాల లక్ష్మణ్, గ్రామ శాఖ అధ్యక్షులు బండారి కనుకయ్య, మార్కొండ రాజిరెడ్డి తదితరులు ఉన్నారు.

# రాజన్న సిరిసిల్ల వార్త

## గడపగడపకు 6గ్యారెంటిల ప్రచారం

**-కాంగ్రెస్ పార్టీ రాష్ట నాయకులు కేకే మహేందర్**

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త ః



గడప గడపకు కాంగ్రెస్ పార్టీ 6 గ్యారెంటిల సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకవెళ్లడం జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేకే మహేందర్ రెడ్డి అన్నారు. చంద్రంపేట 12వార్డులో బ్లాక్ అధ్యక్షుడు సూర దేవరాజ్ అధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ జెండాను కేకే మహేందర్ రెడ్డి అవిష్కరించారు. ఈ సందర్భంగా కేకే మాట్లాడుతూ హైదరాబాద్‌లో కాంగ్రెస్ పార్టీ 6 గ్యారెంటిలను సోనియాగాంధి ప్రకటించడంతో బిఆర్ఎస్ పార్టీ నాయకులు నిద్ర పట్టలేని పరిస్థితి ఉందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ కి ప్రజల నుండి వచ్చే అదరణ చూసి ఓర్వలేని పరిస్థితి ఉందని అన్నారు. రాబోయే ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీ గెలుపించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్, పిసిసి సభ్యులు నాగుల సత్యనారయణ, ఎస్సి సెల్ అధ్యక్షుడు అకునూరి బాలరాజు, తడక వెంకటేశం, సత్యనారయణ, నాగభూషణం, కిరణ్, రియాజ్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## అశ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలి

**-సిపిఎం జిల్లా కార్యదర్శి ముషం రమేష్**

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త ః



అశ వర్కర్ల వేతనాలు పెంచకుండా వారిపై క్షక్ష సాధింపు ధోరణి కొనసాగిస్తున్నారని సిపిఎం జిల్లా కార్యదర్శి ముషం రమేష్ అన్నారు. సమస్యలు పరిష్కరించాలని పట్టణంలోని గాంధిచౌక్‌లో అశ వర్కర్ల రాస్తారోక నిర్వహించారు. శుక్రవారం 12వ రోజు సమ్మె కొనసాగిస్తున్నారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఎక్కువ జీతాలు ఇవ్వడం జరుగుతుందని అబ్ధపు మాటాలు మంత్రుల చెప్పడం జరుగుతుందని అన్నారు. తెలంగాణ ఎన్నికల కోడ్ రాక ముందు అశ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియి జిల్లా ప్రధాన కార్యదర్శి కోడం రమణ, జిల్లా నాయకురాలు సూరం పద్మ, ఎలిగేటి రాజశేఖర్, లక్ష్మణ్, జిల్లా అధ్యక్షురాలు మంజుల, జయశీల, భారతి, కస్తూరి, లత, గాయత్రి, చందన, లక్ష్మి, లావణ్య, చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్ చిత్ర పటానికి పాలాభిషేకం

కోనరావుపేట, ప్రభాతవార్త

కోనరావుపేట మండలం కొండాపూర్, మామిడిపల్లి గ్రామాల్లో సీఎం కేసీఆర్ చిత్ర పటానానికి బీఆర్ఎస్ నాయకులు పాలాభిషేకం చేశారు. శుక్రవారం కొండాపూర్ పెంటివాగు వద్ద బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మల్యాల దేవయ్య ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలానికి నాలుగు హై లెవల్ వంతెనల నిర్మాణానికి రూ.52కోట్లు నిధులు మంజూరు చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. సీఎం కేసీఆర్‌కు ఈమండల ప్రజలు ఎప్పటికి రుణపడి ఉన్నారని అన్నారు. ఈ నిధుల మంజూరుతో ఆ కష్టాలు తొలగిపోయాయన్నారు. ఈనిధుల మంజూరుకు చేసిన ఎమ్మెల్యే రమేష్‌బాబుకు కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా మామిడిపల్లి గ్రామంలో సర్పంచ్ కొక్కుల భారతి ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చంద్రయ్య, బీఆర్ఎస్ నాయకులు ప్రతాపరెడ్డి, వంగపల్లి శ్రీనివాస్, తాళ్లపల్లి శ్రీకాంత్, ప్రవీణ్, ఆయా గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తా

### - రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్

**ధర్మపురి,ప్రభాతవార్త :** ధర్మపురి గోదావరి నది ఒడ్డున రూ.60.80 కోట్ల నిధులతో అక్కపెల్లి ఎత్తిపోతల పథకం నిర్మాణం కోసం పెద్దపల్లి ఎంపి వెంకటేష్‌నేతకానితో కలిసి శుక్రవారం శంకుస్థాపన చేశారు.అలాగే ధర్మపురిలో నిర్మించిన అగ్నిమాపక కేంద్రాన్ని ప్రారంభించారు. అంతకుముందు మండలంలోని రాయపట్నం గ్రామంలో రూ.3.50 కోట్ల నిధులతో చేపట్టనున్న చౌరస్తా ఆధునీకరణ నిర్మాణ పనులను ప్రారంభించారు.సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ సహకారంతో ధర్మపురి నియోజకవర్గ అభివృద్ధి కోసం మరింత కృషి చేస్తానని అన్నారు.తాము చేస్తున్న అభివృద్ధిని చూసి రానున్న ఎన్నికల్లో ప్రజలు తిరిగి బారాసకు మద్దతు తెలపాలని కోరారు.ముఖ్యమంత్రి కెసిఆర్ పేద ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్నారని,ప్రజలు అడగకపోయినా తమ అవసరాలను గుర్తించి,అవసరానికి మించి సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతున్నారని అన్నారు.గత ప్రభుత్వాల పాలకులు



ప్రజల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించాలని విమర్శించారు.ఈ కార్యక్రమంలో డిసిఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్‌రెడ్డి,మున్సిపల్ చైర్‌పర్సన్ సంగి సత్తమ్మ, వైస్ చైర్మన్ ఇందారపు రామన్న,బారాస ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

# రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ రన్ ఔట్.. బీజేపీ డక్ ఔట్







### - 10ఏళ్ల కాంగ్రెస్ పాలనపై, 9ఏళ్ల బీఆర్ఎస్ పాలనపై చర్చకు సిద్ధం : మంత్రి హరీష్‌రావు
### - పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌కు బహిరంగ సవాల్

**కోరుట్ల, ప్రభాతవార్త:** రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అఖండ మెజార్టీతో ప్రభుత్వ నెలకొల్పబోతుందని, ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ రన్ ఔట్ అవుతుందని, బీజేపీ డక్ ఔట్ అవుతుందని, కేసీఆర్ సిక్సర్ కొట్టడం ఖాయమని వైద్య, ఆరోగ్య, ఆర్థిక మంత్రి తన్నీరు హరీష్‌రావు అన్నారు. పట్టణంలోని ప్రభుత్వ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన ప్రజా ఆశ్వీరాద సభలో పాల్గొని ప్రసంగించారు. ఇటీవల ఓ సభలో పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ మా 10ఏళ్ల కాంగ్రెస్ పాలనకు, 10ఏళ్ల బీఆర్ఎస్ పాలనకు చర్చ పెడుతామని అన్నారని, ఆ చర్చకు తాము సిద్ధమని బహిరంగ సవాల్ విసిరాడు. ఆనాడు కాంగ్రెస్ పాలన ఉచిత కరెంట్ అని చెప్పి ఉత్త కరెంట్ చేశారన్నారు. ఎంతో మంది రాత్రి వేళల్లో వచ్చే కరెంట పెట్టేందుకు వెళ్లి ఎంతో మంది పాములు, తెళ్లు కుట్టి, కరెంట్ షాక్‌లతో ఎంతో మంది ప్రాణాలు విడిచారన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ రైతుల కోసం పగటి పూట నాణ్యమైన కరెంట్ ఇచ్చి రైతుల పక్షపాతిగా నిలుస్తుందన్నారు. ఆనాటి కరెంట్ బాగుంటే కాంగ్రెస్ ఓటేద్దమని, ఇనాటి కరెంట్ బాగుంటే బీఆర్ఎస్‌కు ఓటు వేద్దామన్నారు. ప్రతి ఆడబిడ్డ కాంగ్రెస్ పాలనలో బిందెలు పట్టుకొని రోడ్డమీదికి వచ్చారని, బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చాకా ఇంటింటికి తాగునీటిని అందించి మహిళలకు అండగా నిలిచిందన్నారు. బీఆర్ఎస్ అధికారంలోకి రాగానే ఆసరా పెన్షన్లు రూ. 2వందల నుండి 2వేల వరకు పెంచారమన్నారు. కాంగ్రెస్ హాయంలో వ్యవసాయానికి సాగునీటికై రోడ్లపై ధర్నాలు చేయాల్సిన పరిస్థితి ఉండేదని, కానీ బీఆర ఎస్ పాలనలో కాల్వలో నీరు పుష్కలంగా పారుతుందన్నారు. ఎస్సారెస్పీ ప్రాజెక్ట్‌లో నీరు లేకుండా కాళేశ్వరం ద్వారా రివర్స్ పంపింగ్ ద్వారా వ్యవసాయానికి నీరు అందించడం జరుగుతుందన్నారు. రైతుల సంక్షేమానికి రూ.5లక్షల రైతు బీమా, ఎకరానికి 5వేల రైతు బందు అందిస్తూ రైతులకు భరోసా కల్పిస్తున్నామన్నారు. కాంగ్రెస్ పాలనలో ప్రభుత్వ ఆస్పత్రిల్లో 30శాతం డెలవరీలు ఉంటే ఇప్పుడు 75శాతం డెలవరీలు అవుతున్నాయని, ప్రభుత్వ ఆస్పత్రిలో డెలవరీ అయిన వారికి రూ. 12వేలు, కేసీఆర్‌కు కిట్ అందిస్తూ 102 వాహనంలో ఇంట్లో దిగబెడుతున్నామన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎందులో పోటీయని, వైద్యం, విద్య, సాగునీరు, తాగునీరు, ఉచిత కరెంటు, పండిన పంటలో పోటీయా కాంగ్రెస్‌కు బీఆర్ఎస్‌కు నక్కకు నాగలోకానికి ఉన్న తేడా ఉందన్నారు. కేసీఆర్ తండాలను గ్రామ పంచాయితీలుగా ఏర్పాటు చేయడంతో 3వేల మంది గిరిజనులు సర్పంచ్‌లు అయ్యాయన్నారు. 13నియోజకవర్గాల్లో 13డయాలసిస్ సెంటర్‌లు ఏర్పాటు చేశామన్నారు. రాష్ట్రంలో 12లక్షల 70వేల మందికి కళ్యాణలక్ష్మీ పథకం, రైతు బందు ద్వారా 11కిస్తుల ద్వారా 72వేల కోట్లు రైతులకు అందించామన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని బీజేపీ తీవ్రమైన అన్యాయం చేసిందని, ఎన్ని జాకీలు పెట్టిన బీజేపీని లేపిన గెలవదన్నారు. కాంగ్రెస్, బీజేపీలు 13రాష్ట్రాల్లో అధికారంలో ఉన్నా అక్కడ ఎన్ని పెన్షన్‌లు ఇస్తున్నారని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ రైతు పక్షపాతిగా పనిచేస్తు దేశంలోనే బీజేపీ ప్రభుత్వం ఇవ్వని నిధులు కేవలం తెలంగాణ రాష్ట్రంలోని రైతులకు ఇచ్చారన్నారు. రాబోయే ఎన్నికల్లో అభివృద్ధి చేస్తున్న బీఆర్ఎస్ పక్షాన నిలిచి గెలుపించుకోవాలని సూచించారు.

**పిండం పెట్టిన కాంగ్రెస్ నాయకులకు బుద్ధి చెప్పాం : కోరుట్ల ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు**

వంద పడకల ఆస పత్రి ఏర్పాటు చేస్తామని ఎన్నికల్లో హామి ఇచ్చిన మాట నిజమేనని కరోనా సమయం కావడంతో కొంత జాప్యం జరిగిందని, పిండం పెట్టిన కాంగ్రెస్ నాయకులు సరైన బుద్ధి చెప్పామని కోరుట్ల ఎమె మ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం ఎన్నో ఉద్యమాలు చేసి రాష్ట్రాన్ని సాధించుకున్నామన్నారు. సాధించుకున్న రాష్ట్రాన్ని కేసీఆర్ నాయకత్వంలో అన్ని రంగాల్లో అభివృద్ధి పరుచుకున్నామన్నారు. తాను జడ్పీటీసీగా పనిచేశానని, 4సార్లు ఎమె మ్మెల్యేగా ప్రజలు ఆశీర్వదించి గెలుపించారన్నారు. ప్రజల సంక్షేమమే ధ్యేయంగా నియోజకవర్గంలోని ప్రజలందరికీ సేవలందిస్తున్నానన్నారు. తనకు కొన్ని ఆరోగ్య సమస్యల కారణంగా తన కొడుకు సంజయ్‌కు టికెట్టు ఇవ్వాలని ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రులు హరీష్‌రావు, కేటీఆర్‌లను కోరడంతో సంజయ్‌కు టికెట్టు ఇచ్చారన్నారు. ఈ ఎన్నికల్లో సంజయ్‌ను భారీ మెజార్టీతో గెలుపించాలని కోరారు.

**సంస్కారం లేని వ్యక్తి ఎంపీ అరవింద్ : బీఆర్ఎస్ అభ్యర్థి సంజయ్‌కుమార్**

సంస్కారం లేని వ్యక్తి ఎంపీ అరవింద్ అని ముఖ్యమంత్రి కేసీఆర్ అనారోగ్యంతో బాధపడుతుంటే అతనిపై ఎంపీ జోకులు వేస్తున్నాడని కోరుట్ల నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి సంజయ్‌కుమార్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ 9ఏళ్ల పాలనలో తెలంగాణ రూపు రేఖలు మారిపోయాయన్నారు. గతంలో నీళ్ల కోసం ప్రజలు అష్టకష్టాలు పడ్డారని, గోదావరి నీళ్లతో మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికి మంచినీటి అందిస్తుతన్నామన్నారు. రైతులకు 24గంటల ఉచిత కరెంట్‌తో పాటూ బీడీ కార్మికల కోసం సుమారు 20వేల మందికి పెన్షన్ అందిస్తున్నామన్నారు. కళ్యాణలక్ష్మీ పథకం పేదింటి కుటుంబాల్లో వెలుగులు నింపుతుందని, మరో మారు కేసీఆర్ అధికారంలోకి వస్తే రాష్ట్రం జడ్పీ చైర్మెన్ దావ వసంత సురేష్, మున్సిపల్ చైర్మెన్ అన్నం లావణ్యఅనీల్, జడ్పీటీసీ దారిశెట్టి లావణ్యరాజేష్, ఎంపీపీ తోట నారాయణ, రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షుడు చీటి వెంకట్రావ్‌లతో పాటూ మెట్‌పల్లి, మల్లాపూర్, ఇబ్రహీంపట్నం ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయిలో గాయత్రి కళాశాలకు పేరు తీసుకు రావాలి

### - అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్

**పెద్దపల్లి, ప్రభాతవార్త:** ఇటీవల పెద్దపల్లి పట్టణంలో తెలంగాణ డాడ్జ్ బాల్ అసోసియేషన్ వారు నిర్వహించిన రాష్ట్ర స్థాయి డాడ్జ్‌బ బాల్ పోటీల్లో పెద్దపల్లి పట్టణంలోని గాయత్రి జూనియర్ కళాశాలకు చెందిన 6గురు విద్యార్థినీలు మంజూల, విద్య, త్రిష, కల్యాణి, కార్తీక, ప్రియ, ప్రసన్న ఉత్తమ ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు గాయత్రి విద్యా సంస్థల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ జివి.శ్యాం ప్రసాద్ లాల్ విద్యార్థులను అభినందిస్తూ వారికి సర్టిఫికేట్స్ అందజేశారు. అనంతరం ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ అక్టోబర్ 27 నుంచి 29 తేదీల్లో మహారాష్ట్రలోని ఎల్లోరాలో జరుగబోయే జాతీయ స్థాయి పోటీలలో విజయం సాధించాలని, పెద్దపల్లి జిల్లా, గాయత్రి కళావాల పేరును జాతీయ స్థాయిలో వినిపించాలని సూచించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ బండారి సురేష్, భాను ప్రకాష్, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.



# సింగరేణిలో మొదలైన ఎన్నికల పర్వం

### - నామినేషన్లు వేసిన 10 సంఘాలు - నేడు నామినేషన్ వేయనున్న టిబిజికెఎస్
### - అయిన తొలగని ప్రతిష్టంభన













**గోదావరిఖని, ప్రభాతవార్త:** సింగరేణి కాలరీస్ సంస్థలో ఎన్నికల నామినేషన్ల పర్వం మొదలైంది. ఎన్నికల నామినేషన్లు మొదటి రోజు అయిన శుక్రవారం నాడు అయిదు జాతీయ కార్మిక సంఘాలైన ఎఐటియుసి, ఐఎన్‌టియుసి, హెచ్‌ఎంఎస్, బిఎంఎస్, సిఐటియు, తెలంగాణ రీజనల్ సింగరేణి కార్మిక తదితర కార్మిక సంఘాల నాయకులు వాసిరెడ్డి సీతారామయ్య, బి.జనక్ ప్రసాద్, రియాజ్ అహ్మద్, యాదగిరి సత్తయ్య, మంద నర్సింహా రావు, కట్కూరి శ్రీనివాస్ రెడ్డి లాంటి ప్రముఖ నాయకులు పాల్గొని, వారి వారి కార్మిక సంఘాల పక్షాన నామినేషన్లను అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్ శివ శంకర్ సాహూ అందజేశారు. కాగా సింగరేణి సంస్థలో గత రెండు పర్యాయాలు వరుసగా గుర్తింపు సంఘంగా వరుస విజయాలను సాధించిన టిబిజికెఎస్ యూనియన్ నేడు శనివారం నామినేషన్లు వేయనున్నట్లు టిబిజికెఎస్ ప్రధాన కార్యదర్శి మిర్యాల రాజిరెడ్డి తెలిపారు. గోదావరి లోయ బొగ్గు గని కార్మిక సంఘం, మరికొన్ని కార్మిక సంఘాల నామినేషన్లు వేయనున్నారు. సింగరేణి సంస్థలో మొత్తం 14 కార్మిక సంఘాలు ఎన్నికలలో పాల్గొనేందుకు అర్హత కలిగి ఉన్నాయని, వీరందరికీ ఎప్పటికప్పుడు అన్ని రకాల సమాచారం అందజేస్తున్నామని రిటర్నింగ్ అధికారి ప్రకటించారు. కాగా ఇప్పటికే విడుదలైన ఎన్నికల షెడ్యూల్డ్ ప్రకారం శుక్ర, శనివారం రెండు రోజుల పాటు నామినేషన్లు వేయాలి. ఈ నెల 9వ తేదీన సోమవారం నాడు నామినేషన్ల ఉపసంహరణ ఉంటుంది. ఆ తరువాత రోజు నామినేషన్ల పరిశీలన, తుది జాబితా కూడా ప్రకటిస్తారు. ఈ నెల 11వ తేదీ నుంచి ఎన్నికల ప్రచారం జరుగుతుంది. అలాగే ఈ నెల 28వ తేదీన ఉదయం 7గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు ఎన్నికలు జరుగుతాయి. ఆ తరువాత ఓట్ల లెక్కింపు ఫలితాలు వెల్లడి కొనసాగుతుందని ఎన్నికల రిటర్నింగ్ అధికారి డి.శ్రీనివాసులు తెలిపారు.

# హుజురాబాద్ గడ్డపై ఒడితల బిడ్డ ప్రణవ్‌బాబు

### - బిఆర్ఎస్‌కు రాజీనామా.. కాంగ్రెస్‌లో చేరిక - కూకట్‌పల్లికి వెంకట్.. హుజురాబాద్ అభ్యర్థిగా ప్రణవ్



**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** రాజకీయాలలో ఎప్పుడు ఏం జరుగుతుందో..? తెలియదు. ఓడలు బండ్లు అయితాయి.. బండ్లు ఓడలు అయిపోతాయ్.. రక్త సంబంధాల కన్న రాజకీయ బంధాలకే అధిక ప్రాధాన్యత ఇస్తున్న రోజులివి. హుజురాబాద్ గడ్డ ఒకనాడు కాంగ్రెస్ పార్టీకి కంచుకోట.. అలాంటిది గడిచిన 20 సంవత్సరాల కాలంలో చేజారిపోయిన కాంగ్రెస్ పార్టీకి తిరిగి పూర్వవైభవం చాటడానికి కాంగ్రెస్ పార్టీ అధిష్టానం నెల రోజులుగా చేసిన కృషి ఎట్టకేలకు ఫలించింది. దేశంలో సింగపూర్ రాజేశ్వర్‌రావు (ఒడితల)గా పిలవబడే ఆయన రెండు కుమారుడు ఒడితల శ్రీనివాసరావు కుమారుడు అయిన ఒడితల ప్రణవ్‌బాబును కాంగ్రెస్ పార్టీ అధిష్టానం చర్చలు జరిపి ఎట్టకేలకు విజయవంతం చేసుకుని, 48గంటల్లోనే ఢిల్లీ ఏఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున ఖార్గే సమక్షంలో, పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి, ప్రణవ్‌బాబుకు కాంగ్రెస్ పార్టీ శాలువా కప్పించి పార్టీలోకి ఆహ్వానించడంతో హుజురాబాద్‌లోని ఒడితల సతీష్‌బాబు కుటుంబానికి భారీ షాక్ తగులగా, ఈటల రాజేందర్ ఇలాకాలో రాజకీయాలు ఒక్కసారిగా వెడెక్కాయి. అదే ఒడితల కుటుంబం తెలంగాణ మలిదశ ఉద్యమంలో 2001 నుండి 2004 వరకు అప్పటి మీయాపూర్ ప్రాంతంలోని ఒడితల గెస్ట్‌హౌస్‌లో తెలంగాణ రాష్ట్ర సమితి ఏర్పాటులో ముఖ్యమంత్రి కేసీఆర్‌తో కలిసి ఒడితల రాజేశ్వర్‌రావు (సింగాపూర్), కెప్టెన్ లక్ష్మికాంతారావులు కేసీఆర్‌తో కలిసి సమాన భూమిక పోషించారు.

**హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ప్రణవ్ బాబు.. కూకట్‌పల్లికి వెంకట్..**

హుజురాబాద్ నియోజకవర్గంలో బిఆర్ఎస్, బిజెపి పార్టీల మధ్య జరుగుతున్న ఉత్కంఠ పోరులో నాన్‌లోకల్ అభ్యర్థిగా పరిగణించబడుతున్న బల్మూరి వెంకట్ ఇక్కడ నుండి పోటీ చేస్తే గెలిచే అవకాశాలు తక్కువగా ఉండడంతో అధిష్టానం బలమైన కుటుంబం, కాంగ్రెస్ కుటుంబంగా పిలువబడే సింగపూర్ రాజేశ్వర్‌రావు మనమడు ప్రణవ్‌బాబును హుజురాబాద్ అభ్యర్థిగా నిలపడానికి పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి, స్టీరింగ్ కమిటీ సభ్యులు బల్మూరి వెంకట్‌తో చర్చలు జరిపి ఆయన స్వచ్చందగా ఇక్కడి నుండి తప్పుకోవడానికి వెంకట్ ఒప్పుకోవడం, ఆయన ప్రత్యామ్నాయంగా హైద్రాబాద్ ప్రాంతంలోని కూకట్‌పల్లిలో నిలపడానికి ఏర్పాట్లు జరగడంతో ప్రణవ్‌బాబు కాంగ్రెస్‌లో అరంగేట్రం చేశారు.

# కరీంనగర్ వార్త

# అభివృద్ధి, ఆహ్లాదం, ఆధ్యాత్మికం కలిసి ఉన్నదే కరీంనగర్





**- తెలంగాణను తిరిగి ఆంధ్రాలో కలిపేందుకు కుట్ర - మంత్రి గంగుల కమలాకల్**

**కరీంనగర్ ప్రభాతవార్త:** అభివృద్ధి, ఆహ్లాదం, ఆధ్యాత్మికం కలిసి ఉన్నదే కరీంనగర్ అని రాష్ట్ర బీసీ సంక్షేమ పౌర సరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. శుక్రవారం మంత్రి గంగుల నగరంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. మొదట 15వ డివిజన్ కిసాన్ నగర్ చేరుకుని స్థానిక కార్పొరేటర్ ఎడ్ల సరిత అశోక్‌తో కలిసి అరుంధతి నగర్ ఎల్లమ్మ టెంపుల్ సమీపంలో, కోటి 25 లక్షల సాధారణ నిధులతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం గృహలక్ష్మి లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ పంపిణీ చేశారు. అక్కడి నుండి లక్ష్మీ గణపతి కాలనీ రోడ్ నెంబర్ 1 వద్ద సీఎం హామీ నిధులతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు భూమిపూజ నిర్వహించి పనులను ప్రారంభించారు. అనంతరం 26వ డివిజన్‌కు చేరుకున్న మంత్రి గంగుల స్థానిక కార్పొరేటర్ నక్క పద్మ కృష్ణతో కలిసి అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం 24వ డివిజన్ శివాజీ నగర్ పాల డెయిరీ సమీపంలో స్థానిక కార్పొరేటర్ కుర్ర తిరుపతితో అభివృద్ధి పనులకు భూమిపూజ నిర్వహించారు. అక్కడ నుండి 23వ డివిజన్ సుభాష్ నగర్ చేరుకున్న మంత్రి స్థానిక కార్పొరేటర్ ఆర్ష కిరణ్మయి మల్లేశంతో కలిసి హెల్త్ సెంటర్ సమీపంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం 33వ డివిజన్ భగత్ నగర్ చేరుకున్న మంత్రి గంగుల మేయర్ సునీల్ రావుతో కలిసి ప్రభుత్వ పాఠశాలలో సుమారు 7 కోట్లతో చేపట్టిన మౌళిక వసతులను ప్రారంభించారు. అనంతరం అదే డివిజన్‌లో చైతన్య యూత్ క్లబ్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. పచ్చని తెలంగాణను దోచుకునేందుకు ఢిల్లీ పాలకులు మళ్లీ హైదరాబాద్‌లో పాగా వేస్తున్నారని, తెలంగాణను తిరిగి ఆంధ్రాలో కలిపేందుకు బీజేపీ ముసుగులో మాజీ సిఎం కిరణ్‌కుమార్ రెడ్డి, కాంగ్రెస్ ముసుగులో కెవిపి, షర్మిలలు తెలంగాణలోకి వస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. వారంతా మన కేసీఆర్‌ను ఓడగొట్టి తెలంగాణను మళ్ళీ దోచుకు నేందుకు కుట్రలు పన్నుతున్నారని, అలాంటి వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్, బీజేపీలకు ఓటు వేస్తే ఢిల్లీకి ఓటు వేసినట్టేనని, మళ్ళీ తెలంగాణను గుడ్డి దీపం కాకుండా కాపాడుకుందామన్నారు.

# కరీంనగర్‌లో అట్టహాసంగా ప్రారంభమైన హర్ ఘర్ కో నేతాజీ







**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ జాతీయ కమిటీ పిలుపుమేరకు కరీంనగర్‌లో ఆ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, కరీంనగర్ నియోజకవర్గం అభ్యర్థి అంబటి జోజిరెడ్డి ఆధ్వర్యంలో హార్ ఘర్ కో నేతాజీ కార్యక్రమం పెద్ద ఎత్తున నిర్వహించారు. ముందుగా కరీంనగర్ నగరంలోని సుభాష్ నగర్ వద్ద ఉన్న సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించి, పెద్ద ఎత్తున సుభాష్ చంద్రబోస్ విగ్రహం నుండి తెలంగాణ చౌక్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో దాదాపు 1500 మంది మహిళలు, పురుషులు, యువకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి హాపరైన ఏఐఎఫ్‌బి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండ సురేందర్ రెడ్డి హాజరై ర్యాలీని ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ జాతీయ కమిటీ నిర్ణయం మేరకు ఇంటింటికి నేతాజీ కార్యక్రమాన్ని కరీంనగర్ జిల్లా కేంద్రంలో ప్రారంభించామని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఇంటింటికి వెళ్ళి వివరిస్తామని సుభాష్ చంద్రబోస్ ఆశయ సాధన కోసం ప్రజలందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం అంబటి జోజిరెడ్డి మాట్లాడుతూ.. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో కరీంనగర్ నుండి ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ అభ్యర్థిగా ఎన్నికల్లో పోటీ చేస్తున్నానని, అత్యధిక మెజార్టీతో నన్ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఫార్వర్డ్ బ్లాక్ జిల్లా అధ్యక్షులు కోమటిరెడ్డి తేజిప్ రెడ్డి, జిల్లా కార్యదర్శి బండారి శేఖర్, రాష్ట్ర కమిటీ సభ్యులు గవ్వ వంశీధర్ రెడ్డి, చొప్పదండి అసెంబ్లీ అభ్యర్థి ముత్యాల విజయ్‌కుమార్, పెద్దెల్లి శేఖర్, జిల్లా కమిటీ సభ్యులు పులమాటి సంతోష్, అతికం రాజశేఖర్ గౌడ్, బెక్కంటి రమేష్, గొల్లపల్లి ప్రశాంత్, బద్రి నేత తదితరులు పాల్గొన్నారు.

# ఎల్ఐసీ ఏజెంట్ల సంఘ భవన నిర్మాణానికి ఎమ్మెల్యే హామీ

**చిగురుమామిడి, ప్రభాతవార్త :** హుస్నాబాద్ నియోజక వర్గ ఎల్ఐసీ బ్రాంచీ పరిధిలోని ఆరు మండలాల ఎల్ఐసీ ఏజెంట్ల ఆత్మీయ సమ్మేళనం లియాఫీ (భారతీయ జీవిత భీమ ఏజెంట్ల సమాఖ్య) ఆధ్వర్యంలో శుక్రవారం రోజున జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే ఒడితెల సతీష్‌కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏజెంట్లు నిత్యం సమాజ సేవ చేస్తున్నారని, పాలసీదారుల కుటుంబాలకు చక్కటి రక్షణతో బాటు ఆర్థిక భరోసాను అందిస్తున్నారని అన్నారు. అనంతరం లియాఫీ సంఘ నాయకులు సంఘ స్వంత భవన నిర్మాణానికి సహాయం చేయాలని ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేశారు. వినతి పత్రానికి స్పందించిన ఎమ్మెల్యే హుస్నాబాద్‌లో ఎల్ఐసీ ఏజెంట్లకు అన్ని వసతులతో కూడిన సంఘ భవన నిర్మాణానికి హామీ ఇస్తున్నట్లు ప్రకటించడంతో ఏజెంట్లు హర్షం వ్యక్తం చేశారు. లియాఫీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. సీనియర్ ఏజెంట్లను, సంఘ భవన భూమి తీసుకోవడంలో కృషి చేసిన సీనియర్ ఏజెంట్ దూడం నాగభూషణంను ఈ సందర్భంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా పొలిటికల్ జేఏసీ, కరీంనగర్ డివిజన్ లియాఫీ మాజీ అధ్యక్షుడు బోయినిపల్లి ప్రభాకర్‌రావు, కోశాధికారి గంధం వెంకటేశ్వర్లు, మున్సిపల్ చైర్ పర్సన్ ఆకుల రజిత, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ ఎడబోయిన రజని, హుస్నాబాద్ బ్రాంచీ లియాఫీ అధ్యక్షులు పొల్సాని బాపురావు, ప్రధానకార్యదర్శి వేముల వీరస్వామి, కోశాధికారి గౌరబోయిన కొమురెల్లి, సీనియర్ ఏజెంట్ మిత్రులు దొడ్డి ప్రేమ్ కుమార్, భాషవేని రాజయ్య, అన్నాడి మల్లారెడ్డి, బసిరెడ్డి లక్ష్మారెడ్డి, వెల్ది శ్రీనివాస్‌రావు, కర్ర దామోదర్, గట్టు రాములు, గుర్రాల లింగారెడ్డి, వెల్దండి భాస్కర్, మావురపు రాజు, కడారి రమేష్, ముత్తోజు దామోదర్, అక్కు ప్రభాకర్, జాగిరి రాజు, బాల కొమురయ్య, బియాబానీ, దేవయ్య, నర్సింహారెడ్డి పాల్గొన్నారు.



# యశోధ హాస్పిటల్‌లో దెబ్బతిన్న మెదడు రక్త నాళాలకు శస్త్ర చికిత్స

**- వివరాలు వెల్లడించిన డాక్టర్ కిరణ్**




**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** మెదడులో దెబ్బతిన్న రక్తనాళాలకు ఎన్యూరిజం క్లిపింగ్ పద్ధతిలో చికిత్స చేసి పేషెంట్ ప్రాణాలను కాపాడినట్లు హైదరాబాద్ యశోధ హిస్పటల్ సీనియర్ న్యూరో సర్జన్ డాక్టర్ కిరణ్ తెలిపారు. శుక్రవారం కరీంనగర్‌లోని యశోద హాస్పటల్‌లో ప్రెస్ మీట్ నిర్వహించి ఎన్యురిజం క్లిపింగ్ ద్వారా దెబ్బతిన్న మెదడు రక్తనాళాలు పునరుద్ధరించి ఏవిధంగా పేషెంట్ ప్రాణాలను కాపాడరో ఆయన వివరించారు. పెదపెల్లి జిల్లా సులానాబాద్‌కి చెందిన జంగపల్లి విజయ(55) అనే మహిళ మెదడులో రక్తనాళాలు దెబ్బతినీ, రెండు నెలల క్రితం హైదరాబాద్ యశోద హాస్పటల్‌లో చేరిందన్నారు. దీంతో పేషెంట్ కుటుంబసభ్యులకు అత్యాధునిక టెక్నాలజీ ఎన్యురిజం క్లిపింగ్ చికిత్స విధానం ద్వారా ఏవిధంగా రక్తనాళాలు బాగుచేయవచ్చో వివరించినట్లు చెప్పారు. పేషెంట్ విజయకు సిటీ యంజియో స్కాన్ నిర్వహించి, ఆమె మెదడులో ఎంసీఏ అన్యురిజంతో బాధపడుతుందని గుర్తించామన్నారు. మెదడులో చిట్లిపోయిన రక్తనాళాలు బాగు చేయడం కోసం ఇంట్రా ఆపరేటివ్ నర్వ్ మానిటరింగ్ అనే టెక్నాలజీ సహాయంతో మెదడులోని రక్తనాళాలు బాగుచేసి శాస్త్ర చికిత్స చేసినట్లు తెలిపారు. ప్రస్తుతం పేషెంట్ సాధారణ జీవనం కొనసాగిస్తుందన్నారు. మెదడుకు సంబంధించిన శాస్త్ర చికిత్సలకు తక్కువ ఖర్చుతోనే యశోద హాస్పటల్‌లో వైద్యం అందిస్తున్నామన్నారు. తలనొప్పి, తలలో ఒకరకమైన బలహీనతలు ఉంటే తప్పకుండా వైద్య పరీక్షలు చేపించుకోవాలన్నారు. బలహీనతలు ఉంటే తప్పకుండా వైద్య పరీక్షలు చేపించుకోవాలన్నారు. ఈ శాస్త్ర చికిత్సలో తనతో పాటు న్యూరో సర్జన్ డాక్టర్లు రాజేష్, విశ్వనాథ్ పాల్గొన్నట్లు తెలిపారు. అన్యురిజం కేసులు సాధారణంగా 5 నుంచి 10 శాతంలోపు కేసులు నమోదు అవుతున్నాయన్నారు. ఈ వ్యాధి ఎక్కువ పెద్ద మెదడుకు వస్తుందన్నారు. ప్రెస్ మీట్‌లో యశోద హాస్పటల్ సిబ్బంది, పేషెంట్ విజయ పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఇంటింటీ ప్రచారానికి మంచి స్పందన

**- కొత్త జయపాల్ రెడ్డి**

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త** కరీంనగర్ నియోజకవర్గం నగునూర్‌లో మాజీ సర్పంచ్ పెంచాల లక్ష్మణ్‌రావు, కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షులు తాళ్ళపల్లి శేఖర్, మాజీ మండలాధ్యక్షులు సాయిళ్ల రాజు, నాయకులు, కార్యకర్తలతో కలిసి కాంగ్రెస్ నాయకులు కొత్త జయపాల్ రెడ్డి శుక్రవారం ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా వారికి మంగళ హారతులతో స్వాగతం పలికారు. గ్రామంలో పలు వీధుల్లో ప్రచారానికి వెళ్లగా స్థానికులు సమస్యలు ఏకరువు పెట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక అన్ని సమస్యలు పరిష్కారం అవుతాయని కొత్త జయపాల్ రెడ్డి భరోసా ఇచ్చారు. కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ హామీలను వివరించారు. కొత్త జయపాల్ రెడ్డి కాంగ్రెస్‌కు ఒక సారి అవకాశం ఇవ్వండని, సమస్యలన్నీ పరిష్కారం అవుతాయని, బీఆర్ఎస్ ప్రభుత్వంలో కార్యకర్తల్లో కొందరికే లబ్ధి చేకూరిందని, కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే లబ్ధిదారులందరికీ పథకాల్లో లబ్ధి చేకూరుతుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షులు సాయిల్ల రాజు, బత్తిని శ్రీనివాస్ గౌడ్, కొత్తకొండ కొమురయ్య, అచ్చ కనుకయ్య, లింగంపల్లి శ్రీధర్, తాళ్లపల్లి శ్రీనివాస్, కోట రవి, బండారి శ్రీనివాస్, కచ్చు పరశురాం, మల్లపెల్లి నర్సయ్య, వేల్పుల అనిల్ పాల్గొన్నారు.



# పేద ప్రజల సొంతింటి కలను నిజం చేసేందుకే గృహలక్ష్మి

**- ఎమ్మెల్యే సుంకె రవి శంకర్**

మల్యాల, ప్రభాత వార్త:



పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా సిఎం కేసీఆర్ కృషి చేస్తున్నారని, నిరుపేదలకు సొంతింటి కలలు నిజం చేసేందుకే సిఎం గృహ లక్ష్మి పథకాన్ని ప్రవేశపెట్టారని చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవి శంకర్ అన్నారు. శుక్రవారం మల్యాల మండల కేంద్రంలో ఎంపిక చేసిన 450 మంది గృహలక్ష్మి లబ్ధిదారులకు ప్రొసిడింగ్ ప్రతులతో పాటు బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. గుడిసె లేని తెలంగాణ రాష్ట్రం కావాలని తపనతోనే సొంత జాగా ఉన్న వారందరికి గృహలక్ష్మి ద్వారా మూడు లక్షల అందజేసేందుకే పథకం ఏర్పాటు చేసినట్లు, ఇప్పటికే లబ్ధిదారులు తమ సొంత ఇంటి నిర్మాణాలను ముగ్గులు పోసుకుని ఎదురుచూస్తున్నారని వీరందరికి అధికారులు వెంటనే డబ్బులు వచ్చేలా గృహలక్ష్మి విజయవంతం చేయాలని అన్నారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి గృహలక్ష్మి పథకంలో అవకాశం కల్పిస్తామని, ఇప్పుడు రాని వారందరికి త్వరలోనే మళ్ళీ గృహ లక్ష్మి మంజూరు చేస్తామన్నారు. గృహలక్ష్మి లబ్ధిదారులు ఎవరికి రూపాయి లంచం ఇవ్వనవసరం లేదని ఒకవేళ ఇచ్చినట్లయితే వాటిని రద్దు చేస్తామని కూడా ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్యాల ఎంపిపి మిట్టపల్లి విమల, జడ్పిటిసి కొండపలకల రామ్ మోహన్ రావు, సర్పంచుల ఫోరం అధ్యక్షులు మిట్టపల్లి సుదర్శన్, టిఆర్ఎస్ అధ్యక్షులు జనగాం శ్రీనివాస్, సింగిల్ విండో చైర్మన్లు రామలింగారెడ్డి, సాగర రావు, మధుసూదన్ రావు, సర్పంచులు బద్దం తిరుపతి రెడ్డి, కుమారస్వామి, మల్లారెడ్డి, అశోక్, తిరుపతి, బుచ్చన్న, కెల్లెటి మల్లమ్మ, మల్లేశం, రమేష్, రవి వర్మ, లచ్చన్న, ఉప సర్పంచ్ పోతరాజు శ్రీనివాస్, ఏఎంసి ఉపాధ్యక్షులు ఆసం శివ కుమార్, నాయకులు తాటిపాముల రాజేందర్, ఎంపిడివో వెంకటేశం, ఏంపివో వాసవి, వైస్ ఎంపిపి పోతానికి రవి, మునీందర్, కో ఆప్షన్ సభ్యులు ఆజారుద్దీన్ పాల్గొన్నారు.

# హుజూరాబాద్ వార్త



# ఆడపడుచుల ఆనందమే ప్రభుత్వ లక్ష్యం

**- ఎంపిపి గంగం స్వరూప రాణి**

రుద్రంగి, ప్రభాత వార్త:



రుద్రంగి మండల కేంద్రంలో మహిళల కోసం బతుకమ్మ చీరలను తెలంగాణ ప్రభుత్వం పంపిణీ చేస్తుందని, బతుకమ్మ చీరలను మహిళలు పుట్టింటి కానుకగా భావించాలని ఎంపిపి గంగం స్వరూప రాణి అన్నారు. శుక్రవారం రుద్రంగి మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో సెస్ డైరెక్టర్ ఆకుల గంగారాం, ప్రజా ప్రతినిధులు, అధికారులతో కలిసి ఎంపిపి గంగం స్వరూప రాణి మహిళలకు బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... బంగారు తెలంగాణే లక్ష్యంగా సిఎం కేసీఆర్ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. తెలంగాణ ప్రజలంతా కుల,మతాలకు అతీతంగా బతుకమ్మ, దసరా పండుగలు జరుపుకుంటామని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గడిచిన ఆరు సంవత్సరాల నుంచి బతుకమ్మ తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా అన్ని వర్గాల మహిళలకు బతుకమ్మ కానుకగా అందించడం జరుగుతుందని అన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు చీరలను కానుకగా ఇవ్వాలని సిఎం కేసీఆర్ గొప్ప నిర్ణయం తీసుకున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో శంకర్, ఏపిఎం రాజు, కో ఆప్షన్ సభ్యులు జమీల భేగం, ఎంపివో సుధాకర్, నాయకులు గంగం మహేష్, కొమురె శంకర్, మేకల రాజేందర్, నాగులపల్లి రవి, పూదరి శ్రీనివాస్, కార్యదర్శి రాందాస్ తో పాటు మండల పరిషత్ సిబ్బంది, మహిళలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకే.. సిఎం కేసిఆర్ అల్పహార పథకం

**విప్ కౌశిక్‌రెడ్డి**

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ పాఠశాలలో విద్యనుభ్యసిస్తున్న విధ్యా ర్థినీ, విధ్యార్థుల ఆరోగ్య పరిరక్షణకే ముఖ్యమంత్రి కేసీఆర్ అల్పహార పథకం ప్రవేశపెట్టారని ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ కౌశిక్‌రెడ్డి అన్నారు. శుక్రవారం హుజురాబాద్ నియోజకవర్గ కేం ద్రం లోని ప్రభుత్వ జిల్లా పరిషత్ పాఠశాలలో ఎమ్మెల్సీ కౌశిక్‌రెడ్డి చేతుల మీదుగా అల్పహార పథకం ప్రారంభించారు. ఈ సందర్బంగా కౌశిక్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విధ్యార్థినీ, విధ్యార్థులు పౌష్టికాహారం తింటే, ఆరోగ్యంగా ఉంటారని భావించిన ముఖ్యమంత్రి కేసిఆర్ అన్ని వర్గాల విధ్యార్థులకు ఉపయోగపడే విధంగా వారినికి ఆరు రోజుల పాటు, ఆరు రకాలైన అల్పహారాలను అందించడం జరగుతుం దన్నారు. ఇప్పటికే ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనంతో చిన్నారులు ఆకలి తీరుస్తు న్నారని, దానికి తోడు ఉదయమే పరిగడుపున పాఠశాలకు వచ్చే ఎక్కువ శాతం విద్యార్థులను దృష్టిలో పెట్టుకుని ఈ బ్రేక్ ఫాస్ట్ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టినట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల నుండి పాఠశాలకు వచ్చే పిల్లలకు ఈ పథకం ఎంతగానో ఉపయోగపడు తుందని ఆయన అన్నారు. ఈ అల్పహార పథకాన్ని విజయవంతం చేసేందుకు సహాయ సహాకారాలు అందించాలని కార్యక్రమానికి హజరైన పెద్దలను ఆయన కోరా రు. ఈ కార్యక్ర మంలో హుజురాబాద్ ఎంపిపి ఇరుముల్ల రాణి సురేందర్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ గందె



రాధిక శ్రీనివాస్, ఎస్సి కార్పోరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, డిపిఓ బుచ్చయ్య, తహసిల్దార్ విజయ్‌కుమార్, ఎంఈ వోలు వెంకట నర్సిం హరెడ్డి, విడపు శ్రీనివాస్, మున్సిపల్ కమీషనర్ సమ్మయ్య, ఎంపిడివో జయశ్రీ, ఎంపివో సురేందర్, సిడిపివో భాగ్యలక్ష్మితో పాటు ప్రభుత్వ పాఠశాల ప్రధానోపా ధ్యాయులు, ఉపాధ్యా యుని, ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# సైదాబాద్‌లో నివేశన స్థలాల పట్టాలు పంపిణీ చేసిన ఎమ్మెల్సీ కౌశిక్ రెడ్డి

జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:



20 ఏండ్లుగా గూడు లేక అవస్థలు పడుతున్న నిరుపేద ప్రజల కళను ఎమ్మెల్సీ, విప్ పాడి కౌశిక్ రెడ్డి సహకారం చేశారు. జమ్మికుంట మండలంలోని సైదాబాద్ గ్రామంలో శుక్రవారం ఎమ్మెల్సీ, విప్ కౌశిక్ రెడ్డి 271 ఇండ్ల స్థలాల ప్లాట్లను లాటరీ పద్ధతిలో ప్లాట్ నంబర్లను ఎంపిక చేసి లబ్ధిదారులకు ఇళ్ల స్థలాల పట్టాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ, విప్ కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ.... 20 సంవత్సరాలు ఎమ్మెల్యేగా, 8 సంవత్సరాలు మంత్రిగా ఉన్న ఈటల రాజేందర్ సమస్యను పరిష్కరించల ేకపోయాడని అన్నారు. నేను ఎమ్మెల్సీగా వచ్చిన సంవత్సరంలోనే మీ అందరికి ఇళ్ల పట్టాలు ఇవ్వడం జరిగిందని, రాబోయే ఎన్నికల్లో సైదాబాద్ ప్రజలందరూ నన్ను ఆదరించి ఆశీర్వదించి అక్కున చేర్చుకుని ఒక్క అవకాశం ఇచ్చి ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. నేను ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత అభివృద్ధి అంటే ఏమిటో చేసి చూపిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పుప్పాల శైలజ రాజారం, జమ్మికుంట జడ్పిటిసి డాక్టర్ శ్రీరామ్ శ్యాం, మాజీ మార్కెట్ చైర్మన్ పొల్నేని సత్యనారాయణ రావు, జమ్మికుంట మాజీ మున్సిపల్ చైర్మన్ పోడేటి రామస్వామి, మర్రి శ్రీనివాస్ రెడ్డి, తహశీల్దార్ రజని రెడ్డి, జమ్మికుంట పట్టణ సిఐ బర్పాటి రమేష్, ఆర్ఐలు తిరుపతి, సంతోష్ కుమార్, లబ్ధిదారులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# కానిస్టేబుల్ ఉద్యోగాలు సాధించిన యువకులకు సన్మానం

మల్యాల, ప్రభాత వార్త:

ఇటీవల పోలీస్ శాఖలో కానిస్టేబుల్ ఉద్యోగాలు సాధించిన మల్యాల మండలం మద్దుట్ల గ్రామానికి చెందిన ఇద్దరు యువకులను శుక్రవారం గ్రామ సర్పంచ్ కెల్లెటి మల్లమ్మ ఆధ్వర్యంలో స్థానికులు సన్మానించారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన కూసరి మహిపాల్, ఎండి. ముజాఫర్, పోలీస్ శాఖ రీసన్ విభాగంలో కానిస్టేబుల్ గా ఉద్యోగాలు సాధించగా, వీరిని సర్పంచ్ మల్లమ్మ తో పాటు బిజెపి నాయకులు కెల్లెటి రమేష్, మేకల మహేష్, ఉప సర్పంచ్ తొట్ల గౌరవ్వ, వార్డు సభ్యులు శంకరయ్య, సునీత, చంద్రయ్య, మల్లయ్య, రవీందర్ పాల్గొన్నారు.

# బతుకమ్మ చీరలను పంపిణీ చేసిన ఎంపిపి పావని

ప్రభాతవార్త,ఇల్లందకుంటః

బతుకమ్మ పండుగ సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలో 18 సంవత్సరాలు నిండిన ఆడబిడ్డలందరికి తెలంగాణ ప్రభుత్వం కానుకగా అందిస్తున్న బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని శుక్రవారం ఎంపిపి సరిగొమ్ముల పావని వెంకటేష్ అధ్యక్షతన ఎమ్ఆర్‌సి బిల్డింగ్ ఆవరణలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ మహిళలు ఉత్సాహంగా జరుపుకొనే బతుకమ్మ పండుగకు ప్రతీ ఒక్కరూ కొత్త చీరలు కట్టుకోవాలనే ఉద్దేశ్యంతో సీఎం కేసిఆర్ 2017 నుంచి ఉచితంగా బతుకమ్మ చీరలను పంపిణీ చేస్తున్నారన్నారు. రేషణ్ దుకాణాల ద్వారా స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారుల ఆధ్వర్యంలో వీటిని మహిళలందరికి పంపిణీ చేస్తామని అన్నారు. అనంతరం మహిళలకుబతుకమ్మ శుభాకాంక్షలను తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ రాణి, ఎంపివో వెంకటేశ్వర్లు, సర్పంచులు,



ఎంపిటీసీలు, పంచా యితీ కార్యదర్శులు, వీవోఏలు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగం సాధించిన యువకునికి సన్మానం

రుద్రంగి, ప్రభాత వార్త:



రాష్ట్ర ప్రభుత్వం బుధవారం ప్రకటించిన పోలీస్ కానిస్టేబుల్ అభ్యర్థుల ఫలితాల్లో రుద్రంగి మండల కేంద్రానికి చెందిన తోకల శశిధర్ ఫైర్ కానిస్టేబుల్ గా ఎంపిక కాగా శుక్రవారం గంగపుత్ర సంఘం సభ్యులు తోకల శశిధర్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గంగపుత్ర సంఘం సభ్యులు మాట్లాడుతూ... తోకల శశిధర్ ఫైర్ కానిస్టేబుల్ గా ఎంపిక కావడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో గంగపుత్ర సంఘం సభ్యులు ఎల్ల గంగాధర్, గాజ నర్సయ్య, దేశవేణి శ్రీనివాస్, దేశవేణి విక్రమ్, ద్యావల దీలీప్, తోకల నర్సయ్య, లక్ష్మణ్, శరత్, రాము, మనోజ్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# ముందస్తు అరెస్టులను ఖండించిన బిజెపి నాయకులు

కమలాపూర్, ప్రభాత వార్త:

కేటిఆర్ పర్యటన సందర్భంగా అర్ధరాత్రి నుంచి కమలాపూర్ మండలం బిజెపి నాయకులు ముందస్తు అరెస్టు చేసి మడికొండ లోని పోలీస్ ట్రైనింగ్ సెంటర్ కి తరలించారు. శుక్రవారం హన్మకొండ పర్యటన సందర్భంగా మండలంలోని బిజెపి నాయకులను అర్ధరాత్రి నుంచి అక్రమ అరెస్టు చేసి కమలాపూర్ స్టేషన్ కు తరలించి అక్కడ నుండి మడికొండలోని పోలీస్ ట్రైనింగ్ సెంటర్ కి తరలించారు. పరిపాలన చేతగాని తెలంగాణ ప్రభుత్వం ఈ విధంగా అధికారాన్ని అడ్డం పెట్టుకుని ముందస్తుగా అక్రమ అరెస్టులు చేయడాన్ని బిజెపి నాయకులు తీవ్రంగా ఖండించారు.



# తెలంగాణ విద్యా వ్యవస్థను దేశానికే ఆదర్శంగా నిలిపిన ఘనత సిఎం కెసిఆర్‌దే

**- ఎమ్మెల్యే కోరుకంటి చందర్**

గోదావరిఖని, ప్రభాతవార్త.



దేశానికే ఆదర్శంగా తెలంగాణ విద్యా వ్యవస్థను నిలిపిన ఘనత సిఎం కెసిఆర్‌దేనని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. శుక్రవారం రామగుండం 21వ డివిజన్‌లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో సిఎం కెసిఆర్ అల్పాహార పథకాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత దేశ చరిత్రలో ఈ రోజు చరిత్రలోనే నిలిచిపోతుందని, దేశంలో ఏ రాష్ట్ర ముఖ్యమంత్రులు చేయని విధంగా, మానవీయ కోణంలో ఆలోచించి పేద విద్యార్థులకు ఉదయం అల్పాహారం పథకాన్ని తీసుకు వచ్చిన మనసున్న మహారాజు సిఎం కెసిఆర్ అని అన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అరుణశ్రీ, జడ్పిటిసి ఆముల నారాయణ, కార్పొరేటర్ కౌశిక లత, మున్సిపల్ కమీషనర్ నాగేశ్వర్ రావు, బిఆర్ఎస్ నాయకులు కౌశిక హరి, బొడ్డుపల్లి శ్రీనివాస్, ఈసంపల్లి తిరుపతి, అతహరొద్దీన్, ఎంఈవో పల్లెపాటి సంపత్ రావు, అధికారి స్వరూప రాణి, టీచర్లు శారద, అనిత, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌ను నమ్మొద్దు

**- ప్రతిపక్షాలకు మరోసారి భంగపాటు తప్పదు**

**- బిఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం**

పెద్దపల్లి, ప్రభాతవార్త.

ఓట్ల కోసం దొంగ హామీలు ఇస్తున్న కాంగ్రెస్‌ను నమ్మవద్దని పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి అన్నారు. శుక్రవారం నియోజక వర్గంలోని పెద్దపల్లి మండలం అప్పన్నపేట గ్రామంలో గడపగడపకు ప్రచారం నిర్వహించారు. నియోజక వర్గంలో జరిగిన అభివృద్ధి, రాష్ట్రం లో నిరుపేదల సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను వివరించారు. అధికారంలో ఉన్నప్పుడు ఏమీ చేయకుండా పబ్బం గడిపిన నాయకులు ఆరు గ్యారెంటీ పథకాలు అని డ్రామాలు ఆడుతున్నారని అన్నారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో దమ్ముంటే తెలంగాణలోలాంటి పథకాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రతిపక్షాలకు మరోసారి భంగపాటు తప్పదని అన్నారు. రాబోయే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి



గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపిపి బండారి స్రవంతి శ్రీనివాస్, మండల పార్టీ అధ్యక్షులు మార్కు లక్ష్మణ్, పిఎసిఎస్ చైర్మన్లు దాసరి చంద్రారెడ్డి, మాదిరెడ్డి నర్సింహా రెడ్డి, రైతు సమితి మండల కో ఆర్డినేటర్ ఇనుగాల అనంత రెడ్డి, వైస్ ఎంపిపి రాజయ్య, మండల పార్టీ కన్వీనర్ మేకల లక్ష్మణ్, మండల యూత్ అధ్యక్షులు కొయ్యడ విక్రం తదితరులున్నారు.

# రోడ్లపైనే పశువులు .. ప్రమాదాలకు గురవుతున్న ప్రజలు

చందుర్తి, ప్రభాతవార్త.

చందుర్తి మండలంలో బండపల్లి, ఎన్గల్ గ్రామాల మధ్య ప్రధాన రహదారికి ఇరువైపులా పశువులను కట్టివేయడంతో పలువురు ప్రమాదాలకు గురవుతున్నారు. ఎన్గల్ గ్రామానికి చెందిన కొంత మంది రైతులు వారి పాడి పశువులను ప్రధాన రోడ్డు పక్కన కట్టి వేయడంతో పశువులు ఒక్కసారిగా తాడుతో ద్విచక్ర వాహనానికి అడ్డురావడంత పలువురు ప్రమాదాలకు గురవుతున్నారు. బండపల్లి గ్రామానికి చెందిన కొండయ్య అనే రైతు ఇదే ప్రమాదంలో గాయపడి తలకు గాయాలు కాగా, రెండు లక్షల వరకు ఖర్చయింది. అలాగే బావుసాయిపేటకి చెందిన ఓ వ్యక్తి గేద రావడంతో ప్రమాదానికి గురయ్యాడు. రహదారికి ఇరువైపులా పశువులను కట్టివేయడంతో తరుచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. ఈ విషయమైనా పలుమార్లు ఎన్గల్ గ్రామ రైతులకు తెలుపగా పట్టించుకోవడం లేదని పలువురు తెలిపారు. బండపల్లి గ్రామానికి చెందిన రైతు తన వాహనానికి గేదె అడ్డు రావడంతో ఈ ప్రమాదం జరిగిందని చందుర్తి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఇప్పటికైనా రోడ్డు పక్కన పశువులను కట్టేయకుండా,



ప్రమాదాలు జరగకుండా పోలీసులు చర్యలు తీసుకోవాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

# ప్రారంభమైన ప్రజా దీవెన యాత్ర

**- రాష్ట్రంలో, రామగుండంలో అవినీతిమయమైన బిఆర్ఎస్ పాలన**

**- రామగుండం ప్రజలు తనకు ఒక్క అవకాశం కల్పించండి**

**- కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్**

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ రామగుండంలో నియోజక వర్గంలో చేపట్టిన ప్రజా దీవెన యాత్ర శుక్రవారం ప్రారంభం అయ్యింది. సింగరేణి ఆర్జీ 2 పరిధిలోని ఓసిపి 3 కృషి భవన్ నుంచి ఈ యాత్రను ప్రారంభించారు. ముందుగా దుర్గాదేవి ఆలయంలో ప్రత్యేక పూజలను నిర్వహించి, పాదయాత్రను ప్రారంభించారు. ఈ నెల 17 వరకు ఈ యాత్ర కొనసాగనుంది. ఈ సందర్భంగా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ గత పది సంవత్స రాలుగా బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు చేసిన మోసాలను వివరిస్తూ గడప గడపకు ప్రచారం చేపట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 500 రూపాయలకే వంట గ్యాస్ అందజేస్తామని, ఇంటి స్థల నిర్మాణానికి 5లక్షల రూపాయలు అందజేస్తామని, ప్రతి ఇంటికి 200 యూనిట్ల వరకు ఉచిత కరెంట్ అందజేస్తామని, పెళ్లయిన ప్రగతి గృహినికి 2500 రూపాయల మహాలక్ష్మి పథకం అందజేస్తామని, అధికారంలోకి రాగానే 2లక్షల రూపాయలు ఒకే సారి రుణ మాఫీ చేస్తామని, విద్యార్థులకు 5 లక్షల రూపాయలు విద్యా భరోసా కార్డు సౌకర్యం కల్పిస్తామని, చేయూత పింఛన్లు 4వేల రూపాయలు అందజేస్తామని, పది లక్షల వరకు ఆరోగ్య శ్రీ బీమా అందజేస్తామని, కౌలు రైతులకు 15వేల రూపాయలు అందజేస్తామని, వ్యవసాయ కూలీలకు 12వేల రూపాయలు అందజేస్తామని, వరి పంటకు 500 రూపాయల బోనస్ అందజేస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్రంలో, రామగుండంలో పూర్తిగా బిఆర్ఎస్ పాలన అవినీతి మయం అయ్యిందని అన్నారు. రామగుండం ప్రజల కోసం నిత్యం అందుబాటులో ఉంటూ పోరాటాలు చేస్తున్న తనకు ఈ సారి ఒక్క అవకాశం కల్పించి, అసెంబ్లీకి పంపాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు మారెల్లి రాజిరెడ్డి, కాంగ్రెస్



పార్టీ పట్టణ అధ్యక్షుడు బొంతల రాజేష్, ముస్తాఫా, గట్ల రమేష్, డివిజన్ అధ్యక్షులు కిషన్ నాయక్, అనుమ రాములు, దేవనాపల్లి చక్రపాణి, మార్క రాజు, మలరెడ్డి తిరుపతి రెడ్డి, కేశవులు, యాదగిరి తిరుపతి, సారయ్య నాయక్, సునీత, అనిత, కళావతి, రజియా బేగం, మోతుకు అవినాష్, నరేష్, చెన్న శ్రీనివాస్, అఫ్సర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, అధ్యక్షులు, మాజీ అధ్యక్షులు, వివిధ డివిజన్ల అధ్యక్షులు, ఎస్సీ, బిసి,మహిళా, మైనారిటీ, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్‌యుఐ నాయకులున్నారు.

# జిల్లా స్థాయి సాఫ్ట్ బాల్ ఎంపిక పోటీలు

గోదావరిఖని, ప్రభాతవార్త.

జిల్లా స్థాయి సాఫ్ట్ బాల్ ఎంపిక పోటీలు ఈ నెల 08న ఉదయం 10గంటలకు స్థానిక గోదావరిఖని ప్రభుత్వ పిజి అండ్ డిగ్రీ కళాశాలలో నిర్వహింబవడుతాయని పెద్దపల్లి జిల్లా సాఫ్ట్ బాల్ అసోసియేషన్ నిర్వహణ కార్యదర్శి బాషబోయిన వాసు తెలిపారు. అదేవిధంగా రాష్ట్ర స్థాయి బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సీనియర్స్ మెన్ అండ్ ఉమెన్ రాష్ట్ర స్థాయి పోటీలు ఈ నెల 17న మెదక్‌లో జరుగుతాయని ఆయన తెలిపారు. ఆసక్తి గల క్రీడాకారులు 8919885111కు సంప్రదించాలని అన్నారు.

# పెద్దపల్లి వార్త

## సిఎం కెసిఆర్‌కు రాష్ట్రంలో ఎదురు లేదు

**- రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్**

గోదావరిఖని, ప్రభాతవార్త.



సిఎం కెసిఆర్‌కు తెలంగాణలో ఎదురు లేదని, రాష్ట్రంలో బిఆర్ఎస్ బలమైన రాజకీయ శక్తిగా ఎదిగిందని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. శుక్రవారం 12వ డివిజన్‌కు చెందిన 20 మంది యువకులు సంతోష్, భగత్‌సింగ్, నరేష్, రమేష్, వెంకన్న, వెంకటేష్, తిరుపతి, సదానందం, బిఆర్ఎస్ నాయకులు బొడ్డు రవీందర్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే కోరుకంటి చందర్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. మూడవ సారి బిఆర్ఎస్‌ను అధికారంలోకి తీసుకు రావడానికి కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు కౌశిక హరి తదితరులున్నారు.

## ఇన్సూరెన్స్ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**

చందుర్తి, ప్రభాతవార్త.



బ్యాంక్ ఖాతాదారులు ఇన్సూరెన్స్ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. చందుర్తి మండలం సనుగుల గ్రామానికి చెందిన గుగులోతు రవి వేములవాడ గాయత్రి కో ఆపరేటివ్ బ్యాంక్‌లో ఖాతా ఉండగా, ప్రమాదవశాత్తు రవి మృతి చెందగా, మృతుని భార్య సునీతకు లక్ష రూపాయల ఇన్సూరెన్స్ చెక్కును జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ అఖిల్ మహాజన్ మాట్లాడుతూ గాయత్రి బ్యాంక్ వారు పేద ప్రజలకు సేవలు అందించడం అభినందనీయమని అన్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలు తప్పకుండా ఖాతా కలిగి ఉండి, ఇన్సూరెన్స్ సౌకర్యం పొందాలని అన్నారు. తద్వారా ప్రమాదాలు జరిగినప్పుడు ఆర్థిక సహాయం అందుతుందని అన్నారు. గాయత్రి బ్యాంక్ ఎటిఎంలో అన్ని వేళల్లో డబ్బులను ఉంచడం అభినందనీయమని అన్నారు. గాయత్రి బ్యాంక్ ఎజిఎం వంశీ కృష్ణ మాట్లాడుతూ గాయత్రి బ్యాంక్ అన్ని వేళల్లో ప్రజలకు సేవా కార్యక్రమాలు అందిస్తుందని అన్నారు. బంగారు ఆభరణాలపై తక్కువ వడ్డీకే రుణాలను అందిస్తుందని అన్నారు. గ్రామాల్లో మైక్రో బ్యాంక్ సేవలను కూడా అందిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్రాంచి మెనేజర్ గజేంద్ర, సిబ్బంది పాల్గొన్నారు.

## కట్ట లింగంపేటలో బతుకమ్మ చీరల పంపిణీ

చందుర్తి, ప్రభాతవార్త.

చందుర్తి మండలం కట్టలింగంపేట గ్రామంలో శుక్రవారం బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఆడపడుచులకు అందజేస్తున్న బతుకమ్మ చీరలను గ్రామ సర్పంచ్ ఏనుగుల జమున పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ తొత్తల్ల వర్ష రాములు, మార్కెట్ కమిటీ చైర్మన్ ఏనుగుల శ్రీనివాస్, ఎంపిటిసి పెగ్గర్ల రమేష్ రావు, పంచాయతీ కార్యదర్శి అనిల్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# పంట నష్టపరిహారం చెల్లించాలని అన్నదాతల రాస్తారోకో

**- ఆరునెలలు గడిచిన అందని నష్టపరిహారం**
**- రొడ్డెక్కిన రైతన్న**
**- సంఘీబావం ప్రకటించిన కాంగ్రెస్, బిఎస్పీ**

చొప్పదండి ప్రభాతవార్త:

రాష్ట్ర ముఖ్యమంత్రి నష్టపోయిన పంటలకు ఎకరానికి పదివేల రూపాయల నష్టపరిహారం ప్రకటించిన నేటి వరకు రైతుల ఖాతాల్లో ఒక్క రూపాయి కూడా జమ కాలేదని అన్నదాతలు అందోళన చెంది తక్షణమే నష్టపరిహారం చెల్లించాలని చొప్పదండి పట్టణంలోని గుమ్లాపూర్ ఎక్స్ రోడ్ వద్ద రాస్తారోకో నిర్వహించారు. మార్చి నెలలో కురిసిన వడగండ్ల వర్షం కారణంగా చొప్పదండి మండలంలో పచ్చిమిర్చి, మొక్కజొన్న పంటవేసిన రైతులు తీవ్రంగా నష్టపోయారని పలుమార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లినప్పటికి ఎలాంటి స్పందన లేకపోవడంతో అన్నదాత అక్రోశం చెంది బారీ రాస్తారోకోకు పునుకున్నారు. సుమారు రెండు గంటలకు పైగా రైతులు రాయపట్నం జాతీయ రహదారిపై బైఠాయించి ప్రభుత్వంపై తీవ్రస్థా యిలో వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్బంగా కాంగ్రెస్ పార్టీ, బిఎస్పీ పార్టీ నాయకులు రైతులు చేపడుతున్న రాస్తారోకో ఆందోళన కార్యక్రమానికి వారు పూర్తి మద్దతును ప్రకటించి రాస్తారోకోలో పాల్గోన్నారు. ఈ సందర్బంగా కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి మేడిపల్లి సత్యం మాట్లాడుతూ ఆరునెలల క్రితం కురిసిన వడగండ్ల వర్షాలకు దెబ్బతిన్న పంటలకు రాష్ట్ర ప్రభుత్వం నష్ట పరిహారం ఇవ్వకపోవడం వల్ల రైతులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని ఆవేదన చెందారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ డిసిసి ప్రెసిడెంట్ కొమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, మండలశాఖ అద్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, పట్టణశాఖ అద్యక్షులు ముద్దం తిరుపతి గౌడ్, జిల్లా కిసాన్ సెల్ అద్యక్షులు పురం రాజేశం, నాయకులు పెరుమండ్ల గంగయ్య, మునిగాల రాజేందర్,



నిజానపురం చందు, గోస్కుల కొమురెల్లి, పెద్ది శ్రీనివాస్, సంబోజి సునిల్, కనుమల్ల రాజశేఖర్, బత్తిని తిరుపతి, తోట కరుణాకర్, పురంచింటూ, బిఎస్పీ నియోజక వర్గ ఇంచార్జీ కొంకటి శేఖర్, రైతు సంఘం అద్యక్షులు గుర్రం రవీందర్ రెడ్డి, రైతులు నూనె శేఖర్, రాజన్నల తిరుపతి, నిట్టు శ్రీనివాస్, పెద్ది వీరేశం, నూనె చందు, ఒగ్గు లింగయ్య ఎ1 రెడ్డి, కొత్త రవీందర్ రెడ్డి, ముత్యాల వెంకట్‌రెడ్డి, రాజేశ్వర్ రెడ్డి, గోస్కుల కొమురయ్య, అమరగొండ శ్రీనివాస్, ఒగ్గు శ్రీనివాస్, కనుకయ్య, దెవెందర్ రెడ్డి, తదితరులు పాల్గోన్నారు.

# తెలంగాణలో అధికారంలోకి రానున్నది కాంగ్రెస్‌పార్టీ

**నియోజకవర్గ ఇంచార్జీ మేడిపల్లి సత్యం**

గంగాధర ప్రభాతవార్త:



రానున్న అసెంబ్లి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీదే అధికారమని టిపిసిసి అధికార ప్రతినిధి మేడిపల్లి సత్యం అన్నారు. ఈ మేరకు గంగాధర మండలంలోని ర్యాలపల్లి చర్లపల్లి (ఆర్) గ్రామంలో గడప గడపకు కాంగ్రెస్ పార్టీ కార్యక్రమం చెపట్టారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ 2004 ఆనాటి కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి స్వర్గీయ రాజశేఖర్ రెడ్డి 108 సేవలు, ఆరోగ్య శ్రీ, ఫీజు రియంబర్స్ మెంట్, పెన్షన్, రుణమాఫీ, వంటి ప్రజా సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారని అన్నారు. సిఎం కెసిఆర్ ఇచ్చిన ఏ ఒక్క హామీ కూడా ఇప్పటివరకు నెరవేర్చలేదని డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు, దళితులకు మూడెకరాల భూమి, పేదలకు ఇండ్ల స్థలాలు, ఏకకాలంలో రుణమాఫీ, నిరుద్యోగభృతి వంటి హమీలను సిఎం కెసిఆర్ మర్చిపోయారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఆరు గ్యారంటీలు అమలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గంగాధర మండల కాంగ్రెస్ పార్టీ అద్యక్షులు పురమల్ల మనోహర్, రామిడి రాజిరెడ్డి, కాదరి మల్లేశం, బుర్గు గంగన్న, గంగాధర సుదర్శన్, చక్రపాణి, రాచమల్ల భాస్కర్, వీరేశం, యుగ్నేష్, అశోక్, గరిగంటి కరుణాకర్, సాగర్, తిరుపతి, మహేష్, దోర్నాల శ్రీనివాస్ రెడ్డి, తాళ్ల లక్ష్మణ్, హుస్సెన్, షాదుల్ల, శ్రావణ్‌రావు, మంత్రి మహేందర్, తోట కరుణాకర్, కరీం, తదితరులు పాల్గోన్నారు.

# జమ్మికుంటలో బతుకమ్మ చీరల పంపిణీ చేసిన మున్సిపల్ చైర్మన్

జమ్మికుంట, ప్రభాత వార్త:



తెలంగాణ ఆడపడుచులకు సిఎం కేసీఆర్ పెద్దన్న అని మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు అన్నారు. సిఎం కేసీఆర్ తెలంగాణ ఆడపడుచులకు బతుకమ్మ పండుగ కానుకగా అందిస్తున్న బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని జమ్మికుంట మున్సిపల్ పరిధీలోని పలు వార్డులలో మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు శుక్రవారం ప్రారంభించారు. పలు వార్డులలోని ఆడపడు చులకు బతుకమ్మ చీరలను మున్సిపల్ చైర్మన్, వార్డు కౌన్సిలర్ల చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆడబిడ్డల కళ్ళల్లో సంతోషం చూడాలన్నదే సిఎం కేసీఆర్ లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు శ్రీపతి నరేష్ గౌడ్, పొనగంటి సారంగం, పిట్టల శ్వేత రమేష్, బిట్ల మోహన్, వార్డు ఆఫీసర్ స్వాతి, పలు వార్డుల మహిళలు తదితరులు పాల్గొన్నారు.

**బతుకమ్మ చీరలు పంపిణీ చేసిన మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ స్వప్న**

జమ్మికుంట మున్సిపల్ పరిధీ లోని కొత్తపల్లిలో మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ దేశిని స్వప్న కోటి, వార్డు కౌన్సిలర్లతో కలిసి బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అదే విధంగా 8,9,10 వార్డులలో పిఏసిఎస్ చైర్మన్ పొనగంటి సంపత్, వార్డు కౌన్సిలర్లు బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు దేశిని రాధా సదానందం, ఎలగందుల స్వరూప శ్రీహరి, పొనగంటి విజయ లక్ష్మి మల్లయ్య, పొనగంటి రాము, పొన్నగంటి శ్రీలత సంపత్, ఆర్‌పిలు జేరిపోతుల సృజన, ఎండి. అబేదా భాను, వార్డు ఆఫీసర్ మధుసూదన్, డీలర్ వెంకటేశ్వర్లు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# కూలీల బిడ్డలు మహిళా కానిస్టేబుల్స్‌గా ఎంపిక

వీణవంక, ప్రభాత వార్త:

రాష్ట్ర ప్రభుత్వం బుధవారం విడుదల చేసిన పోలీస్ కానిస్టేబుల్స్ ఫలితాల్లో వీణవంక మండల కేంద్రానికి చెందిన అంగిడి తిరుపతి మేస్త్రీగా పనిచేస్తూ కూతురు అనూషను చదివించడంతో సివిల్ కానిస్టేబుల్ గా అదే విధంగా మండలం లోని కనపర్తి గ్రామానికి చెందిన ముత్యాల హుస్సేన్ క్షౌర వృత్తి చేసుకుంటూ తన కూతురు బిటెక్ పూర్తి చేయించడంతో పోలీస్ కానిస్టేబుల్ పోటీ పరీక్ష వ్రాసి మొదటిసారిగా సివిల్ ఎంపిక కావడంతో వారి తల్లిదండ్రులు ఆనందంగా ఉంద న్నారు.





# స్పోర్ట్స్‌కిట్‌లను అందించిన ఎంపిపి

ప్రభాతవార్త, ఇల్లందకుంటః

ఇల్లందకుంట మండల కేంద్రంలో శుక్రవారం ఎంపిపి సరిగొమ్ముల పావని వెంకటేష్ మండలంలోని అన్ని గ్రామాల యువకులకు స్పోర్ట్స్ కిట్‌లను అందించారు. ఈ దసరా సెలవులలో సెల్‌ఫోన్‌లతో కాలక్షేపం చేయకుండా వారికి క్రీడల పట్ల ఆసక్తిని పెంచి మానసిక ఒత్తిడిని తగ్గించి వారు ఆరోగ్యంగా ఉండడానికి క్రీడలు తోడ్పడతాయని అన్నారు. వీటిని ఆయా గ్రామ పంచాయితీ కార్యాలయాలలో పంచాయితీ కార్యదర్శుల పర్యవేక్షణలో ఉంచబడతాయని, ఈ కిట్స్ కావలసిన యువకులు వారి గ్రామ పంచాయితీల నుండి వారి వివరాలను నమోదుచేసి తీసుకోవలసి ఉంటుందని ఆటల అనంతరం మరల ఈ కిట్స్‌ను పంచాయితీ కార్యదర్శులకు అప్పగించాల్సి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపివో వెంకటేశ్వర్లు, సర్పంచులు, ఎంపిటీసీలు, పంచాయితీ కార్యదర్శులు, బీఆర్ఎస్ నాయకులు, యువకులు పాల్గొన్నారు.

# చొప్పదండి వార్త



## ఉద్యోగ జీవితంలో గుర్తింపును పొందాలి

**- ఎస్సై ఉపేంద్రచారి**

చొప్పదండి ప్రభాతవార్త:



ఉద్యోగం పొందిన ప్రతి ఒక్కరూ వారి ఉద్యోగ జీవితంలో నీతి నిజాయితిలతో వ్యవహరించి గుర్తింపును పొందాలని ఎస్సై ఉపేంద్రచారి అన్నారు. ఈ మేరకు మండల పరిధిలోని కొలిమికుంట గ్రామంలో సత్తు తిరుపతి, చొక్కల్ల మహేష్ అనే యువకులు పోలీస్‌శాఖలో కానిస్టెబుల్ ఉద్యోగానికి ఎంపిక కావడంతో గ్రామ సర్పంచ్ తాళ్లపల్లి సుజాత శ్రీనివాస్ గౌడ్ ఆద్వర్యంలో వారిని ఘనంగా సన్మానించగా ఎస్సై అథితిగా హజరై మాట్లాడారు. నేటి పోటి ప్రపంచంలో యువత కష్టపడి కాకుండా ఇష్టపడి చదువుకుని ఉద్యోగాలను సంపాదించుకుని కన్నతల్లిదండ్రుల ఉపాధ్యాయుల కు కీర్తిని తీసుకురావాలని సూచించారు.ఎంపిటిసి తోట కోటేష్, ఉపసర్పంచ్ సత్తు తిరుపతి, వార్డు సభ్యులు ఆకుల సురేష్, సత్తు తిరుపతి, కో ఆప్షన్ పైడి మహేష్, బిఆర్ఎస్అద్యక్షులు మల్యాల మహేందర్, మాజీ సర్పంచ్ చొక్కాల కనుకయ్య, మార్కెట్ డైరెక్టర్ చొక్కాల తిరుపతి, నాయకులు మాచర్ల రమేష్, తోట రాజయ్య, ఎగోలపు రాజు, ఆవుల వెంకన్న, రవి, శ్రీనివాస్, మదు, సంజీవ్, రమేష్, తదితరులు పాల్గోన్నారు.

## ప్రభుత్వ పాఠశాలకు వాటర్ ఫ్యూరిఫైడ్ వితరణ

చొప్పదండి ప్రభాతవార్త:



మండల పరిధిలోని రాగంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు మినరల్ వాటర్ సౌకర్యాన్ని కల్పించాలనే ఉద్దేశంతో అదే గ్రామానికి చెందిన చల్లూరి శారద గంగాధర్ దంపతుల కుమారులు సిద్దార్థ డా. కృతార్థలు 30వేల రూపాయల విలువ చేసే 200 లీటర్ల కెపాసిటి గల వాటర్ ఫ్యూరిఫైర్‌ను అందజేశారు. విద్యార్థులు పోషక లవణాలు కలిగిన నీటిని తాగి ఆరోగ్యంగా ఉండాలనే సంకల్పంతో ప్రభుత్వ పాఠశాలకు వితర ణగా అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎం. లచ్చయ్య, పాఠశాల చైర్మెన్‌దీకొండ సురేష్, ఉపాధ్యాయులు సావిత్రి దేవి, శ్రీనివాస్,గంగేశం, నర్సయ్య, వెంకటరామిరెడ్డి, అహ్మద్‌ఖాన్, ప్రమీలదేవి, సత్యానందం, తదితరులు పాల్గోన్నారు.

## బతుకమ్మ చీరల పంపిణీ చేసిన ఎంపిపి

వీణవంక, ప్రభాత వార్త:



వీణవంక మండలంలోని దేశాయిపల్లి గ్రామానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా కొనసాగిస్తున్న దసరా, బతుకమ్మ చీరలు, వాలీబాల్, స్పోర్ట్స్ కిట్లు పంపిణీకి ముఖ్య అతిధిగా ఎంపిపి ముసిపట్ల రేణుక తిరుపతి రెడ్డి తో పాటు గ్రామ సర్పంచ్ గాలేటి జ్యోతి సురేందర్ రెడ్డిలు ముఖ్య అతిధిగా హజరై పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నల్ల తిరుపతి రెడ్డి, వార్డు సభ్యులు, మహిళలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ ప్రభుత్వంతోనే కుల సంఘాలు బలోపేతం అయ్యాయి

వేములవాడ, ప్రభాతవార్త.

బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వంతోనే రాష్ట్రంలో కుల సంఘాలు బలోపేతం అయ్యాయని, కుల సంఘాల అభివృద్దే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజక వర్గ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనర్సింహా రావు అన్నారు. శుక్రవారం వేములవాడ పట్టణంలోని సంగీత నిలయంలో ఏర్పాటు చేసిన ఓ కార్యక్రమంలో ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్‌బాబుతో కలిసి వివిధ కుల సంఘాల సభ్యులకు స్థల కేటాయింపు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా చల్మెడ మాట్లాడుతూ వేములవాడ నియోజక వర్గం అన్ని అభివృద్ధి చెందడంలో మాజీ ఎమ్మెల్యే రమేష్‌బాబుల కృషి ఎంతో ఉందని, మెట్ట ప్రాంతమైన వేములవాడకు ఎత్తిపోతల పథకంతో సాగునీరు అందించిన గొప్ప చరిత్ర చెన్నమనేని కుటుంబానిదేనని కొనియాడారు. అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థి అయిన తనను భారీ మెజారిటీతో గెలిపిస్తే, నియోజక వర్గాన్ని అభివృద్ధి పథంలో మరింత ముందుకు తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. అంతకు ముందు వేములవాడ అర్బన్ మండలంలోని చీర్లవంచ ఆర్అండ్ఆర్ కాలనీలోని ప్రభుత్వ పాఠశాలలో సిఎం బ్రేక్ ఫాస్ట్ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే రమేష్‌బాబుతో కలిసి



ప్రారంభించారు. ఈ సందర్భంగా చల్మెడ విద్యార్థులకు స్వయంగా వడ్డించి, వారితో కలిసి తిన్నారు. అనంతరం స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులతో కలిసి బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ నేపథ్యంలో రమేష్ బాబు మాట్లాడుతూ ఇంతటి చక్కటి కార్యక్రమాల్లో చల్మెడ పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని, త్వరలో జరుగబోయే ఎన్నికల్లో ఆయనను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.

# వేములవాడ వార్త

## కెసిఆర్ బ్రేక్ ఫాస్ట్ పథకం ప్రారంభం

**- విద్యార్థులతో కలిసి బ్రేక్ఫాస్ట్ చేసిన ఎమ్మెల్యే రమేష్ బాబు, బిఆర్ఎస్ అభ్యర్థి చల్మెడ లక్ష్మీనర్సింహా రావు**

వేములవాడ, ప్రభాతవార్త.



రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన విద్యార్థులకు అల్పాహార పథకాన్ని వేములవాడ అర్బన్ మండలం చీరవంచ ప్రభుత్వ పాఠశాలలో శుక్రవారం ఎమ్మెల్యే రమేష్‌బాబు ప్రారంభించారు. విద్యార్థులతో కలిసి ఎమ్మెల్యే అల్పాహారం తిని, కాసేపు ముచ్చటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ నెల 26వ తేదీ నుంచి రాష్ట్రంలోని 24లక్షల మంది విద్యార్థినీ, విద్యార్థులకు రోజుకు ఒక వైరెటీ అల్పాహారం అందిస్తారని తెలిపారు. త్వరలోనే ముందు గ్రామాలకు 14 కోట్ల నష్టపరిహారం అందిస్తామని అన్నారు. మహిళలకు బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీ నర్సింహ రావు, జడ్పిటిసిలు, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరికలు

**-- పార్టీలోకి ఆహ్వానించిన మాజీ ఎమ్మెల్యే విజ్జన్న**

ఓదెల, ప్రభాత వార్త:

ఓదెల మండలం జీలకుంట గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు 35 మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు. పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే, టిపిసిసి ఉపాధ్యక్షులు చింతకుంట విజయ రమణ రావు, మాజీ ఎమ్మెల్యే బిరుదు రాజమల్లు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన తెలంగాణ ఉద్యమకారులు బిఆర్ఎస్ పార్టీ నాయకులు పెరుమాండ్ల ఐలయ్య, జున్నుతుల రవీందర్ రెడ్డి, వంగల రాజిరెడ్డి, దొండపాటి సమ్మిరెడ్డి, దొడ్డిపల్లి రాజయ్య, మూల రవి గౌడ్, దొండపాటి గోపాల్ రెడ్డి, కొండం సంపత్ రెడ్డి, దొడ్డిపల్లి కుమార్, దొడ్డిపల్లి రాంచందర్, చింతిరెడ్డి సుధాకర్ రెడ్డి, రాసపల్లి ఓదెలు, తుమ్మెటి మహేందర్ రెడ్డి, నీల సమ్మయ్య, వంగల రవీందర్ రెడ్డి, వంగల రాజిరెడ్డి, సుంకరి అనిల్ రెడ్డి, కోరే తిరుపతి, దండు రాజయ్య, దొడ్డిపల్లి అశోక్, ఎగ్గిడి సమ్మయ్య, అగ్గి రాంచందర్, కంది రాజిరెడ్డి, ఆళ్ళ రాజమల్లారెడ్డి, గుజ్జుల రాజిరెడ్డి, పోచంపల్లి మొండయ్య, పోచంపల్లి రాములు, పోచంపల్లి నర్సయ్య, కర్ర జైపాల్ రెడ్డి, దొండపాటి రాజేందర్ రెడ్డి, బంగారి మల్లేష్ తో పాటు తదితరులు కాంగ్రెస్ పార్టీలో చేరారు.



వారందరికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి మాజీ ఎమ్మెల్యే ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... పెద్దపల్లి నియోజకవర్గంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయడం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో రాగిడి రవీందర్ రెడ్డి, కట్కూరు సమ్మిరెడ్డి, శంగొంద బ్రహ్మచారి, పడల రాజు, వంగ శ్రీనివాస్ గౌడ్, అల్ల సుమన్ రెడ్డి, కాకణాల భాస్కర్ రెడ్డి, సిరేష్టి రాహుల్, శ్రీధర్, సుధీర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## అభివృద్ధిపనులకు శంకుస్థాపన చేసిన సుడా చైర్మన్ జివిఆర్

**సదాశివపల్లిలో రూ.85లక్షలతో సిసిరోడ్డు, డ్రైనేజీ నిర్మాణం**

మానకొండూర్, ప్రభాతవార్త :



సదాశివపల్లిలో పలు అభివృద్ధి పనులకు సుడా చైర్మన్, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జివి.రామకృష్ణారావు శుక్రవారం శంకుస్థాపన చేశారు. సదాశివపల్లిలో 400మీటర్ల సీసీరోడ్డు, రోడ్డుకు ఇరువైపుల సైడ్ డ్రైన్స్ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.85లక్షల రూపాయలు నిధులు మంజూరుచేయగా పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా జివిఆర్ మాట్లాడుతూ కరీంనగర్ పట్టణం అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ రూ.133కోట్ల రూపాయలు మంజూరు చేయగా అందులో భాగంగా సదాశివపల్లిలో అభివృద్ధి పనులను రూ.85లక్షల రూపాయలతో చేపట్టామని తెలిపారు. ప్రజలు సంక్షేమం కోసం పాటుపడే బిఆర్ఎస్ పార్టీకే రాబోయే రోజుల్లో ప్రజలు మద్దతు తెలపాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ తాళ్లపల్లి శేఖర్‌గౌడ్, ఎంపీపీ ముద్దసాని సులోచనశ్రీనివాస్‌రెడ్డి, కార్పోరేటర్ ఆకుల పద్మప్రకాష్, మానకొండూర్ రైతుసమితి అధ్యక్షుడు నామాల శ్రీనివాస్, సొసైటీ డైరెక్టర్ కొమ్ముల కరుణాకర్‌రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు సింగిరెడ్డి సంపత్‌రెడ్డి, సింగిరెడ్డి అనంతరెడ్డి, రామిడి చుక్కయ్య, ఆకుల ఉదయ్, పతెం మహేందర్, సింగిరెడ్డి భాస్కర్‌రెడ్డి, బోడ నర్సింహారెడ్డి, అట్టేపల్లి శ్రీనివాస్, మాచర్ల భాస్కర్, శకీమీర్, గాలిపెల్లి పోచయ్య, చిలుక నరేందర్, చిలుక శేఖర్, గుర్రం కిరణ్‌గౌడ్, దండుబోయిన శేఖర్ పాల్గొన్నారు.

# గడప గడపకు కాంగ్రెస్

**- వేములవాడ పట్టణం 25వ వార్డులో ఆది శ్రీనివాస్ ఇంటింటి ప్రచారం**

వేములవాడ, ప్రభాతవార్త.



కెసిఆర్ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా పథకాలతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నాడని రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆది శ్రీనివాస్ అన్నారు. వేములవాడ పట్టణంలోని 25వ వార్డులో శుక్రవారం గడప గడపకు కాంగ్రెస్ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని అన్నారు. ప్రజలు కాంగ్రెస్ వైపు చూస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ 6 అంశాలను ప్రజలకు వివరిస్తూ కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు చిలుక రమేష్, తూం మధు, రాకేష్ పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన జివిఆర్

మానకొండూర్, ప్రభాతవార్త :



మండల పరిధిలోని కొండపల్కల గ్రామ మాజీ ఉపసర్పంచ్ నల్లగొండ కొమురయ్య తండ్రి భద్రయ్య, కొండపల్కల లింగయ్య, సదాశివపల్లిలో మాజీ సర్పంచ్ కందుకూరి వెంకటస్వామి తల్లి మల్లమ్మ, లింగాపూర్ మాజీ సర్పంచ్ రామారావు వివిధ కారణాలతో మృతిచెందారు. శుక్రవారం బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జివి.రామకృష్ణారావు బాధిత కుటుంబాలను పరామర్శించి సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ శేఖర్‌గౌడ్, మానకొండూర్ సర్పంచ్ పృథ్వీరాజ్, మాజీ ఎంపీటీసీ జనగం శంకర్, దండబోయిన శేఖర్, గుర్రం కిరణ్, ఆడప శ్రీనివాస్, సాదినేని సుధాకర్, బొల్లం శ్రీనివాస్, నల్లగొండ తిరుపతిగౌడ్, నామాల శ్రీనివాస్, కొమ్ముల కర్ణాకర్‌రెడ్డి, సంపత్‌రెడ్డి, బొంగోని రేణుక, దాసరి రాజు, శ్రీనివాస్, బండి సంపత్, తోట రమేష్, నాయకులు పాల్గొన్నారు.

## అతిథి అధ్యాపక పోస్టులకు ధరఖాస్తుల ఆహ్వానం

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

జిల్లా కేంద్రంలోని ఎస్‌కెఎన్‌ఆర్ ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో ఖాళీగా అతిథి అధ్యాపక పోస్టులకు అర్హులైన అభ్యర్థుల నుండి ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డా.అరిగెల అశోక్ ఒక ప్రకటనలో తెలియజేశారు.కళాశాలలో కామర్స్ 02,కంప్యూటర్స్ 01,ఆంగ్లం 02,తెలుగు 02,పోస్టులు ఖాళీగా ఉన్నట్లు పేర్కొన్నారు.ఇందుకు గాను పిజిలో ఓసి,బిసి అభ్యర్థులు 55 శాతం మార్కులు,ఎస్సీ,ఎస్టీ అభ్యర్థులు 50 శాతం మార్కులు కలిగి ఉండి నెట్/సెట్/పిహెచ్డీ ఉన్న అభ్యర్థులకు ప్రాధాన్యత ఇవ్వబడునని తెలియజేశారు.బోధనానుభవం ఉన్న అభ్యర్థులకు వెయిటేజి ఇవ్వబడునని అన్నారు.ఇందుకు గాను అర్హులైన అభ్యర్థులు ఈనెల 10 తేది సాయంత్రం 4.30 గంటలలోగా 11వ తేది ఉదయం 10 గంటలకు ధరఖాస్తుల పరిశీలన కొరకై ఒరిజినల్ ధృవపత్రాలతో హాజరు కావాలని కోరారు.వివరాలకై 9885588419,9951043660.

# గృహలక్ష్మి పథకంతో పేదింటి కళ సహకారం

గంభీరావుపేట, ప్రభాతవార్త:

రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రవేశపెట్టిన గృహలక్ష్మి పథకంతో పేదింటి కళ సహకారం కానున్నట్లు గ్రామ సర్పంచ్ ఏనుగు కేశవరావు అన్నారు. శుక్రవారం గంభీరావుపేట మండలం కోళ్లమద్ది గ్రామంలో గృహలక్ష్మి పథకం కింద అర్హులైన లబ్ధిదారులకు పట్టాలు అందచేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గృహలక్ష్మి పథకంతో ఎన్నో ఏళ్లుగా ఇండ్లు లేని నిరుపేదల కళ సహకారం కానున్నట్లు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇంతటి బృత్తర కార్యక్రమం ముఖ్యమంత్రి అమలు చేయడం అభినందనీయమన్నారు. మొదటి విడతగా గ్రామంలోని ముగ్గురు లబ్ధిదారులకు పట్టాలు అందచేసినట్లు తెలిపారు. రెండవ విడతలో మరింత మంది లబ్ధిదారులకు పట్టాలు అందచేయనున్నట్లు పేర్కొన్నారు. ఇట్టి కార్యక్రమంలో ఉప సర్పంచ్



చాత్రబోయిన దేవరాజు, బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు గుండెల్లి దేవరాజులతో పాటు పలువురు నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా రాజిరెడ్డి

గంభీరావుపేట, ప్రభాతవార్త:

గంభీరావుపేట మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా బిచ్చల రాజిరెడ్డి శుక్రవారం నియమితులయ్యారు. నియామాక పత్రాన్ని మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షు ల ు మహ్మద్ హమీద్ చేతుల మీదుగా అందచేశారు. అదేవిధంగా కార్యదర్శిగా తుడుం ప్రశాంత్, లింగన్నపేట గ్రామశాఖ అధ్యక్షునిగా కాసా శ్రీనివాస్, ఎస్సీ సెల్ గ్రామశాఖ అధ్యక్షునిగా మహేష్‌ను నియమించగా వారి నియామాక పత్రాలను వారికి అందచేశారు. ఇట్టి కార్యక్రమంలో నాయకులు పంతం సురేష్, గంగి స్వామి, పాపగారా రాజుగౌడ్, ఎడబోయిన ప్రభాకర్, జంగం రాజు, మహేష్, లచ్చయ్యలతో పాటు పలువురు పాల్గొన్నారు.



# ఉచిత ధ్యాన శిక్షణ తరగతులను విజయవంతం చేయాలి

గంభీరావుపేట, ప్రభాతవార్త:

గంభీరావుపేట మండల కేంద్రంలో శనివారం నుండి ఏడు రోజుల పాటు నిర్వహించతలపెట్టిన ఉచిత ధ్యాన శిక్షణ తరగతులను విజయవంతం చేయాలని శిక్షణ తరగతి నిర్వాహకులు గాద యాదగౌడ్ పిలుపునిచ్చారు. శుక్రవారం మండల కేంద్రంలో జీబుజాత ద్వారా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని పిరమిడ్ స్పిరిచ్యువల్ సొసైటీస్ మూవ్‌మెంట్ ఆధ్వర్యంలో శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు వివరించారు. శనివారం నుండి మొదలుకొని ఏడు రోజుల పాటు మండల కేంద్రంలోని గాయత్రి గార్డెన్స్‌లో నిర్వహించనున్నట్లు తెలిపారు. సాయంత్రం 6గంటల నుండి 8గంటల వరకు ధ్యానంపై శిక్షణ ఇవ్వనున్నట్లు వెల్లడించారు. ధ్యానం వలన చక్కటి ఆరోగ్యం, వ్యాధి నిరోధక శక్తి, మనాసిక ఆందోళనలు, ఒత్తిడిలు తొలగి చక్కటి వనశ్శాంతి లభిస్తుందన్నారు. వృత్తి వ్యాపార, ఉద్యోగ రంగాలలో అపూర్వమైన ప్రగతి ఉండి, వైవాహిక జీవితానందాన్ని పొందే శక్తి సామర్థ్యాలు మరియు ఆత్మజ్ఞానం సంప్రాప్తిస్తుందని పేర్కొన్నారు. ధ్యాన శిక్షణ ద్వారా విద్యార్థులకు అద్భుతమైన జ్ఞాపకశక్తి ఏకాగ్రత, తెలివి, ప్రతిభ అభివృద్ధి చెంది మనకు అనేక జన్మలున్నాయని తెలియడంతో పాటు దివ్య చక్షువు ఉత్తేజితమవుతుండి, నేను దేహం కాదు ఆత్మను అని తెలుస్తుందన్నారు. ప్రతీ ఒక్కరు ఇట్టి సదావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# మేగా జాబ్‌మేళా విజయవంతం

గంభీరావుపేట, ప్రభాతవార్త:

మ్యాజిక్ బస్ ఇండియా పౌండేషన్ సహకారంతో శుక్రవారం గంభీరావుపేట మండల కేంద్రంలో కేజీ టు పీజీ క్యాంపస్‌లో నిర్వహించిన మేగా జాబ్ మేళా విజయవంతమయింది. కళాశాల ప్రిన్సిపాల్ విజయలక్ష్మి ఆధ్వర్యంలో మేగా జాబ్‌మేళా నిర్వహించారు. దాదాపు 110 మంది నిరుద్యోగులు జాబ్‌మేళాకు హాజరయ్యారు. జెన్‌ప్యాక్ కంపెనీలో 10 మంది, బీపీవో కంపెనీలో 27 మంది, బిజెడ్ ఫిన్సుర్వ్ ప్రవేట్ లిమిటెడ్ కంపెనీలో 23 మంది కలిపి మొత్తం 68 మంది నిరుద్యోగులు వివిధ కంపెనీలలో ఎంపికయినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. జాబ్‌మేళాలో వివిధ కంపెనీలకు చెందిన తిరుపతి, శ్రీదేవి, నితీష్‌గౌడ్, ఇస్మాయిల్ ఇశ్రారార్ షేక్‌లు ఇంటర్వ్యూలు నిర్వహించినట్లు పేర్కొన్నారు. జాబ్‌మేళా ద్వారా ఎక్కువ మంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు లభించడం హర్షనీయమని ఎంపికయిన విద్యార్థులను ప్రిన్సిపాల్ అభినందించారు. ఎంపికయిన వారికి నియామాక ఉత్తర్వులను అందచేశారు. ఇట్టి కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ పిట్ల దాస్‌లతో పాటు అధ్యాపక బృందం పాల్గొన్నారు.

# రెండవ విడత గొర్రెల పంపిణీకై రోడ్డెక్కిన యాదవులు

గంభీరావుపేట, ప్రభాతవార్త:



రెండవ విడత గొర్రెలు పంపిణీకై యాదవులు శుక్రవారం రోడ్డెక్కారు. పంపిణీలో జరుగుతున్న జాప్యాన్ని నిరసిస్తూ గంభీరావుపేట మండలం కోళ్లమద్ది గ్రామానికి చెందిన యాదవులు రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర యాదవ హక్కుల పోరాట సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కొక్కు దేవేందర్‌యాదవ్ మాట్లాడుతూ గ్రామానికి చెందిన 28 మంది యాదవులు రెండవ విడత గొర్రెలు తీసుకోవడానికి డీడీలు కట్టి మూడు నెలలుగా ఎదిరిచూస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల కోడ్ అమలయ్యే అవకాశాలుండగా రెండవ విడత గొర్రెలు వస్తాయో రావోనని లబ్ధిదారులు ఆందోళన చెందుతున్నారన్నారు. ధర్నా విషయం తెలుసుకున్న మండల పశు వైద్యాధికారి శ్రావణ్‌కుమార్ సంఘటన స్థలానికి వెళ్లి ఆందోళన నిర్వహిస్తున్న వారిని శాంతింపచేశారు.

రెండవ విడత గొర్రెల పంపిణీపై పశువైద్యాధికారి వివరణ

రెండవ విడత గొర్రెల పంపిణీ కార్యక్రమంపై మండల పశువైద్యాధికారి శ్రావణ్‌కుమార్‌ను వివరణ కోరగా మండల వ్యాప్తంగా 92 మంది యాదవులు గొర్రెలకై డీడీలు కట్టినట్లు తెలిపారు. మొదటి విడతగా 12 మంది లబ్ధిదారులకు గొర్రెలు అందచేసినట్లు, రెండవ విడతగా 12 మందికి త్వరలో అందించనున్నట్లు తెలిపారు. కోళ్లమద్ది గ్రామంలో ఒకే ఒక్కరు గొర్రెలకై డీడీ కట్టినట్లు వారికి కూడా పంపిణీ జరిపినట్లు వెల్లడించారు. రెండవ విడతలో డీడీలు చెల్లించకుండా కోళ్లమద్ది గ్రామానికి చెందిన యాదవులు ఎందుకు ఆందోళన నిర్వహిస్తున్నారో తెలియదన్నారు. ఈ రోజు డీడీలు కడుతాం రెండవ విడత కింద గొర్రెలు అందచేయాలని కోరడం సరైందికాదన్నారు.

# సిసి రోడ్ల నిర్మాణానికి రూ.50లక్షల నిధులు మంజూరు

ముత్తారం, ప్రభాతవార్త.

ముత్తారం మండలంలోని పలు గ్రామాల్లో సిసి రోడ్ల నిర్మాణానికి రూ. 50లక్షలు మంజూరు అయినట్లు మాజీ సింగల్ విండో డైరెక్టర్ నాగినేని జగదీశ్వర్ రావు తెలిపారు. ముత్తారంమండలంలోని గ్రామాలకు సిసి రోడ్లు లేక ఇబ్బందులు పడుతున్న ప్రజలను చూసి పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుకు తెలుపగా, స్పందించిన మంత్రి పెద్దపల్లి జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్ సహకారంతో మండలానికి 50లక్షల నిధులు మంజూరు అయినట్లు ఆయన తెలిపారు. ఇందులో ముత్తారంకు 10లక్షలు, అడవీ శ్రీరాంపూర్‌కు 5లక్షలు, ఓడేడుకు 5లక్షలు, కేశనపల్లికి 5లక్షలు, దరియాపూర్‌కు 5లక్షలు, హరిపురంకు 5లక్షలు, పోతారంకు 5లక్షలు, లక్కారంకు 5లక్షలు, సీతంపేటకు 5లక్షల రూపాయల నిధులు మంజూరు అయినట్లు తెలిపారు. నిధుల మంజూరికి సహకరించిన మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుకు, పెద్దపల్లి జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. నిధుల మంజూరుకు తన వంతు సహకారం చేసిన నాగినేని జగదీశ్వర్ రావుకు మండలంలోని పలు గ్రామాలకు చెందిన ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

ధర్మపురి వార్త

# ఉద్యోగాలు సాధించిన యువకులకు సన్మానం

ముత్తారం, ప్రభాతవార్త.



పోలీసు ఉద్యోగాలు సాధించిన ముత్తారం మండలానికి చెందిన యువకులను మాజీ ఎంపిపి, రైతు బంధు మండల అధ్యక్షులు అత్తె చంద్రమౌళి ఆధ్వర్యంలో శుక్రవారం సన్మానించారు. లక్కారం గ్రామానికి చెందిన దయ్యాల సంతోష్ ఎఆర్ కానిస్టేబుల్‌గా, బిడిద సాగర్ జైలు శాఖ కానిస్టేబుల్‌గా, మంథని అఖిల్ ఆర్మీలో ఉద్యోగానికి సెలెక్ట్ అయిన ట్రైనింగ్ చేసి, విధుల్లో చేరడానికి వెళ్తున్న సందర్భంగా వారికి ఘన సన్మానం చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ అత్తె లలిత, ఎంపిటిసి ఒద్ది తిరుమల తిరుపతి, ఉప సర్పంచ్ జంగ తిరుపతి రెడ్డి, వార్డు సభ్యులు స్వరూప సారయ్య, నరేష్, అయిలమ్మ, పోశాలు, గ్రామ శాఖ అధ్యక్షులు మాదాసి రమేష్, రైతు బంధు గ్రామ శాఖ అధ్యక్షుడు బర్ల కుమార్, కాసు సదానందం, బూడిద ప్రసాద్, మధునయ్య, శంకర్ తదితరులున్నారు.

# విద్యుత్ శాఖ నుంచి మంజూరైన రూ.5లక్షల చెక్కు అందజేత

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండలం అడవీ శ్రీరాంపూర్ గ్రామానికి చెందిన నాగుల సంతోష్ అనే యువకుడు గత ఏడాది విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందాడు. విద్యుత్ శాఖ నుంచి 5లక్షల రూపాయల చెక్కు మంజూరు అయ్యింది. ఈ సందర్భంగా పెద్దపల్లి జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్ చేతుల మీదుగా ఆ చెక్కును మృతుని తల్లి నాగుల లక్ష్మికి ఆయన అందజేశారు. అనంతరం మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి బిఆర్ఎస్ ప్రభుత్వం అండగా నిలుస్తుందని ఆయన అన్నారు.

# డ్రైవర్ నిర్లక్ష్యంతో నిండు ప్రాణం బలి

ఎలిగేడు,ప్రభాతవార్త :



పొట్ట కూటికోసం కాంట్రాక్టర్ వద్ద సూపర్వైజర్‌గా విధులు నిర్వహిస్తున్న పెద్దపల్లి లోని ఉదయనగర్‌కు చెందిన ఈర్ల అనిల్ 35 శుక్రవారం మృతి చెందాడు గ్రామస్థులు కథనం ప్రకారం మృతుడు పెద్దపల్లి నుండి లోకపేట డబల్ రోడ్డు నిర్మాణంలో భాగంగా విధులు నిర్వహిస్తున్న సమయంలో బ్లేడ్ బండితో మట్టిని చదును చేసే డ్రైవర్ నిర్లక్ష్యంతో బండిని రివర్స్ తీసుకురావడంతో ఈర్ల అనిల్ పై నుండి పోవడంతో మృతి చెందినట్లు తెలిపారు. జూలపల్లి పోలీసులకు సామాచారం తెలియక సంఘటన స్థలానికి చేరుకొని శవాన్ని పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతిపై ఎలాంటి ఫిర్యాదు అందలేదని జూలపల్లి పోలీసులు తెలిపారు.

# మత్స్యకారుల అభివృద్ధి కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు

మంథని - ప్రభాతవార్త

మత్స్యకారుల అభివృద్ధి సంక్షేమం కోసం బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని అదేవిధంగా చేపల పెంపకం పద్ధతులపైన వారికి శిక్షణా కేంద్రాలు ఏర్పాటుకు కృషిచేస్తామని జడ్పీ చైర్మన్ పుట్ట మధు అన్నారు. శుక్రవారం మంథనిలో ఆయన మత్స్యకారులకు చేప పిల్లలను ఆయన మున్సిపల్ చైర్‌పర్సన్ పుట్ట శైలజతో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్బ ంగా ఆయన మాట్లాడుతూ ముదిరాజ్, బెస్తా, బోయ సామాజిక వర్గాల ఆర్ధికాబివృద్ధి సాధించుకునే దిశగా గత 7 సంవత్సరాలుగా ప్రభుత్వం చేపపిల్లలను పంపిణీ చేస్తుందన్నారు. మత్స్యకారుల కోసం ప్రాజెక్టుల్లో చేపపిల్లలను పెంచి మత్స్యకారులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తుందన్నారు. చేపల పెంపకం ద్వార మత్స్యకారులకు జీవనోపాధి లభిస్తుందన్నారు. చేపలను పట్టడం పెంచటం లాంటి విషయాలపైన శిక్షణా కేంద్రాల ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు. మంథని ప్రాంతాన్ని తూర్పు గోదావరి జిల్లా లాగా అభివృద్ధి చేయటానికి తాను కృషిచేస్తానన్నారు. 14 గ్రామాల్లోని మత్స్యకారులకు 9.63లక్షల చేపపిల ్లలను పంపిణీ చేయటం జరుగుతుందన్నారు. చేపపిల్లల ఉత్పత్తులతో పాటు అదేస్తాయిలో ఎగుమతులు పెరుగాలన్నారు. చేపపిల్లల



పంపిణీలో జాప్యం జరుగకుండా చూస్తామన్నారు. మంథని పట్టణంలోని అన్ని చెరువుల్లో చేపపిల్లల పెంపకం జరిగేలా చూస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కొండ శంకర్, జడ్పీటీసీ తగరం సుమలత శంకర్‌లాల్, మత్స్యసహాకార సోసైటీ అద్యక్షుడు పోతరవేణ క్రాంతికుమార్, కౌన్సిలర్ నక్క నాగేంద్ర శంకర్‌తో పాటు మత్స్యకారులు పాల్గొన్నారు.

## పేదవారి ఆర్థిక భారం తగ్గించటానికి బ్రేక్‌ఫాస్ట్ పథకం అమలు

మంథని రూరల్ - ప్రభాతవార్త

పేదవారి ఆర్థిక బారం తగ్గించటానికి ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో బ్రేక్‌ఫాస్ట్ పథకాన్ని అమలు చేస్తుందని జడ్పీచైర్మన్ పుట్ట మధు అన్నారు. శుక్రవారం మండలంలోని కాకర్లపల్లి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో ఆయన బ్రేక్ ఫాస్ట్ పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులతో పాటు బ్రేక్‌ఫాస్టు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భవిష్యత్తు తరాలవారు బాగుండాలనే ఉద్దేశంతో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటున్న పేదవిద్యార్థులకు బ్రేక్‌ఫాస్ట్ పథకాన్ని ముఖ్య మంత్రి కెసిఆర్ ప్రారంభించారని ఆయన అన్నారు. ఇప్పటికే అంగన్‌వాడీ కేంద్రాల ద్వార చిన్నారులకు పౌష్టికాహారం అందించటం జరుగుతుందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు తెల్లవారుతే కూలీపనికి పోతారని వారి పిల్లలకు బ్రేక్‌ఫాస్ట్ చేయలేకపోతున్నారని దీనిని గుర్తించిన ప్రభుత్వం పాఠశాలల్లో బ్రేక్‌ఫాస్ట్ పథకాన్ని అమలు చేయటం ఎంతో సంతోషకరవతున్నారు. చిన్నారులకు ఈ వయసులో పౌష్టికాహారం అందిస్తే వారు భవిష్యత్తులో



ఆరోగ్యంగా ఉంటారన్నారు. పేదవారికి ఆర్థిక భారం తగ్గించటానికి రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో హనుమ నాయక్, ఎంపిడివో రమేష్, ఎంపిపి కొండ శంకర్, జడ్పీటీసీ తగరం సుమలత శంకర్‌లాల్, ఎంఇవో లక్ష్మితోపాటు ఉపాధ్యాయులు నాయకులు పాల్గొన్నారు.

## యువత ఆపదలో ఉన్నవారిని ఆదుకోవటం అభినందనీయం

కమాన్‌పూర్ - ప్రభాతవార్త

యువత అపదలో ఉన్నవారిని ఆదుకోవటం అభినందనీయమని కమాన్‌పూర్ ఎస్సై ్స బేతి రాములు అన్నారు. శుక్రవారం మండలంలోని గుండారం గ్రామానికి చెందిన రాచకోండ ప్రేమ్ గత సంవత్సర కాలంగా బ్రేయిన్ క్యాన్సర్‌తో పోరాడుతుండగా నిరుపేద కుటుంబానికి చెందిన ప్రేమ్ వైద్యం కోసం్జ అందించే క్రమంలో దురదృష్టవశాత్తు ప్రేమ్ మరణానంతరం ఆయన కుటుంబానికి అండగా నిలబడుతూ హెలి ్పంగ్ హ్యాండ్స్ సభ్యులందరు తమ సహయాన్ని రూ.1,13,700లను ఆయన కుటుంబసభ్యులకు అందించి ప్రేమ్‌కు నివాళులు అర్పించారు. కాగా ఈసహాయం ఎస్సై రాములు చేతులమీదుగా అందించారు. ఈ సందర్భంగా హెల్పింగ్ హ్యాండ్స్ అద్యక్షుడు నారగోని సతీష్, మాట్లాడుతూ ప్రేమ్ కుటుంబానికి ఆర్థిక సహయం అందించిన ప్రతి ఒక్కరికి ఆయన కృతజ్ఞ తలు తెలిపారు. జమ అయిన మొత్తం ప్రేమ్ కుమారుని పేర రూ.1,13,700 ఫిక్స్‌డ్ డిపాజిట్ చేయటం జరుగుతుందన్నారు. విధి



వంచించిన ప్రేమ్ కుటుంబాన్ని ఆదుకోవటానికి మానవత్వాన్ని బతికిస్తూ వీలైనంత ఆర్థిక సహాయం అందించే వారు 833233669నంబర్‌కు ఫోన్‌పే, గుగూల్‌పే ద్వార సహాయం అందించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో హెల్సింగ్ హ్యాండ్ అధ్యక్షుడు నారగోని సతీష , సీనియర్ జర్నలిస్టు జబ్బార్‌ఖాన్, మేడగోని విజయ, రెడ్డి చైతన్య, గడ్డం ప్రకాశ్, మల్యాల రమేష్, కొత్త పల్లి సతీష్, బుర్ర శ్రీనివాస్, వడ్లకొండ తిరుపతి, జంగిలి పోచాలు, కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

## పభుత్వ స్థలంలో నిర్మించిన అక్రమ కట్టడం కూల్చివేత

గోదావరిఖని, ప్రభాతవార్త.

రామగుండం కార్పొరేషన్ 1వ డివిజన్ హౌసింగ్ బోర్డు కాలనీలోని ప్రభుత్వ స్థలంలో నిర్మించిన అక్రమ కట్టడాన్ని పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు శుక్రవారం కూల్చివేశారు. రోడ్డు, రోడ్డు పక్కన ఖాళీగా ఉన్న ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించి నిర్మాణం చేస్తున్నారని వచ్చిన ఫిర్యాదు మేరకు కమీషనర్ ఆదేశాలతో పట్టణ ప్రణాళిక విభాగం అధికారి తిరుపతమ్మ సిబ్బందితో వెళ్లి జెసిబితో అక్రమ నిర్మాణం కూల్చివేశారు. అనుమతి లేకుండా ప్రభుత్వ స్థలంలో అక్రమ నిర్మాణాలు చేపట్టిన వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని కమీషనర్ సిహెచ్.నాగేశ్వర్ హెచ్చరించారు.

:

## మున్సిపల్ కార్మికుల సమ్మెను జయప్రదం చేయండి

మంథని - ప్రభాతవార్త

మున్సిపల్ కార్మికుల డిమాండ్ల సాధనకోసం ఈనెల 8నుండి చేపట్టనున్న సమ్మెను కార్మికులందరు విజయవంతం చేయాలని సిఐటియు జిల్లా కమిటీ సభ్యుడు బూడిద గణేష్ కోరారు. శుక్రవారం మున్సిపల్ కార్యాలయం ఎదుట ఆయన కార్మికులతో కలసి ధర్నా చేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడతూ మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని గత కొంత కాలంగా మున్సిపల్ కార్మికులు వివిధ రూపాల్లో ఆందోళనలు పోరాటాలు చేసినను ప్రభుత్వం పట్టించుకోలేదని ఆయన అన్నారు. సమస్యల సాదనకోసం ఈనెల 8నుండి రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ కార్మికులు నిరవదిక సమ్మెలోకి వెలుతున్నారని ఆయన తెలిపారు. మంథని పట్టణ ప్రజలు అర్థం చేసుకుని సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్ ్స యూనియన్ నాయకులు మల్లేష్, సింగారపు గట్టయ్య, బూడిద ఆశోక్, దేవేందర్, బాగ్య తదితరులు పాల్గొన్నారు.

# మంథని వార్త

## కాంగ్రెస్ ఫ్లెక్సీలను చింపివేసిన దుండగులు

మంథని - ప్రభాతవార్త

కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 6గ్యారెంటీ పథకాల హామి ఫ్లెకీ ్సని గురువారం రాత్రి గుర్తుతెలియన దుండగులు చింపివేయటం పట్ల కాంగ్రెస్ నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేయటంతో పాటు శుక్రవారం పాతపెట్రోల్ బంక్ చౌరస్తాలో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఫ్లెక్సీలు చింపినంత మా త్రాన ప్రజల గుండెల్లోని కాం గ్రెస్ పార్టీని తొలగించలేరని వారు పేర్కొన్నారు. మున్సిపల్ అనుమతి తీసుకుని తాము ఫ్లెక్సీని ఏర్పాటు చేశామని దీనిలో కాంగ్రెస్ పార్టీ 6గ్యారెంటీ పథకాల గురించి వివరించటం జరిగిందన్నారు. ఈ ఫ్లెక్సీను బిఆర్ఎస్ పారీ ్ట నాయకులు రాత్రి పూట చింపివేశారని వారు ఆరోపించారు. బిఆర్ఎస్ పార్టీకి ప్రజల్లో ఆదరణ లేకపోవటంతోనే పాదయాత్రలు చేశారని పాదయాత్రలకు స్పందన లేకపోవటంతోనే ప్రజలపైన కోపంతో కాంగ్రెస్ పార్టీ కటి ్టన ఫ్లెక్సీని చింపివేశారన్నారు. పాదయాత్రలో ప్రభుత్వ పథకాలపైన ఎక్కడికక్కడే ప్రజలు నిలదీశారన్నారు. మంథనిలో బిఆర్ఎస్ పార్టీ చేస్తున్న హత్యారాజకీయాలు, గుండా రాజకీయాలపైన కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ప్రజలకు వివరిస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ ఫ్లెక్సీ చింపిన దుండగలను వారివెనుక ఉన్నవారిని వెంటనే అరెస్టు చేయాలని వారు డిమాండ్ చేశారు. రాస్తారోకో మూలంగా మంథని కరీంనగర్, భూపాలపల్లి వైపు వెళ్లే వాహనాలు నిలిచిపోయాయి. ఎస్సై కిరణ్ సంఘటన స్తలానికి చేరుకుని రాస్తారోకోను విరమింపజేశారు.

## ప్రభుత్వ సంక్షేమ పథకాలు మాకు అందించండి

మంథని రూరల్ - ప్రభాతవార్త



ప్రభుత్వ సంక్షేమపథకాలు అర్హులైన దళితులకు అందలేదని తమకు ప్రభుత్వ పథకాలను అందించాలని గ్రామంలోని దళితవాడకు విద్యుత్ దీపాలు వెలగటం లేదని వీటి విషయంలో చర్యలు తీసుకోవాలని కోరుతూ మండలంలోని కాకార్లపల్లి గ్రామానికి చెందిన దళితులు శుక్రవారం జడ్పీ చైర్మన్ పుట్ట మధును కోరారు. కాకర్లపల్లి గ్రామంలో బ్రేక్‌ఫాస్ట్ కార్యక్రమాన్ని ప్రారంభించటానికి వచ్చిన సందర్భంగా గ్రామంలోని దళితులు తమ వీధిలో వీదిదీపాలను పెట్టడం లేదని ఎన్నిసార్లు అడిగినా పంచాయితీ పాలకవర్గం పటి ంచుకోవటంలేదని ఎంపిడివోను అడిగినా స్పందించటం లేదని వారు తెలిపారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గృహాలక్ష్మి, దళితబంధు గ్రామంలోని అర్హులైన దళితులకు రాలేదని ఉన్నవారికే అవి దక్కాయని వారు అన్నారు. రెండు నెలల నుండి దళిత వాడల్లో విద్యుత్ దీపాలు వెలగటం లేదని దీనితో దళితవాడలు చీకట్లో మగ్గుతున్నాయని తమ సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. దీనిపైన జడ్పీ చైర్మన్ పుట్ట మదు మాట్లాడుతూ వీదిదీపాలకు ఎంపిడివోకు సంబంధం ఉండదని గ్రామ సర్పంచ్ వాటిని ఏర్పాటు చేయాలని వీధిదీపాలను ఏర్పాటు చేసేవిధంగా చూస్తామన్నారు. అదేదవిధంగా గ్రామంలో అర్హులైన వారికి రెండవ విడుతలో దళితబంధు, గృహాలక్ష్మి పథకాల్లో ఎంపిక చేస్తామన్నారు.

## రచ్చపల్లి గ్రామ మహిళలకు బతుకమ్మ చీరల పంపిణీ

మంథని రూరల్ - ప్రభాతవార్త

బతుకమ్మ పండుగ సందర్బంగా మహిళలకు ప్రభుత్వం అందించే బతుకమ్మ చీరలను శుక్రవారం రచ్చపల్లి గ్రామంలోని మహిళలకు సర్పంచ్ కనవేన శ్రీనివాస ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. తెలంగాణ ఆడబిడ్డలకు కానుకగా అందిస్తున్న బతుకమ్మ చీరలను జడ్పీ చైర్మన్ పుట్ట మధు ఆదేశాల మేరకు పంపిణీ చేయటం జరిగిందన్నారు. గ్రామపంచాయితీ కార్యాలయంలో జరిగిన ఈ చీరల పంపిణీ కార్యక్రమంలో ఎంపిఇటిసి మిర్యాల ప్రసాదరావు, ఉపసర్పంచ్ గుర్రం సదానందం, వార్డు సభ్యులు

# నాలుగు హై లెవల్ వంతెనలు.. రూ.52 కోట్లు నిధులు







- మండలానికి తీరనున్న కష్టాలు - తొలుగనున్న వాహనదారుల ఇబ్బందులు
- సులభతరం కానున్న రవాణా మార్గాలు - నిధుల మంజూరు పై హర్షం వ్యక్తం చేస్తున్న ప్రజలు
- కేటీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే రమేష్‌బాబు

**కోనరావుపేట,ప్రభాతవార్త:** దీర్ఘకాలంగా వెంటాడుతున్న రవాణా కష్టాలు త్వరలోనే తొలుగనున్నాయి. వానకాలం వచ్చిందంటే చాలు మండల ప్రజలు ప్రయాణ ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుండేది. ప్రభుత్వ ఉత్తర్వులతో ప్రజల రవాణా కష్టాలు తీరి, ప్రయాణానికి సులభతరమైంది. కోనరావుపేట మండలంలో నాలుగు హై లేవల్ వంతెనల నిర్మాణానికి ప్రభుత్వం రూ.52 కోట్ల నిధులు మంజూరు చేస్తున్నట్లు ఉత్తర్వులను జారీ చేసింది. దీంతో ఏళ్లుగా ఎదురుచూస్తున్న మండల ప్రజల కల త్వరలో నేరవేరనున్నది. మూలవాగు పరివాహ్ గ్రామాల ప్రజలకు వానకాలం వచ్చిందంటే చాలు రవాణా ఇక్కట్లు తప్పేవి కావు. వానలు పూర్తిగా తగ్గే వరకు ఇతర గ్రామాలకు వెళ్లకుండా ఇంటికే పరిమితం అయ్యేవారు. ఇలా ప్రతి వానకాలం బిక్కుబిక్కుమంటూ జీవించే వారు. మూలవాగు పై నిర్మించిన కాజ్‌వేలు వరధ ఉధృతికి కొట్టుకుపోయి, వానకాలం వెళ్లిన తర్వాత తాత్కాలికంగా రోడ్డు వేసుకోని, ప్రయాణం చేసేవారు. కొన్ని సందర్భాల్లో కొట్టుకుపోయిన కాజ్‌వేల పై వెళ్లుతూ ప్రమాదాలకు గురైనా సంఘటనలు ఉన్నాయి. పలుమార్లు విఫక్షాల నాయకులు మూలవాగు పై వంతెనలు నిర్మాణాలను ఆందోళనలు, బైఠాయింపు కార్యక్రమాలు సైతం చేపట్టారు. ఈ కోనరావుపేట మండలం నుంచి నిజామాబాద్ జిల్లాకు వెళ్లె వారికి ప్రతి వానకాలం ఇబ్బందులు పడేవారు. ఆ సమయంలో పూర్తిగా బస్సులను అధికారులు నిలిపివేసేవారు. మరిమడ్ల, నిమ్మపల్లి, వట్టిమల్ల, బావుసాయిపేట, మామిడిపల్లి గ్రామాల ప్రజలు రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రానికి వెళ్లాలంటే వేములవాడ మీదుగా చుట్టూ తిరుగుతూ ప్రయాణా చేసేవారు. ఎట్టకేలకు ప్రభుత్వం స్పందించి, మండలంలో హైలేవల్ వంతెనలు నిర్మాణానికి నిధులు మంజూరు చేయడం పై మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మామిడిపల్లి–నిజామాబాద్ గ్రామాల మధ్య హై లెవల్ వంతెన కోసం రూ.16 కోట్లు, బావుసాయిపేట– వెంకట్రావుపేట హై లెవల్ వంతెన కోసం రూ.12 కోట్లు, వట్టిమల్ల–నిమ్మపల్లి గ్రామాల మధ్య హై లెవల్ వంతెన కోసం రూ.14 కోట్లు, కొండాపూర్ గ్రామం వద్ద పెంట వాగు పై రూ.10 కోట్లతో నిర్మాణానికి నిధులు మంజూరు చేసింది. వెంటనే పనుల నిర్మాణానికి టెండర్లను పిలిచి, పనులను త్వరగా ప్రారంభించి, వచ్చే వానకాలం వరకు పనులు పూర్తి చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.



### నిధులు మంజూరుకు కృషి చేసిన రమేష్‌బాబుకు ధన్యావాదాలు

**- మల్యాల దేవయ్య, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు**



కొంత కాలంగా మండల ప్రజలు మూలవాగు పై కాజ్‌వేలు కొట్టుకుపోయి ఇబ్బందులు పడుతున్నారు. వారి కష్టాలను చూసి, వాటి స్థానంలో హైలెవల్ వంతెనల నిర్మాణం కోసం నిధులు రూ.52 కోట్లు నిధుల మంజూరు చేయించిన వేములవాడ ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్‌బాబుకు ధన్యావాదాలు. మండల ప్రజలు ఎప్పటికి రమేష్‌బాబుకు రుణపడి ఉంటారు.

### ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తున్నాం

**-డా.చెన్నమనేని రమేష్‌బాబు, ఎమ్మెల్యే వేములవాడ నియోజకవర్గం**

ప్రజల తమ పై పెట్టుకున్న నమ్మకాన్ని నిలుబెట్టుకునేలా పాలన కొనసాగిస్తున్నాం. ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తున్నాం. కోనరావుపేట మండల ప్రజలకు హై లెవల్ వంతెనల నిర్మాణంతో పూర్తిగా రవాణా కష్టాలు తీరనున్నాయి. ఈ వంతెనల నిర్మాణానికి కృషి చేసిన మంత్రి కేటీఆర్, రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్‌కుమార్‌కు కృతజ్ఞతలు. త్వరలోనే వంతెనల నిర్మాణానికి టెండర్లు పిలిచి, ఆ ప్రక్రియ పూర్తి చేసి పనులు ప్రారంభించేలా కృషి చేస్తా.

## అంబేద్కర్ కొందరి వాడు కాదు అందరి వాడు

- ప్రతి ఒక్కరికీ సమాన హక్కులు అందాలని ఆశించిన వ్యక్తి అంబేద్కర్
- దళితుల పట్ల కెసిఆర్ తీసుకున్న నిర్ణయం ఒక విప్లవాత్మకం
- రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్



**గొల్లపల్లి,ప్రభాతవార్త:** భారత రాజ్యాంగ నిర్మాత,ప్రపంచ మేధావి,భారత రత్న,డా.బాబాసాహెబ్ అంబేద్కర్ కొందరి వాడు కాదని అందరి వాడని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ పేర్కొన్నారు.జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం దమ్మన్నపేట గ్రామంలో నూతన అంబ్కేదర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన రాష్ట్ర సంక్షేమ శాఖమంత్రి కొప్పుల ఈశ్వర్,పార్లమెంట్ సభ్యులు వెంకటేష్‌నేతలు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అన్ని వర్గాల అభ్యున్నతి కోసం అంబేద్కర్ రాజ్యాంగాన్ని రచించారని,అంబేద్కర్ అందించిన రాజ్యాంగాన్ని ఇప్పటికీ చాలా మంది అర్థం చేసుకోవడం లేదని,అంబేద్కర్ అంటే దళితులకు మాత్రమే రిజర్వేషన్లు తెచ్చాడని నమ్మేవారే ఎక్కువ,అంబేద్కర్ రచించిన రాజ్యాంగం దేశ ప్రజలందరి కోసం రాజ్యాంగాన్ని రచించారన్నారు.దేశంలోని బిసి,మహిళా,కార్మిక,విద్యార్థుల అన్ని వర్గాల వారి హక్కుల కోసం రాజ్యాంగం రచించబడిందన్నారు.జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు అమల్లోకి వస్తే మరింత అభివృద్ధి సాధ్యమౌతుందని,రాజ్యాంగం అమల్లోకి వచ్చి ఇన్ని సంవత్సరాలు గడిచిన అభివృద్ధి సాధించలేదని అన్నారు.ప్రతి ఒక్కరికీ సమాన హక్కులు అందాలని ఆశించిన వ్యక్తి అంబేద్కర్,అంబేద్కర్ ఆశయాలు పాటించడంలో సమగ్రమైన అవగాహన ఉండాలని అన్నారు.దళితుల పట్ల కెసిఆర్ తీసుకున్న నిర్ణయం ఒక విప్లవాత్మకం,2 లక్షల 40 వేల కుటుంబాలకు ఈ ఏడాది దళితబంధు రానుంది.దళితుల కోసం ఆలోచించిన ఏకైక నాయకుడు కెసిఆర్ అన్నారు.దళితబంధు పథకం దేశం అంతటా అమలు కావాలని,బిజెపి పాలిత రాష్ట్రాల్లో దళితబంధు ఎందుకు అమలు చేయరు.బిజెపి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఎస్సీల కోసం చేసింది ఎంటో చెప్పాలన్నారు.10 ఏండ్ల దమ్మన్నపేట ప్రజల ఆకాంక్ష నెరవేరిందని,ఈ విగ్రహ ఆవిష్కరణకు సహకరించిన ప్రతి ఒక్కరికీ మంత్రి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపిపి నక్క శంకర్,వైస్ ఎంపిపి ఆవుల సత్యం,ప్యాక్స్ చైర్మన్ డాక్టర్ సుంకిసాని రాజసుమన్‌రావు,చందోళి ప్యాక్స్ చైర్మన్ వెంకట మాధవరావు,మార్కెట్ కమిటీ చైర్మన్ కాంపెల్లి హనుమండ్లు,వైస్ చైర్మన్ కనుకుంట్ల లింగారెడ్డి,టిఆర్ఎస్ మండల అధ్యక్షులు బొల్లం రమేష్,ప్రధాన కార్యదర్శి చౌటపల్లి తిరుపతి,పట్టణ అధ్యక్షులు పడాల జలేంధర్,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ముస్కు లింగారెడ్డి,మాజీ వైస్ చైర్మన్ బోయపోతు గంగాధర్,జిల్లా రైతు సమన్వయ సభ్యులు ఓరుగంటి అశోక్‌రావు,యూత్ అధ్యక్షులు చెవుల రవీంధర్, యూత్ కన్వీనర్ రాంచంద్రారెడ్డి,జిల్లా గ్రంథాలయ డైరెక్టర్ మారంపెల్లి బాబు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, టిఆర్ఎస్ కుటుంబ సభ్యులు ప్రజలు పాల్గొన్నారు



## మరో మానవీయ పథకానికి శ్రీకారం చుట్టిన తెలంగాణ ప్రభుత్వం

- పేద విద్యార్థుల భవిష్యత్తును కంటికి రెప్పలా కాపాడే ఏకైక సిఎం కెసిఆర్
- రాష్ట్ర సంక్షేమ శాఖమంత్రి కొప్పుల ఈశ్వర్

**గొల్లపల్లి,ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు గవర్నమెంట్ బడుల్లో పిల్లలు పౌష్టికాహార లోపంతో ఇబ్బంది పడకూడదనే సదుద్దేశంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సిఎం బ్రేక్‌ఫాస్ట్ కార్యక్రమాన్ని సంక్షేమ శాఖమంత్రి కొప్పుల ఈశ్వర్,పెద్దపల్లి ఎంపి వెంకటేష్‌నేతలు జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం చందోళి గ్రామంలో శుక్రవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సిఎం కెసిఆర్ సర్కార్ బడులపై ప్రత్యేక దృష్టి పెట్టి పేదింటిలో ఉన్నటువంటి విద్యా కుసుమాలను ఉన్నత శిఖరాలకు చేర్చాలనే సదుద్దేశంతో మన ఊరు మన బడి అనే కార్యక్రమంతో 7289 కోట్లతో సర్కార్ బడులకు మహర్దశ తీసుకొచ్చారని ఇప్పుడు సిఎం బ్రేక్‌ఫాస్ట్ కార్యక్రమంతో విద్యార్థులు పౌష్టికాహార లోపంతో బాధపడకూడదని ఈరోజు రాష్ట్ర వ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా ప్రారంభించారని సిఎం కెసిఆర్ అన్నివేళలా పేద విద్యార్థుల బాగు కోసం ఆలోచిస్తారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా 27,147 ప్రభుత్వ పాఠశాలల్లో 23 లక్షల మందికిపైగా విద్యార్థులకు ప్రయోజనం కలగనుందన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు,విద్యాశాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## దళిత జర్నలిస్టులకు దళిత బంధు, ఇంటి స్థలాలు ఇవ్వాలి

- తెలంగాణ ఎస్సీ, ఎస్టీ వర్కింగ్ జర్నలిస్టు అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్‌కు వినతి
- సానుకూలంగా స్పందించిన జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- అర్హులైన జర్నలిస్టులకు ఇచ్చేందుకు హామీ

**పెద్దపల్లి, ప్రభాతవార్త:** పెద్దపల్లి జిల్లా, నియోజక వర్గంలోని దళిత జర్నలిస్టులకు దళిత బంధు పథకం, ఇంటి స్థలాలు మంజూరు చేయాలని కోరుతూ తెలంగాణ ఎస్సీ, ఎస్టీ వర్కింగ్ జర్నలిస్టు అసోసియేషన్ ఆధ్వర్యంలో, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆరెల్లి మల్లేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ బందెల రాజశేకర్ శుక్రవారం జిల్లా కలెక్టరేట్‌లోని క్యాంప్ కార్యాలయంలో కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా ఒక్కో నియోజక వర్గంలో 30 నుంచి 50 మంది వరకు వివిధ పత్రికలు, టివి ఛానెల్‌లలో దళిత జర్నలిస్టులు ఏళ్ల తరబడి పని చేస్తున్నారని, వారంతా చాలీచాలని వేతనాలతో ఆర్థిక ఇబ్బందులతో జీవితాన్ని తమ కుటుంబాన్ని పోసిస్తునా న్నరని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం దళితుల అభివృద్ధి కోసం దళిత బంధు పథకాన్ని అమలు చేస్తుందని, ఆ పథకాన్ని దళిత జర్నలిస్టులకు కూడా వర్తింపజేసి ఆర్థికంగా ఆదుకోవాలని తెలంగాణ ఎస్సీ ఎస్టీ వర్కింగ్ జర్నలిస్టు అసోసియేషన్ ఆధ్వర్యంలో డిమాండ్ చేస్తూ వస్తున్నామని తెలిపారు. అయినప్పటికీ జిల్లాలో, మంథనిలో జడ్పి చైర్మన్ పుట్ట మధు, రామగుండంలో ఎమ్మెల్యే కోరుకంటి చందర్ తమ నియోజక వర్గాల్లో దళిత జర్నలిస్టులకు దళిత బంధు పథకం వర్తింపజేసి మంజూరు చేసినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం దళితుల అభివృద్ధి కోసం అమలు చేస్తున్న దళిత బంధు పథకాన్ని పెద్దపల్లి నియోజక వర్గంలో దళిత జర్నలిస్టుందరికీ దళిత బంధు పథకాన్ని మంజూరు చేసి, జర్నలిస్టులను ఆర్థికంగా ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. అందుకు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సానుకూలంగా స్పందించారు. దళిత బంధు కోసం జర్నలిస్టులు దరఖాస్తు చేసుకోవాలని, వారిలో అర్హులైన జర్నలిస్టులను గుర్తించి, లబ్ధిదారులుగా ఎంపిక చేసి, మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. ఇప్పటి వరకు జిల్లాలో ఎక్కడ కూడా ప్రభుత్వం నుంచి గానీ, సిసిఎల్‌ఏ నుంచి గానీ జీవో రాలేదని తెలిపారు. జిల్లా కలెక్టర్‌ను కలిసిన వారిలో తెలంగాణ ఎసీ ్స, ఎస్టీ వర్కింగ్ జర్నలిస్టు అసోసియేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రాజశేకర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆరేల్లి మల్లేష్, జిల్లా అధ్యక్షులు చంద్రమౌళి, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ రమేష్ తదితరులున్నారు.



## మద్దుల చెరువులో బోటింగ్ ప్రారంభం

**కోరుట్ల, ప్రభాతవార్త:** పట్టణంలోని మద్దుల చెరువుపై ఏర్పాటు చేసిన మినీట్యాంక్‌బండ్‌లో ప్రజలకు ఆహ్లాదం కల్పిస్తూ చెరువులో బోటింగ్ ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ యాస్మిన్ బాషా తెలిపారు. ఈ బోటింగ్‌ను కలెక్టర్ యాస్మిన్ బాషా, జడ్పీచైర్మెన్ దావ వసంత సురేష్, ఎమె మ్మెల్యే విద్యాసాగర్‌రావులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చెరువులో కుటుంబ సభ్యులతో కలిసి బోటింగ్ చేయువచ్చని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం అధికారులు, ప్రజాప్రతినిధులు బోటింగ్‌లో విహరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దివాకర, మున్సిపల్ చైర్మెన్ అన్నం లావణ్యఅనీల్, పర్యాటక శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

